గురువారం
09-05-2024
విజయవాడ ప్రచురణ
సంపుటి : 72, సంచిక : 317
పేజీలు : 12+టాబ్లాయిడ్, వెల: రూ.5.00
Simultaneously published from Vijayawada, Hyderabad, Visakapatnam, Kurnool, Tirupathi, Karimnagar, Khammam

www.visalaandhra.com
స్థాపితం : 1952

విశాలాంధ్ర

VISALAANDHRA Regd No.VJ/042/2021-23
అక్షరాక్షరం అభ్యుదయం

జేపీ నడ్డా, అమిత్ మాలవీయకు సమన్లు

బెంగళూరు: కర్నాటక బీజేపీ విభాగం సోషల్‌మీడియోలో 'అభ్యంతకర పోస్ట్' పెట్టడంపై ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, పార్టీ ఐటీ సెల్ ఇన్‌చార్జి అమిత్ మాలవీయకు బెంగళూరు పోలీసులు బుధవారం సమన్లు పంపారు. వారం రోజుల్లోగా తమ ముందు హాజరుకావాలని కోరారు. ముస్లింల రిజర్వేషన్లకు కాంగ్రెస్ సానుకూలంగా ఉందంటూ బీజేపీ కర్నాటక అధ్యక్షుడు బీవై విజయేంద్ర ఒక వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఎస్‌సీలు, ఎస్టీలు, ఓబీసీలతో పోలిస్తే ముస్లింలకు పెద్దమొత్తంలో నిధులను రాహుల్ గాంధీ, సీఎం సిద్దరామయ్య కేటాయిస్తున్నారని ఆ వీడియోలో బీజేపీ ఆరోపించింది. దీనిపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎఫ్ఐఆర్ నమోదైంది.

ఆంధ్రాలో హంగ్ తప్పదు

సీపీఐ కార్యదర్శి నారాయణ

విశాలాంధ్ర– విజయవాడ:
ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకి సొంత మెజార్టీ రాదని, హంగ్ వచ్చే అవకాశం ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. రాబోయే రోజుల్లో చంద్రబాబు, జగన్‌లు ముఖ్యమంత్రిగా ఉండరని, బీజేపీ అనుకూల ప్రభుత్వానికి ద్వారపాలకులుగా ఉంటారన్నారు. విజయవాడ దాసరి భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నారాయణ మాట్లాడుతూ మహారాష్ట్రలో శరద్ పవార్‌కు చెందిన ఎన్‌సీపీ, శివసేన వంటి బలమైన పార్టీలను చీల్చి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా షిండేలు ఉన్నారని స్పష్టం చేశారు. ఎన్‌డీఏకు వ్యతిరేకంగా ఇండియా కూటమి పని చేస్తోందన్నారు. రాబోయే సంక్షోభాన్ని ఎదుర్కోవటానికి ఇండియా కూటమిని బలపర్చాలని కోరారు. ఇటీవల ప్రధాని మోదీ మొదటిసారి జగన్ ప్రభుత్వమంతా అవినీతిమయం అంటూ, అభివృద్ధి లేదంటూ చిలకపలుకులు పలికారన్నారు. ఏపీలో ల్యాండ్ మాఫియా, మైన్స్ మాఫియా అని విమర్శలు చేశారన్నారు. తరువాత జగన్, బొత్స సత్యనారాయణ... ఢిల్లీ పెద్దలు

- మిగతా 2 లో

బీజేపీ ఓటమి ఖాయం

- అందుకే మోదీ స్వరం మారింది
- బీజేపీతో పొత్తు టీడీపీకి నష్టం
- సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి

విశాలాంధ్ర–తాడేపల్లి:
దేశంలో బీజేపీ ఓటమి ఖాయమైంది కనుకే ప్రధాని నరేంద్ర మోదీ...అదానీ, అంబానీలను తిట్టడం మొదలు పెట్టారని సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పేర్కొన్నారు. ఇండియా కూటమి బలపర్చిన సీపీఎం మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి జొన్నా శివశంకరరావు, గుంటూరు పార్లమెంటు సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్‌లను

- మిగతా 2 లో

మిగిలింది మూడేరోజులు

- పోటాపోటీగా పార్టీల ప్రచారం
- వ్యూహ ప్రతివ్యూహాల్లో నిమగ్నం
- పరస్పర దాడులకు వెరవని వైనం

విశాలాంధ్రబ్యూరో–అమరావతి:
రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి ఇంకా మూడు రోజులే సమయం మిగిలుండగా... రాజకీయ పార్టీలు వ్యూహ ప్రతి వ్యూహాల్లో నిమగ్నమయ్యాయి. ఎన్డీఏ కూటమి పార్టీలు, వైసీపీ...ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలన్న లక్ష్యంతో అడ్డదారులు తొక్కుతున్నాయి. అక్కడక్కడా దాడులకు పాల్పడటానికి వెనుకాడటం లేదు. తాజాగా రాష్ట్ర

- మిగతా 2 లో

కేజ్రీవాల్ బెయిల్‌పై రేపు తీర్పు

సుప్రీంకోర్టు వెల్లడి

న్యూఢిల్లీ:
ఢిల్లీ ప్రభుత్వ మద్యం పాలసీకి సంబంధించి మనీలాండరింగ్ కేసులో ఆప్ జాతీయ కార్యదర్శి, ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చే విషయమై మే 10వ తేదీన (శుక్రవారం) తీర్పు వెలువరించనున్నట్లు సుప్రీం కోర్టు పేర్కొంది. ఈ విషయమై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ జరిపిన సంగతి తెలిసిందే. ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. దీనిపై మే 10వ తేదీన మధ్యంతర ఆదేశాలు జారీ చేయనున్నట్లు జస్టిస్ ఖన్నా శుక్రవారం వెల్లడించారు. అరెస్టును

- మిగతా 2 లో

వైసీపీ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్

కాంగ్రెస్‌కు ఓటేస్తే దేశ విభజన తథ్యం

ఎన్డీఏ సభలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు

విశాలాంధ్ర–కలికిరి/గుర్రంకొండ:
రాయలసీమ అనేక మంది ముఖ్యమంత్రులను ఇచ్చినప్పటికీ ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గంలోని కలికిరి–నగిరిపల్లి సమీపాన బుధవారం ఎన్డీఏ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడిన ఆయన వైఎస్సార్సీపీ, కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగారు. వైసీపీ పేదల వికాసం కోసం కాదు, మాఫియా వికాసం కోసం పని చేసిందని దుయ్యబట్టారు. నమ్మి అధికారంలోకి తెచ్చిన ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైందన్నారు. ఇసుక మాఫియా వల్లే అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయిందని పేర్కొన్నారు.తాము మళ్లీ అధికారం చేపట్టాక వచ్చాక అన్ని మాఫియాలకూ పక్కా ట్రీట్‌మెంట్ తప్పదని హెచ్చరించారు. అనేక ఖనిజాలు, దేవాలయాలు కలిగిన నేల రాయలసీమ అని... చైతన్యవంతులైన యువత ఉన్న ప్రాంతమని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ వికాసం మోదీ లక్ష్యం,

విజయవాడ రోడ్‌షోలో ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్

ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని మోదీ తెలుగులో చెప్పారు. నంద్యాల - ఎర్రగుంట్ల రైల్వే లైను పూర్తయిందని, కడప విమానాశ్రయాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. దక్షిణాదిలోనూ బుల్లెట్ రైలు నడుపుతామన్నారు. రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమను ప్రోత్సహిస్తామన్నారు. టమాటా నిల్వ చేసేందుకు గిడ్డంగులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఏపీకి బుల్లెట్ రైలు కావాలా? వద్దా? అని ప్రశ్నించిన మోదీ అభివృద్ధి కావాలంటే ఎన్డీఏకు ఓటువేయాని పిలుపునిచ్చారు. ఐదేళ్లుగా ఏపీలో అభివృద్ధి లేదని, యువతకు ఉద్యోగాలు లేవు, రైతులు కూడా ఇబ్బందుల్లో ఉన్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. కేంద్ర పథకం జల్‌జీవన్ మిషన్‌కు వైసీపీ ప్రభుత్వ సహకారం అందలేదని వెల్లడించారు. ఈ

- మిగతా 2 లో

ఏబీవీపై సస్పెన్షన్ ఎత్తివేత

వెంటనే పోస్టింగ్, జీతభత్యాలు ఇవ్వాలని క్యాట్ ఆదేశం

విశాలాంధ్ర బ్యూరో– అమరావతి:
ఏపీ మాజీ ఇంటిలిజెన్స్ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావు సస్పెన్షన్‌ను కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్ (క్యాట్) బుధవారం ఎత్తివేసింది. రెండోసారి ఆయన సస్పెన్షన్ చట్టవిరుద్ధమని పేర్కొంది. ఒకే కారణంతో ప్రభుత్వం తనను రెండుసార్లు సస్పెండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ ఏబీ వెంకటేశ్వరరావు క్యాట్‌ను ఆశ్రయించిన విషయం తెలిసిందే. సుదీర్ఘ విచారణ జరిపిన క్యాట్... ఆయన సస్పెన్షన్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆయనకు వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని, సస్పెన్షన్ కాలానికి జీతభత్యాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. రక్షణ పరికరాల కొనుగోలులో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలతో వైసీపీ ప్రభుత్వం ఏబీ వెంకటేశ్వరరావును సస్పెండ్ చేసింది. ఆ తర్వాత ఆయన క్యాట్‌ను ఆశ్రయించగా... సస్పెన్షన్‌ను సమర్థించింది. అనంతరం ఆయన హైకోర్టుకు వెళ్లగా... ఉన్నత న్యాయస్థానం సస్పెన్షన్‌ను కొట్టివేసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లింది. సర్వీసులో ఉన్న అధికారిని రెండేళ్ల కంటే ఎక్కువ

కాలం సస్పెన్షన్‌లో ఉంచొద్దని ఆదేశిస్తూ ఏబీ వెంకటేశ్వరరావుపై ఉన్న సస్పెన్షన్ రద్దు చేసింది. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలకనుగుణంగా ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. ఆ తర్వాత కొద్ది రోజులకే గతంలో ఏ కారణంతో సస్పెండ్ చేశారో, తిరిగి అదే కారణంతో మరోసారి సస్పెండ్ చేసింది. దీంతో ఆయన క్యాట్‌ను ఆశ్రయించారు. రెండోసారి సస్పెన్షన్ చట్టవిరుద్ధమని క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే ఏబీ వెంకటేశ్వరరావుని సర్వీస్‌లోకి తీసుకుని ఆయనకు రావాల్సిన బకాయిలు మొత్తం ఇవ్వాలంటూ ఆదేశించింది.

పాలీసెట్‌లో బాలికలదే హవా

- 87.61 శాతం ఉత్తీర్ణత... ఆరుగురికి ప్రథమ ర్యాంకు
- త్వరలో కౌన్సెలింగ్... జూన్ 10 నుంచి క్లాసులు

విశాలాంధ్ర బ్యూరో–అమరావతి:
పాలిసెట్–2024 ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. 87.61 శాతం మంది విద్యార్థులు అర్హత సాధించారు. అమరావతిలోని సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో బుధవారం ఈ ఫలితాలను రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి చైర్‌పర్సన్ చదలవాడ నాగరాణి విడుదల చేశారు. మొత్తం 1,42,035 మంది పరీక్షకు హాజరుకాగా, 1,24,430 మంది అర్హత పొందారు. బాలికలు 56,464 మంది పరీక్షకు హాజరుకాగా 89.81 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలురు 85,561 మంది హాజరుకాగా 86.16 శాతం అర్హత గడించారు. పాలిసెట్ ఉత్తీర్ణతకు కనీస అర్హత మార్కులు 120కి 30 కాగా (25 శాతం), ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కనీస అర్హత మార్కుల నుంచి మినహాయింపు ఇచ్చినట్టు నాగరాణి వివరించారు. అరుగురు 120 కి

- మిగతా 2 లో

ఇదీ లోకం!

అన్ని పార్టీల మేనిఫెస్టోలు తెగ చదివి, సోషల్ మీడియా ప్రచారాలు చూసి అలా వెర్రి చూపులు చూస్తున్నారు

హర్యానాలో వేడెక్కిన రాజకీయం

కాంగ్రెస్‌కు జేజేపీ మద్దతు... ప్రభుత్వ రద్దుకు డిమాండ్

మైనార్టీలో బీజేపీ ప్రభుత్వం

చండీగఢ్:
లోక్‌సభ ఎన్నికల వేళ హర్యానా రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. బీజేపీ ప్రభుత్వం మైనార్టీలో పడిపోయిందని ప్రతిపక్షాలు ధ్వజమెత్తుతున్నాయి. అయితే తమ ప్రభుత్వానికి ఢోకా లేదని కాషాయ పార్టీ చెబుతోంది. తాజాగా ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకోవడం వల్ల రాష్ట్ర రాజకీయాల్లో ప్రకపంనలు తలెత్తాయి. ప్రభుత్వం మైనార్టీలో పడిపోయిందని రాష్ట్రపతి పాలన పెట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం సురక్షితంగా ఉందా లేదా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఈ తరుణంలో జననాయక్ జనతా పార్టీ (జేజేపీ) అధినేత దుష్యంత్ చౌతాలా కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అవిశ్వాసం పెడితే మద్దతిస్తామని ప్రకటించారు. ప్రతిపక్ష నేత

భూపిందర్ సింగ్ హుడా బీజేపీ ప్రభుత్వాన్ని పడగొట్టే ప్రయత్నం చేస్తే, అందుకు తన పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. సైనీ ప్రభుతాన్ని పడగొట్టే విషయమై కాంగ్రెస్ పార్టీ ఆలోచించాలని చౌతాలా అన్నారు. హర్యానాలో బీజేపీ ప్రభుత్వం మైనార్టీలో పడినందున, నైతికత ఆధారంగా సీఎం సైనీ సభలో మెజార్టీ నిరూపించుకోవాలని లేదా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీతో మళ్లీ జతకట్టే ప్రసక్తే లేదని దుష్యంత్‌సింగ్ చౌతాలా నొక్కి చెప్పారు. సైనీ ప్రభుత్వానికి మంగళవారం ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు మద్దతు ఉపసంహరించుకోవడమే కాకుండా

- మిగతా 2 లో

విదేశాలకు అనుమతివ్వండి

సీబీఐ కోర్టులో సీఎం జగన్ పిటిషన్

విశాలాంధ్ర బ్యూరో– అమరావతి:
విదేశీ పర్యటనకు అనుమతించాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి బుధవారం సీబీఐ కోర్టుకు విన్నవించారు. మే 17–జూన్ 1వ తేదీ మధ్య లండన్, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్ వెళ్లేందుకు అనుమతించాలని పిటిషన్ దాఖలు చేశారు. దేశం విడిచి వెళ్లొద్దన్న బెయిల్ షరతులు సడలించాలని కోరారు. దీనిపై కౌంటరు దాఖలు చేయాలని సీబీఐని ఆదేశించిన కోర్టు...తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది. ఈ నెల 13వ తేదీతో ఎన్నికల ప్రక్రియ ముగియనుండటంతో ఫలితాలు వచ్చేలోగా ఆయన కుటుంబసభ్యులతో సరదాగా గడిపేందుకు విదేశీ పర్యటన చేయాలని నిర్ణయించుకున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

ఇజ్రాయిల్‌కు ఆయుధాల సరఫరా నిలిపివేత

నెతన్యాహు చర్యలపై అమెరికా అసంతృప్తి

వాషింగ్టన్: అమెరికా మాటలను పెడచెవిన పెట్టి గాజాలోకి చొచ్చుకెళుతున్న ఇజ్రాయిల్‌కు ఎదురుదెబ్బ తగిలింది. వాషింగ్టన్ నుంచి అందాల్సిన కీలక ఆయుధాల షిప్‌మెంట్‌ను నిలిపేసినట్లు తెలుస్తోంది. ఒక్కోటీ 900 కేజీల బరువుండే 1,800 బాంబులు, 226 కేజీల బరువుండే మరో 1,700 బాంబులు ఇప్పుడు టెల్‌అవీవ్‌కు అందవు. ఈ విషయాన్ని బైడెన్ కార్యవర్గంలోని కీలక అధికారి ధ్రువీకరించారు. రఫాలో పౌరుల భద్రత, వారికి మానవీయ సాయంపై అమెరికా ఆందోళనలు పట్టించుకోని నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఈ ఆపరేషన్‌పై అమెరికా మొదటి నుంచి అసంతృప్తిని వ్యక్తం చేస్తోంది. తాము సరఫరా చేస్తున్న ఆయుధాలను జనసాంద్రత తీవ్రంగా ఉన్న చోట్ల ఏ విధంగా ఉపయోగిస్తారనే ఆందోళనలు కూడా అగ్రరాజ్యంలో ఉన్నాయి. ప్రస్తుతం రఫాలో దాదాపు 10 లక్షల మందికిపైగా తలదాచుకొంటున్నారు. ఈ నేపథ్యంలో 'రఫాలో భారీ ఆపరేషన్లు చేపట్టకూడదని. ఆ ప్రాంతంలోకి మానవీయ సాయం పంపించేందుకు ఉన్న మార్గాలను అన్వేషించేందుకు వీలుగా చర్చలు జరుపుతున్నాం. ఈ నేపథ్యంలో ఇజ్రాయిల్ రఫాలో వాడుతుందని అనుమానిస్తున్న ఆయుధాల ఎగుమతిని పునఃసమీక్షిస్తున్నాం' అని అమెరికా వర్గాలు వెల్లడించాయి. వీటిల్లో జేడామ్ కిట్స్ సరఫరా అంశం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలపై ఇజ్రాయిల్ నుంచి ఎటువంటి స్పందనా రాలేదు. మరో వైపు కాల్పుల విరమణ ప్రతిపాదనకు హమాస్ అంగీకారం తెలిపినప్పటికీ, ఇజ్రాయిల్ మాత్రం రఫాపై దాడిని కొనసాగించాలనే నిర్ణయించింది. ఐడీఎఫ్ యుద్ధ ట్యాంకులు మంగళవారం ఉదయం గాజావైపున ఉన్న రఫా క్రాసింగ్‌ను ఆక్రమించాయి. ఈ విషయాన్ని ఇజ్రాయిల్ తమకు తెలిపినట్లు ఈజిప్టు అధికారి ఒకరు వెల్లడించారు. ఈ రఫా క్రాసింగ్ నుంచే ఆదివారం రాత్రి హమాస్ దళాలు దక్షిణ ఇజ్రాయిల్‌పై రాకెట్లు ప్రయోగించాయి. రఫాపై సోమవారం ఇజ్రాయిల్ దాడులకు సిద్ధమవుతున్న వేళ.. కాల్పుల విరమణకు హమాస్ అంగీకరించిన సంగతి తెలిసిందే. అయితే ఇది తమ కీలక డిమాండ్లకు అనుగుణంగా లేదంటూ బెంజమిన్ నెతన్యాహు తిరస్కరించారు. ఆ వెంటనే ఇజ్రాయిల్ యుద్ధ కేబినెట్ సమావేశమై... రఫాపై మిలిటరీ ఆపరేషన్‌కు పచ్చజెండా ఊపింది.

ట్రంప్‌తో ఏకాంతంగా గడిపా

కోర్టులో శృంగార తార సాక్ష్యం

న్యూయార్క్: అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఏకాంతంగా గడిపినట్లు శృంగార తార స్టార్మీ డేనియల్ చెప్పారు. ఈ విషయంపై బహిరంగంగా మాట్లాడకుండా ఉండేందుకు తనకు డబ్బులు ముట్టజెప్పారన్నారు. అధ్యక్ష ఎన్నికల సమయంలో తనకు వ్యతిరేకంగా మాట్లాడకుండా అడ్డుకోవడానికి ట్రంప్ అడ్డదారులు తొక్కారనే ఆరోపణలపై విచారణ జరుగుతోన్న క్రమంలో న్యూయార్క్ కోర్టులో ఆమె వాంగ్మూలం ఇచ్చారు. 2006లో జరిగిన ఓ గోల్ఫ్ టోర్నమెంట్‌లో ట్రంప్‌ను తొలిసారి కలిశానని, ఆ తర్వాత ఓ బాడీగార్డ్ ద్వారా తనను డిన్నర్‌కు ఆహ్వానించారని, తనను హోటల్ సూట్‌కు తీసుకెళ్లారని డేనియల్ వివరించారు. అక్కడికి వెళ్లిన తర్వాత ఆయన ఉద్దేశం ఏమిటో అర్థమైందని, అక్కడ ఇద్దరం ఏకాంతంగా గడిపామన్నారు. ఆ తర్వాత చాలాసార్లు భేటీ అయినప్పటికీ సన్నిహితంగా మెలగలేదన్నారు. తమ సంబంధం గురించి ఎంతోమందికి తెలుసని డేనియల్ వివరించారు. 2011లో ఓ బ్లాగ్ ద్వారా ఈ విషయం బయటపడిందని, 2016 ఎన్నికల సమయంలో 1,30,000 డాలర్ల మొత్తాన్ని ట్రంప్ న్యాయవాది మైఖేల్ కోహెన్ నుంచి స్వీకరించానని శృంగార తార తన వాంగ్మూలంలో పేర్కొన్నారు. అయితే ట్రంప్ నుంచి డబ్బులు వసూలు చేయడం తన ఉద్దేశం కాదన్నారు. ఆమె చేసిన ఆరోపణలను ట్రంప్ తరఫున న్యాయవాదులు తోసిపుచ్చారు. కేవలం డబ్బుల కోసమే మాజీ అధ్యక్షుడిపై ఆమె తప్పుడు ఆరోపణలు చేస్తోందని వాదించారు. సుదీర్ఘ సమయం రెండు పక్షాల వాదనలు కొనసాగాయి. హష్ మనీకి సంబంధించిన కేసుపై న్యూయార్క్ న్యాయస్థానం కొన్ని రోజులుగా విచారణ చేస్తోంది. 13వ రోజు వాదనలు కొనసాగాయి. ఇందులో భాగంగా ట్రంప్‌పై ఆరోపణలు చేసిన స్టార్మీ డేనియల్ సాక్ష్యం చెప్పేందుకు కోర్టుకు వచ్చారు. ఆ సమయంలో ట్రంప్ కూడా కోర్టు హాలులోనే ఉన్నారు. వాదనల సమయంలో తన న్యాయవాదులతో గుసగుసలాడుతున్నట్టు కనిపించిన ఆయన... ఆమె సాక్ష్యం చెబుతున్న సమయంలో ట్రంప్ తన తల ఊపుతున్నట్టు కనిపించారు. అది సాక్షులను బెదిరించడమే అవుతుందని ట్రంప్ న్యాయవాదులకు జ్యూరీ సభ్యులు సూచించారు.

కేజ్రీవాల్ బెయిల్‌పై రేపు తీర్పు

(మొదటిపేజీ తరువాయి)

సవాల్ చేస్తూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పైనా అదే రోజున వాదనలు వింటామని తెలిపారు. ఈ కేసులో మార్చి 21న ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తన అరెస్టు అక్రమమని ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కాగా అరెస్టు పిటిషన్‌పై విచారణకు సమయం పట్టే అవకాశం ఉన్నందున మధ్యంతర బెయిల్ ఇచ్చే అంశాన్ని పరిగణిస్తామని ఇటీవల సుప్రీంకోర్టు వెల్లడించింది. ఈక్రమంలోనే మంగళవారం దీనిపై విచారణ జరిపింది. ఒకవేళ, ఈ కేసులో కేజ్రీవాల్ కు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తే... ముఖ్యమంత్రిగా అధికారిక విధులు నిర్వర్తించేందుకు అనుమతించబోమని ధర్మాసనం స్పష్టం చేసింది. బెయిల్‌పై విడుదలైతే ఫైళ్లపై సంతకాలు చేయకూడదని స్పష్టం చేసింది.

కేజ్రీవాల్‌కు సౌకర్యాలు కల్పించాలన్న పిటిషన్ తిరస్కృతి

ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్న కేజ్రీవాల్ అక్కడి నుంచే ముఖ్యమంత్రిగా పాలనాపరమైన బాధ్యతలు నిర్వర్తించేలా తగిన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ దిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. అలాగే సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా రాజకీయ ప్రత్యర్థులను నిలువరించాలని, వాటిని ప్రసారం చేయకుండా అడ్డుకోవాలని పిటిషనర్ అభ్యర్థించారు. దీనిపై న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తంచేసింది. 'మేం ఎమర్జెన్సీ విధించాలా? మార్షల్ చట్టాన్ని అమలుచేయాలా? రాజకీయ ప్రత్యర్థులు చేసుకునే వ్యాఖ్యలను ప్రసారం చేయకుండా మేం మీడియాను ఎలా నిరోధించగలం?' అని ప్రశ్నించింది. ఈ పిటిషన్‌ను కొట్టేస్తూ పిటిషనర్‌కు రూ.లక్ష జరిమానా విధించింది.

వైసీపీ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రంలో రౌడీయుజం రాజ్యమేలుతోందని ఇలాంటి మాఫియా కు వైసీపీ ప్రభుత్వం అండగా నిలిచిందని ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మించడంలో జగన్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని ఆదరిస్తే తాగునీరు సాగునీరు అందిస్తామన్నారు. ఇక దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆర్టికల్ 370ను మళ్లీ తెస్తుందని సీఏఏను రద్దు చేస్తుందన్నారు. అయోధ్య రామమందిర్‌కు తాళం వేస్తుందని, ఉచిత బియ్యం పథకాన్ని రద్దు చేస్తుందని, కాంగ్రెస్ దేశాన్ని ముక్కలు చేయాలని చూస్తోందని మోదీ ఆరోపించారు.

అధికారం కోసం దేశాన్ని విభజించేందుకు కూడా కాంగ్రెస్ సిద్ధపడుతుందన్నారు. భారత్.. విభిన్న జాతుల సమూహం అని చెబుతోంది కానీ తెల్లవాళ్లు, నల్లవాళ్లు అనే ఆలోచనతో కాంగ్రెస్ నేతలు ఉన్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలను దేశ ప్రజలు తిప్పి కొట్టాలని, దక్షిణాది ఉత్తరాది గురించి మాట్లాడుతున్న కాంగ్రెస్ పెద్దలు సంస్కృతి హీనులుగా మారతారన్నారు. అనంతరం రాజంపేట బీజేపీ అభ్యర్థి, మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు నాగబాబు, టీడీపీ అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షులు సాయి లోకేశ్, తిరుపతి బీజేపీ ఎంపీ అభ్యర్థి వరప్రసాద్, కాళహస్తి టీడీపీ అభ్యర్థి సుధీర్ రెడ్డి, పుంగనూరు టీడీపీ అభ్యర్థి చల్లా బాబు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

మిగిలింది మూడేరోజులు

(మొదటిపేజీ తరువాయి)

హెూంశాఖ మంత్రి తానేటి వనిత కార్యాలయంపై ప్రత్యర్థి టీడీపీ కార్యకర్తలు దాడి చేశారు. దీంతో రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే ప్రచారంలో రాళ్లదాడి ఘటనలతో అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. కాగా ఓటర్లకు డబ్బు, మద్యం, బహుమతులతో ప్రధాన పార్టీలు ప్రలోభాలకు గురిచేస్తున్నాయి. చాలా నియోజకవర్గాల్లో పెద్దఎత్తున డబ్బు, మద్యం పంపిణీ చేపడుతున్నారు. ఇప్పటివరకు రూ.450 కోట్ల విలువైన నగదు, మద్యం, విలువైన పరికరాలను చెక్‌పోస్టుల వద్ద తనిఖీ బృందాలు స్వాధీనం చేసుకున్నారు. ఇక అభ్యర్థులు పోటాపోటీగా రోడ్‌షోలు, సభలు, సమావేశాలతో దూసుకుపోతున్నారు. ఇండియా కూటమి పార్టీల నుంచి కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం తమ ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారంలో నిమగ్నమయ్యారు. సీపీఐ, సీపీఎం జాతీయ నేతలు కె.నారాయణ, సీతారామ్ ఏచూరి, రాష్ట్ర నేతలు కె.రామకృష్ణ, వి.శ్రీనివాసరావు రోడ్‌షోలు నిర్వహించారు. బీజేపీతో జతకట్టిన టీడీపీ, జనసేన, రహస్య అవగాహన కుదుర్చుకున్న వైసీపీలను ఈ ఎన్నికల్లో సాగనంపాలని ఓటర్లకు పిలుపునిస్తున్నారు. ఇండియా కూటమితోనే కేంద్ర, రాష్ట్ర అభివృద్ధికి సాధ్యదుతుందని, లౌకిక ప్రజాతంత్ర, రాజ్యాంగ పరిరక్షణ ఉంటుందని చెబుతున్నారు.

వైసీపీ అధినేత, సీఎం జగన్ తన ప్రచారాన్ని దశల వారీగా కొనసాగిస్తున్నారు. రోజుకు మూడు సభలతో సుడిగాలిలా పర్యటిస్తున్నారు. మధ్యమధ్యలో ప్రచారానికి విరామం ఇస్తూ... తాడేపల్లిలోని తన నివాసానికి సీఎం పరిమితమవుతున్నారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్యనేతలతో ఎన్నికల సరళిపై వ్యూహరచన చేస్తున్నారు. వైసీపీకి ప్రతికూలత ఉండి, ఓడిపోతామని సర్వేల సంకేతాలున్న లోక్‌సభ, అసెంబ్లీ స్థానాల్లో రెండు, మూడు సార్లు జగన్ ప్రచారం నిర్వహిస్తున్నారు. గెలుస్తామనే ధీమాతో ఉన్న అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాలకు ఒక సారి ప్రచారంతోనే సరిపెడుతున్నారు. ప్రతిరోజూ ఆయా నియోజకవర్గాల పరిస్థితులపై లెక్కలు తెప్పించుకుని, వాటిని సమీక్షించుకుంటూ ముందుకు పోతున్నారు. ఎన్డీఏ కూటమి పార్టీలూ అందుకు దీటుగానే రంగంలోకి దిగాయి. సామాజిక మాధ్యమాల ద్వారా బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు విస్తృతంగా ప్రచారం చేపడుతున్నాయి. ప్రధాని మోదీ మూడు విడతలుగా ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించి అభ్యర్థులకు ప్రచారం నిర్వహించారు. మోదీ తన ప్రచారంలో తొలి సారిగా వైసీపీ ప్రభుత్వంపై విమర్శల దాడికి దిగడంతో, ఆ పార్టీ నేతలు ఖంగుతిన్నారు. దాంతో సీఎం జగన్ కూడా మోదీపై విమర్శలు ప్రారంభించారు. ఉత్తరాంధ్రలో జరిగిన ప్రచార సభల్లో టీడీపీకి చెందిన సైకిల్‌ను రిపేర్ చేసేందుకుగాను దిల్లీ నుంచి మెకానిక్‌లు వచ్చారంటూ జగన్ ఎద్దేవా చేశారు. తాను లేకుండా చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని పేర్కొన్నారు. జనసేన అభ్యర్థిగా పవన్ కల్యాణ్ పిఠాపురం నుంచి పోటీలో ఉండటంతో ఆయనకు మద్దతుగా సినీ ప్రముఖులు ముందుకు వస్తున్నారు. పవన్ సోదరుడు చిరంజీవి సోషల్ మీడియా వేదికగా సందేశమిచ్చారు. బుల్లితెర నటులు పిఠాపురంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాలకుగాను 13వ తేదీన ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ ఎన్నికల్లో భాగంగా హెూం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లను నిర్వహించింది. పోస్టల్ బ్యాలెట్‌కు మొత్తం 4.30లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 3.03లక్షల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. కొందరు ఉద్యోగులు సాంకేతిక సమస్యలతో ఓటుకు దూరమవ్వగా, మళ్లీ వారికి ఓటు హక్కు కల్పించేందుకు ఈసీ చర్యలు తీసుకుంది.

హర్యానాలో వేడెక్కిన రాజకీయం

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించారు. ఈ నేపథ్యంలో జేజేపీ అధినేత దుష్యంత్ చౌతాలా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

బీజేపీ ప్రభుత్వాన్ని రద్దు చేయాలి: కాంగ్రెస్

హర్యానాలో బీజేపీ ప్రభుత్వాన్ని రద్దు చేసి... రాష్ట్రపతి పాలన విధించాలని బుధవారం కాంగ్రెస్ కోరింది. ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు మద్దతు ఉపసంహరించుకోవడంతో బీజేపీ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ గవర్నర్ బండారు దత్తాత్రేయకు లేఖ రాయనున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. మద్దతు ఉపసంహరించుకున్న ముగ్గురు స్వతంత్ర ఎమ్మెల్యేలు తమ పార్టీకి మద్దతు ఇచ్చారని హర్యానా కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదరు భాన్ అన్నారు. ప్రస్తుతం సైనీ ప్రభుత్వం మైనారిటీలో ఉందని, వారికి అధికారంలో కొనసాగే హక్కులేదని అన్నారు. రాష్ట్రపతి పాలన విధించాలని, రాష్ట్రంలో మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ముగ్గురు స్వతంత్ర్య ఎమ్మెల్యేలు తమ మద్దతు ఉపసంహరణకు సంబంధించి ఇప్పటికే గవర్నర్‌కు లేఖలు పంపారని భాన్ తెలిపారు. బీజేపీని వ్యతిరేకిస్తూ జేజేపీ, ఐఎన్ఎల్‌డీ, స్వతంత్ర ఎమ్మెల్యే బాల్‌రాజ్ కుందులను కూడా లేఖలు రాయాల్సిందిగా కోరింది.

ప్రభుత్వం బలంగా ఉంది: సీఎం

మరోవైపు ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ముఖ్యమంత్రి నాయబ్ సింగ్‌సైనీ తీవ్రంగా ఖండించారు. తమ ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది లేదని, దృఢంగా ఉందని బుధవారం స్పష్టం చేశారు. కాంగ్రెస్ అనవసరంగా ప్రజల్లో గందరగోళాన్ని సృష్టిస్తుందని ఆరోపించారు. హర్యానా ప్రజల అవసరాల కోసం కాకుండా, కొంతమంది వ్యక్తిగత ఆశలను తీర్చడానికే ప్రతిపక్ష పార్టీ ఆలోచిస్తున్నట్లు విమర్శించారు.

పాలీసెట్‌లో బాలికలదే హవా

(మొదటిపేజీ తరువాయి)

120 సాధించి అగ్రశ్రేణిలో నిలిచారని వారందరికీ మొదటి ర్యాంకును కేటాయించామని పేర్కొన్నారు. విశాఖ జిల్లా నుంచి అత్యధిక సంఖ్యలో 87.17 శాతం అర్హత పొందగా, అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి 70.46 శాతం మంది ఉత్తీర్ణులు అయ్యారన్నారు. ర్యాంకు కార్డులను వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని చెప్పారు. ప్రవేశాల కౌన్సిలింగ్ తేదీలను త్వరలో విడుదల చేస్తామని ప్రకటించారు. 2024-2025 విద్యా సంవత్సరం జూన్ 10 నుంచి ప్రారంభం అవుతుందని చెప్పారు. 88 ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో 18,141 సీట్లు, 179 ప్రైవేటు పాలిటెక్నిక్‌లలో 64,729 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. మొత్తంగా 267 కళాశాలల్లో 32 విభాగాలలో 82,870 సీట్లలో డిప్లమో కోర్సులకు ప్రవేశాలు కల్పిస్తామన్నారు. సాంకేతిక విద్యా శాఖ సంయుక్త సంచాలకులు వెలగా పద్మారావు, రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి కార్యదర్శి రమణబాబు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ డి. జానకి రామ్, ఉపసంచాలకులు కల్యాణ్, విజయభాస్కర్, నాగేశ్వరావు, సంయుక్త కార్యదర్శి జీవీవీఎస్ఎన్ మూర్తి, ఉప కార్యదర్శి ఏ రవికుమార్, కేవీ నాగభూషణం పాల్గొన్నారు.

ర్యాంకర్లు వీరే...

గరిష్ట మార్కులు 120కి 120 సాధించిన చల్ల నాగ వెంకట సత్యశ్రీవర్ధిని, పులబంధం మోహిత్ కృష్ణ సాయి, జొన్నలగడ్డ యశ్వంత్ సాయి, శీలం శ్రీరామ్ భావదీప్, పోతుల జ్ఞాన హర్షిత, కుమ్మరపురుగు లోకేశ్ శ్రీహర్షలకు మొదటి ర్యాంకు కేటాయించారు. 119 మార్కులు సాధించిన శీలం ఐశ్వర్య, దేవా శ్రీవేద్, గొల్ల ప్రభాస్ తేజ, కాకర్ల శ్రీ సాయినాగ్, సిరిమల్ల లక్ష్మి తనుష్క, రెడ్డి జీవన్, గుడ్డ సాహితిలకు ఏడవ ర్యాంకును కేటాయించారు.

ఇదిలా ఉండగా, గత విద్యా సంవత్సరంలో 11 వేల మందికి ఉద్యోగాలు కల్పించగలిగామని నాగరాణి తెలిపారు. 36 ప్రభుత్వ పాలిటెక్నిక్‌లు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ పొందాయని, 84 ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో వర్చువల్, డిజిటల్ తరగతి గదులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఏడు ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో సాంకేతిక నైపుణ్యాభివృద్ధి సంస్థలు ఏర్పాటు కాగా, మరో 33 ఎస్‌డీసీ కేంద్రాలు వివిధ పాలిటెక్నిక్ లలో నెలకొల్పబడ్డాయని ఆమె వివరించారు. అర్హత కలిగిన విద్యార్థులకు పూర్తి స్థాయి ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు, ఏఐసీటీఈ బాలికలకు ప్రగతి ఉపకార వేతనాల రూపేణా రూ.50 వేలు, దివ్యాంగులకు సాక్ష్యం ఉపకారవేతనాలుగా రూ.50వేలు ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు.

ఏడోదశ లోక్‌సభ ఎన్నికలకు నోటిఫికేషన్

న్యూదిల్లీ: దేశంలో ఏడోదశ లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్‌ను ఎన్నికల కమిషన్ బుధవారం విడుదల చేసింది. చివరిదైన ఏడో దశలో దేశవ్యాప్తంగా ఏడు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని 57 పార్లమెంట్ స్థానాలకు పోలింగ్ జరగనుంది. నేటి నుండి ఈ నెల 14 వరకు నామినేషన్లు దాఖలు చేసేందుకు గడువు ఇవ్వగా... 15న నామినేషన్లు పరిశీలిస్తారు. ఈ నెల 17 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. జూన్ 1న పోలింగ్ జరగనుండగా... 4న ఫలితాలు వెలువడనున్నాయి. కాగా, కేంద్ర పాలిత ప్రాంతమైన చండీగఢ్‌లోని ఒక స్థానంతో పాటు పశ్చిమ బెంగాల్‌లో 9, ఉత్తరప్రదేశ్‌లో 13, పంజాబ్‌లో 13, బీహార్‌లో 8, ఒడిశాలో 6, హిమాచల్ ప్రదేశ్‌లో 4, జార్ఖండ్‌లో 3 స్థానాలకు పోలింగ్ జరగనుంది. ప్రధాని మోదీ పోటీ చేస్తున్న వారణాసి లోక్‌సభ స్థానానికి కూడా ఈ దశలోనే పోలింగ్ జరగనుంది.

ఆంధ్రాలో హంగ్ తప్పదు

(మొదటిపేజీ తరువాయి)

అంతా అవినీతిపరులంటూ ప్రతి విమర్శలు చేస్తున్నారని నారాయణ అన్నారు. ప్రతిపక్షాలు ఆరోపణలు చేసినట్లుగా ప్రధాన మంత్రి స్థాయి వ్యక్తి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయరని తెలిపారు. మోదీకి చిత్తశుద్ధి ఉంటే, నాభి నుంచి వచ్చిన మాటలైతే 45 వేల కోట్ల రూపాయల అవినీతి చేసిన జగన్‌ను వెంటనే అరెస్టు చేయాలని, నాలుక నుంచి వచ్చిన మాటలైతే ప్రజలకు క్షమాపణలు చెప్పాలని నారాయణ డిమాండ్ చేశారు. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో కరపత్రాల కంటే ఎక్కువగా కరెన్సీ నోట్లు పంచుతున్నారని చెప్పారు. రోజుకి కోటీ 30 లక్షల రూపాయల పంపిణీ జరుగుతుందన్నారు. ఎన్నికల్లో డబ్బు ప్రభావం తగ్గించటానికి పెద్ద నోట్లు రద్దు చేశామని మోదీ చెప్పిన మాటలు అబద్ధాలన్నారు. నల్లధనాన్ని తెల్లగా మార్చుకోవటానికి నోట్ల రద్దు ఉపయోగపడిందన్నారు. ఇప్పుడు ఓటుకు 10 వేల రూపాయలు ఇస్తున్నారని తెలిపారు. 2016లో విజయ్ మాల్యా విదేశాలకు వెళ్లటానికి ముందు రోజు తనపై ఉన్న లుక్‌అవుట్ నోటీసులను ఉపసంహరించుకోవటానికి రూ.35 కోట్లు బీజేపీకి చెక్కు రూపంలో పార్టీ ఫండ్ ఇచ్చాడని విమర్శించారు. అలాగే ఇటీవల నీరవ్ మోదీ లండన్ కోర్టులో తన వాదన వినిపిస్తూ తాను 11 వేల కోట్ల రూపాయలు అప్పు చేసింది నిజమని... వాటిల్లో తాను 30 శాతం మాత్రమే తీసుకుని మిగిలింది ప్రధాని మోదీ వాళ్లకు ఇచ్చేసినట్లు చెప్పాడన్నారు. ప్రధానికి చిత్తశుద్ధి ఉంటే విదేశాల్లో ఉన్న అవినీతిపరులను వెనక్కు తీసుకురావాలన్నారు. అవినీతికి పాల్పడి విదేశాలకు వెళ్లిన వారిలో ముస్లింలు, ఇతర మైనార్టీలుగానీ లేరని తెలిపారు. ఈ ఎన్నికల్లో అయోధ్య రాముడి ప్రచారం గిట్టుబాటు కాలేదని, మోదీ గ్యారెంటీ ఎక్స్‌పైరీ అయిందన్నారు. మంగళసూత్రాల గురించి మాట్లాడే నైతిక హక్కు మోదీకి లేదన్నారు. ఈ ఎన్నికల్లో ఓడిపోతున్నామని తెలిసి ప్రధాని మోదీ దిగజారి మాట్లాడుతున్నారని విమర్శించారు. దేశంలో వంద కోట్ల అవినీతి చేసిన వారిని అరెస్టు చేసి జైలులో పెడుతున్నారని, రూ.45 వేల కోట్ల అవినీతి చేసిన వారిని బెయిల్‌పై బయట ఉంచుతున్నారని, రూ.15 లక్షల కోట్ల అవినీతి చేసిన వారు విదేశాల్లో హాయిగా ఉంటున్నారని ఎద్దేవా చేశారు. మోదీకి, బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడేవారిని ఈడీ, ఐటీ, సీబీఐ వంటి సంస్థల ద్వారా బెదిరిస్తున్నారని విమర్శించారు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులపై, సోషల్ మీడియాలో పోస్టు పెట్టేవారిపై దిల్లీ పోలీసులు కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారని తెలిపారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా నియంత్రణలో ఉండే దిల్లీ పోలీసులతో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. కేజ్రీవాల్, హేమంత్ సోరెన్‌ను జైలులో పెట్టారని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేశారని చెప్పారు. ప్రపంచంలో ముడి చమురు ధరలు తగ్గినా మన దేశంలో పెట్రోల్, గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని మండిపడ్డారు. దేశ సంపదను కార్పొరేట్‌లకు దోచిపెడుతున్నారని గ్రహించటంతో ప్రజల్లో మోదీపై వ్యతిరేకత ప్రారంభమైయిందన్నారు. ఇక ఏపీలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌కు సంబంధించి ముఖ్యమంత్రి జగన్ ఈ చట్టానికి గతంలో చంద్రబాబు. పయ్యావుల కేశవ్‌లు మద్దతు ఇచ్చారని, ఇప్పుడు విమర్శిస్తున్నారని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అమరావతి రాజధాని, భూ సేకరణకు సంబంధించి ఆనాడు ప్రతిపక్ష నేతగా మద్దతు ఇచ్చి తరువాత జగన్ విమర్శించటం లేదా అని ప్రశ్నించారు. చంద్రబాబు, జగన్ ఇద్దరూ దొంగలేనని నారాయణ విమర్శించారు. మహిళలను గౌరవంగా చూసుకోవాలని తన తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చెప్పారంటూ జగన్ చేసిన వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయన్నారు. సొంత తల్లి జగన్ అరాచకాలను చూడలేక విదేశాలకు వెళ్లిందని, ఇక బాబాయిని చంపిన అవినాశ్ రెడ్డిని జగన్ కాపాడుతున్నారని, తనను అవమానిస్తున్నారని చెల్లెళ్లు బహిరంగంగా మాట్లాడుతున్నారని తెలిపారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన మోదీకి జగన్ పరోక్షంగా మద్దతు ఇస్తుంటే, చంద్రబాబు ఏకంగా మోదీకి భజన చేస్తున్నారని చెప్పారు. తెలంగాణలో ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చిన కేసీఆర్ తరువాత జరిగిన ఎన్నికల్లో ఓడిపోయారని, అలాగే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకువచ్చిన జగన్‌మోహన్ రెడ్డి ఓడిపోతారని తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ దుష్ఫలితాలు ఎలా ఉంటాయో వివరిస్తూ తాను గత డిసెంబరులో విడుదల చేసిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారిందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అక్కినేని వనజ, కేవీవీ ప్రసాద్ పాల్గొన్నారు.

ఈసీకి నారాయణ లేఖ

ఎన్నికల ప్రచారంలో ప్రధాన మంత్రిగా మోదీ, ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, వీటిపై ఎన్నికల సంఘం తగిన సూచనలు చేయాలని కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి రాజీవ్‌కుమార్‌కు సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ బుధవారం లేఖ రాశారు. విమానాలు, హెలికాప్టర్లు, ప్రభుత్వం యంత్రాంగం, పోలీసు యంత్రాంగాన్ని ఇష్టానుసారంగా వినియోగించుకుంటున్నారని పేర్కొన్నారు. భద్రత పేరుతో పూర్తిస్థాయిలో హంగు, ఆర్భాటాలు చేస్తున్నారని, దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జగన్ ప్రచారానికి వెళితే ఆ ప్రాంతంలో చెట్లు నరికేస్తున్నారని పేర్కొన్నారు. ప్రచారం చేసుకోవచ్చుగానీ ప్రభుత్వం చేస్తున్న చర్యల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకూడదన్నారు. తక్షణమే కేంద్ర ఎన్నికల సంఘం స్పందించి ప్రధాని, ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారానికి సంబంధించి అవసరమైన సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

కోర్టుకు ముగ్గురు భారతీయులు

ఒట్టావా: ఖలిస్థాన్ వేర్పాటు వాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసులో అరెస్టయిన ముగ్గురు భారత జాతీయులను మంగళవారం కెనడా కోర్టులో హాజరుపరిచారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణ చేపట్టినట్లు స్థానిక మీడియా వాంకోవర్ సన్ తెలిపింది.

ముగ్గురిని విడివిడిగా ఎరుపు రంగు టీషర్టుతో బ్రిటీష్ కొలంబియా ప్రావిన్స్‌లోని సర్రే ప్రావిన్షియల్ కోర్టులో హాజరుపరిచినట్లు తెలిపింది. విచారణను ఆంగ్లంలో వినిపించేందుకు ముగ్గురూ అంగీకరించారని, ఫస్ట్ డిగ్రీ హత్య, హత్యకు కుట్ర పన్నారనే అభియోగాలను అర్థం చేసుకున్నట్లు తల ఊపారని మీడియా వెల్లడించింది. 50 మంది మద్దతుదారులు సాక్ష్యమిచ్చేందుకు కోర్టు వసతి గదికి చేరుకున్నారని పేర్కొంది.

విచారణ సమయంలో వందలాది మంది ఖలిస్థాన్ మద్దతుదారులు కోర్టు ఎదుట ఆందోళన తెలిపారని, ఖలిస్థానీ జెండాలు, ప్లకార్డులు ప్రదర్శించారని తెలిపింది. నిజ్జర్ హత్య కేసులో కరణ్ బ్రార్ (22), కమల్‌ప్రీత్ సింగ్ (22), కరణ్‌ప్రీత్ సింగ్ (28)లను కెనడా పోలీసులు ఈ నెల 4న అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

శామ్ పిట్రోడా రాజీనామా



న్యూదిల్లీ : దక్షిణాది వారు ఆఫ్రికన్ల మాదిరిగా నల్లగా ఉంటారంటూ తన జాత్యహంకార వ్యాఖ్యపై కొనసాగుతున్న వివాదం నడుమ శామ్ పిట్రోడా బుధవారం ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చైర్మన్ పదవి నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నారు. ఆయన నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదించారు. పిట్రోడా 'వారసత్వ పన్ను' వ్యాఖ్యపై వివాదం ముగియకముందే, భారతదేశ వైవిధ్యంపై తన తాజా వ్యాఖ్యతో ఆ నాయకుడు కాంగ్రెస్ పార్టీకి కొత్త ఇబ్బందిని కలిగించాడు. రాహుల్ గాంధీకి సన్నిహితుడిగా పరిగణించబడే పిట్రోడా, భారతదేశ తూర్పు ప్రాంతంలోని ప్రజలు చైనీస్‌లా కనిపిస్తారని, దక్షిణాదిలోని వారు ఆఫ్రికన్‌లలా కనిపిస్తారంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పిట్రోడా జాత్యహంకార వ్యాఖ్యలపై బీజేపీకి చెందిన అనేక మంది నాయకులు కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. 'భారతీయులను వారి రంగు ఆధారంగా అవమానిస్తున్నారని' ప్రధాని నరేంద్ర మోదీ కూడా ధ్వజమెత్తారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కాంగ్రెస్ పార్టీ శామ్ పిట్రోడా వ్యాఖ్యలకు దూరంగా ఉంది. కాంగ్రెస్ నాయకుడు జైరాం రమేశ్ తన పార్టీపై ఆగ్రహాన్ని తగ్గించడానికి రంగంలోకి దిగి, 'భారతదేశ వైవిధ్యాన్ని వివరించడానికి సామ్ పిట్రోడా చేసిన వర్ణనలు చాలా దురదృష్టకరం, ఆమోదయోగ్యం కాదు. భారత జాతీయ కాంగ్రెస్ ఈ సారూప్యాల నుంచి పూర్తిగా దూరంగా ఉంది' అని పేర్కొంది.

బీజేపీ ఓటమి ఖాయం

(మొదటిపేజీ తరువాయి)

గెలిపించాలని కోరుతూ బుధవారం సాయంత్రం తాడేపల్లిలో కృష్ణుడు గుడి ఎదుట సీపీఎం గుంటూరు జిల్లాకార్యదర్శి పాశం రామారావు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో ఏచూరి మాట్లాడారు. తొలుత 'నయవంచన' పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ... దేశంలో రాజ్యాంగాన్ని, లౌకికతంత్ర పునాదులను కాపాడుకోవాలన్నా ఇండియా కూటమి పక్షాల అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. దేశాన్ని కాపాడుకోవాలంటే ఇండియా కూటమి తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని తెలిపారు. మూడు దశల్లో జరిగిన

ఎన్నికల సరళి, ఓటింగు తీరును గమనిస్తే... మోదీ, బీజేపీపై వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోందని తెలిపారు. అందుకనే అదానీ, అంబానీలను మోదీ తిడుతున్నారని, కాంగ్రెస్‌కు నిధులిచ్చారని విమర్శిస్తున్నారని ఏచూరి పేర్కొన్నారు. మోదీ అభద్రతాభావమే ఓటమిని అంగీకరిస్తున్నట్లు తెలిసిపోతోందన్నారు. గుంటూరు పార్లమెంటు సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, సీపీఎం మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి జొన్నా శివశంకరరావును గెలిపించాలని కోరారు. ఓటమి ఖాయమని తెలియడంతోనే మోదీ హిందూ, ముస్లింల మధ్య ఘర్షణలు పెంచేవిధంగా మాట్లాడుతున్నారన్నారు. లవ్ జిహాద్, గోరక్షణ పేరుతో దాడులకు తెగబడుతున్నారని మండిపడ్డారు. పదేళ్ల మోదీ పాలనలో దేశం రెండు విధాలుగా మారిందని, ఒకపక్క ధనికదేశం, రెండో పక్క పేద దేశంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. పేదలు రుణాలు చెల్లించకపోతే ముక్కుపిండి వసూలు చేసే బ్యాంకులు పెద్దలకు రూ.16 లక్షల కోట్ల రాయితీలు ఇచ్చాయని తెలిపారు. సహజ వనరులను లూటీ చేశారని, అటవీ ప్రాంతం నుండి గిరిజనులను తరిమేసేలా చట్టాల్లో మార్పులు తెచ్చారని అన్నారు. దేశంలో ప్రతి గంటకు మహిళలపై 46 దాడి ఘటనలు జరుగుతున్నాయన్నారు. ఒకప్పుడు రాష్ట్రానికి బీజేపీ అన్యాయం చేసిందని చెప్పిన చంద్రబాబునాయుడు ఇప్పుడు ఏం న్యాయం చేసిందని బీజేపీతో కలిశారో సమాధానం చెప్పాలన్నారు. గతంలో వాజ్‌పేయి కాలంలోనూ ఇలాగే చేసి పదేళ్లపాటు అధికారానికి దూరమయ్యారని, ఇప్పుడూ అదే పరిస్థితి వస్తుందన్నారు. బీజేపీతో కలవడం టీడీపీకి నష్టమని హెచ్చరించారు.

ప్రజాస్వామ్యం అపహాస్యం: రామకృష్ణ

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ... రాష్ట్రంలో జగన్ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని, ఈసారి ఎన్నికల కోసం రాష్ట్రంలో పదివేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. దళితులు, వెనుకబడినవర్గాలు, మైనార్టీలకు స్థానం లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐదేళ్లలో ప్రతిపక్షాలను కలవని ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డేనని... అధికారంలో ఉండటానికి ఆయనకు ఏ మాత్రం అర్హత లేదని తెలిపారు. ఏ ముఖం పెట్టుకుని చంద్రబాబు బీజేపీతో కలిశాడో ప్రజలకు చెప్పాలన్నారు. ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలీ మాట్లాడుతూ మోదీ పాలనలో భారతజాతికి ప్రమాదం వచ్చిందని అన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలి: ముప్పాళ్ల

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఇండియా కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం గ్యాస్ ధరను రూ.410నుండి రూ.20 పెంచినందుకు బీజేపీ నాయకులు నెత్తిన గ్యాస్ బండలు పెట్టుకుని నిరసన తెలిపారని... వారి పాలనలో గ్యాస్ ధర రూ.1000 దాటిందని చెప్పారు. పేద ప్రజలకు రాష్ట్రంలో కొద్దో గొప్పో ఇళ్లు, ఇళ్ల స్థలాలు వామపక్ష పార్టీల పోరాటాలు ఫలితమేనన్నారు. కేసులకు భయపడకుండా, కోర్టులు చుట్టూ తిరుగుతూ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మాజీ ఎంపీ పి.మధు మాట్లాడుతూ దేశం బాగు పడాలంటే కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు, జగన్ అధికారంలోకి రాకూడదని అన్నారు. వీరంతా కలిసి దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు రాష్ట్రాన్ని దోచుకుతింటున్నారని మండి పడ్డారు. గుంటూరు పార్లమెంటు సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్, మంగళగిరి సీపీఎం అభ్యర్థి జొన్నా శివశంకరరావు, తాడేపల్లి మాజీ సర్పంచ్ డి. శ్రీనివాసకుమారి, ఆవాజ్ రాష్ట్ర నాయకులు చిస్తీ తదితరులు మాట్లాడారు. తొలుత సిపిఎం నాయకులు బూరుగ వెంకటేశ్వరరావు వక్తలను వేదిక మీదకు ఆహ్వానించారు. ప్రజానాట్యమండలి కళాకారులు ప్రదర్శించిన నృత్యరూపకాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య,సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పీసీసీ జిల్లా అధ్యక్షుడు లింగం శెట్టి ఈశ్వరరావు, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు రంగయ్య, ఎస్.ఎస్ చెంగయ్య, ఎం.రవి, ఈమని అప్పారావు, వై.నేతాజీ, ఎస్.భావాన్నారాయణ, నళినీకాంత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ సలీం, తాడేపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దర్శనపు శ్యామ్యూల్ పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ ఓటమితోనే ప్రజల వికాసం సాధ్యం

సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి

విశాలాంధ్ర-గన్నవరం: మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో దిగజారిందని, బీజేపీని గద్దె దించేతేనే దేశ ప్రజల వికాసం జరుగుతుందని సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి అన్నారు. ఇండియా కూటమి బలపర్చిన సీపీఎం గన్నవరం అసెంబ్లీ అభ్యర్థి కళ్లం వెంకటేశ్వరరావు, బందరు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గొల్లు కృష్ణ విజయాన్ని కాంక్షిస్తూ కృష్ణాజిల్లా గన్నవరం మండలం దావాజీగూడెం పామర్తి నగర్లోని ఎస్‌వీఆర్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న సీతారామ్ ఏచూరి మాట్లాడుతూ మోదీ పాలనలో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, ధరలు తగ్గిస్తామని ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. మోదీ పాలనలో గతంలో ఎన్నడూ లేని విధంగా చదువుకున్న గ్రాడ్యుయేట్లలో నిరుద్యోగం 42 శాతానికి పెరిగిందన్నారు. దేశంలో ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకానికి ప్రభుత్వం నిధుల కోతపెట్టిందన్నారు. ఈ పరిస్థితుల్లో సామాన్యుల ఆదాయాలు దారుణంగా పడిపోయాయని, కుటుంబాల పొదుపు సామర్థ్యం తగ్గిపోయిందని, జీడీపీలో 72 శాతం అప్పులు పెరిగాయని చెప్పారు. దేశంలో కొద్దిమంది కుబేరుల ఆస్తి మాత్రం మోదీ సహకారంతో భారీగా పెరిగిందన్నారు. ప్రజల వికాసం జరగాలంటే మోదీని గద్దెదించాల ఏచూరి పిలుపునిచ్చారు. ఇందు కోసం గతంలో ఎన్నడూలేని విధంగా దేశవ్యాప్తంగా 26 పార్టీలతో ఇండియా కూటమిని ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలోని ప్రాతీయ పార్టీలు వైసీపీ, టీడీపీ, జనసేనలు రాజ్యాంగ లౌకిక విలువలను కాపాడేందుకు ప్రయత్నించకపోగా రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన బీజేపీకి కొమ్ము కాస్తుండటం దుర్మార్గమన్నారు.బీజేపీతో పాటు ఈ పార్టీలను కూడా చిత్తుగా ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

మోదీ, జగన్‌ను గద్దె దించాలి: రామకృష్ణ

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ మాట్లాడుతూ... కేంద్రంలో, రాష్ట్రంలో అరాచకపాలన చేస్తున్న మోదీ, జగన్‌లను గద్దె దించాలన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికలు ఎంతో కీలకమైనవన్నారు. దేశ, రాష్ట్ర భవిష్యత్తు వీటిపై ఆధారపడి ఉందన్నారు. ఐదేళ్లలో జగన్ నియంతలా పరిపాలన సాగించారని, ఇంతవరకు ప్రజా సమస్యలపై ఒక్క వినతిపత్రాన్ని కూడా స్వీకరించలేదని విమర్శించారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం అమలు చేశామని చెబుతూ... కీలక పోస్టులన్నింటినీ ఒకే సామాజిక వర్గం రెడ్డి వర్గానికి కట్టబెట్టారన్నారు. అరాచక పాలన సాగించారని, పోలీసు రాజ్యాన్ని నడిపించారని మండిపడ్డారు. రాష్ట్రంలో అప్పులు రూ.13 లక్షల కోట్లకు చేరాయని... రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ధ్వజమెత్తారు. చంద్రబాబు గతంలో ఎన్‌డిఏ, మోదీతో కలిసి నాలుగేళ్లు ప్రయాణం చేశారని... రాష్ట్రానికి ఏమీ సాధించి తీసుకు రాలేకపోయారన్నారు. రాష్ట్రానికి ఏమీ ఇవ్వని బీజేపీతో మళ్లీ కలవడం సిగ్గుచేటన్నారు. దేశవ్యాప్తంగానూ, రాష్ట్రంలోనూ ప్రత్యామ్నాయంగా ఉన్న ఇండియా కూటమిని ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఇండియా కూటమి బలపర్చిన అభ్యర్థులకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని రామకృష్ణ కోరారు. ఏపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ మాట్లాడుతూ... దేశంలో మోదీ, రాష్ట్రంలో జగన్ పాలనలో దేశం, రాష్ట్రం తీవ్రంగా నష్టపోయాయని విమర్శించారు. ప్రత్యేక హోదా రావాలన్నా, పోలవరం పూర్తికావాలన్నా, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగాలన్నా, విభజన హామీల అమలుకు ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సుంకర పద్మశ్రీ పిలుపునిచ్చారు. గన్నవరం సీపీఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఎం నాయకులు వై.వెంకటేశ్వరావు, కాట్రగడ్డ స్వరూపరాణి, సీపీఐ నాయకులు జిల్లా కార్యదర్శి టీ తాతయ్య, కార్యదర్శి పెద్దు వాసుదేవరవు, కాంగ్రెసు నాయకులు వింత సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో అయోమయం: వర్ల

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో అయోమయం నెలకొందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. టీడీపీ మంగళగిరి జాతీయ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అక్కడ ఇక్కడ అంటూ ఓటు వినియోగించుకోకుండా ఉద్యోగులను అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. పోస్టల్ బ్యాలెట్‌పై చాలా మంది కలెక్టర్లకు, ఆర్వోలకు స్పష్టత లేదని, పోస్టల్ బ్యాలెట్‌ను ఉద్యోగులు సక్రమంగా వినియోగించుకునేలా చూడాల్సిన బాధ్యత ఎలక్షన్ కమిషన్‌దేనని అన్నారు. ఉద్యోగస్తులు తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునేలా చేయడంలో ఎలక్షన్ కమిషన్ విఫలమైందన్నారు. పోస్టల్ బ్యాలెట్‌లో ఎలక్షన్ కమిషన్ ఒక క్లారిటీ మిస్ అయిందని, అందుకే సరిగ్గా స్పందించడంలేదన్నారు.

టీడీపీపై జగన్ విషప్రచారం: అశోక్‌బాబు

ఉత్తుత్తి బటన్లు నొక్కి టీడీపీపై సీఎం జగన్ విషప్రచారం చేస్తున్నారని ఆ పార్టీ ఎమ్మెల్సీ పి.అశోక్‌బాబు విమర్శించారు. తప్పుడు రాతలతో టీడీపీపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సంక్షేమ పథకాల నిధులను టీడీపీ నిలుపుదల చేయించందని చెప్పి ప్రజలను మోసగిస్తున్నారన్నారు. నిధులను ఎన్నికల తరువాత ఇవ్వాలని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసిందన్నారు. బాబు వస్తే ఇంగ్లీష్ మీడియం రద్దు, ఆరోగ్యశ్రీ గోవింద అని తప్పుడు రాతలు రాస్తున్నారని, ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. ఓటమి భయంతోనే పచ్చి అబద్ధాలను ప్రచారం చేయిస్తున్నారన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన: నాదెండ్ల

విశాలాంధ్ర-తెనాలి: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్డీయే (టీడీపీ, జనసేన, బీజేపీ) కూటమి ఆధ్వర్యంలో బుధవారం తెనాలి పట్టణంలో రోడ్ షో నిర్వహించారు. తెనాలి అసెంబ్లీ జనసేన అభ్యర్థి నాదెండ్ల మనోహర్ ప్రజలకు అభివాదం చేస్తూ తమ పార్టీ ఎన్నికల ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన రాజ్యమేలుతుందన్నారు. ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించని పార్టీ వైసీపీ అని, ప్రజలు ఆలోచించి ఆ పార్టీ అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఓటమికి భయపడి వైసీపీ దారులు నిర్వహిస్తుందని, ఇది సహించరాని విషయమన్నారు. గ్రామాల్లో మనోహర్ సతీమణి డాక్టర్ మనోహరం ప్రచారం చేస్తూ నాదెండ్ల మనోహర్‌ను గ్లాసు గుర్తుపై ఓటు ముద్రవేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. తొలుత పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ స్టార్ క్యాంపెయినర్ హైపర్ ఆది మాట్లాడుతూ ప్రజలు సుఖమయంగా జీవించాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ గుర్తు సైకిల్, జనసేన అభ్యర్థి గుర్తు గ్లాస్‌పై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

నేడు మూడు ప్రాంతాల్లో సీఎం జగన్ ప్రచారం

విశాలాంధ్రబ్యూరో-అమరావతి: వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 9వ తేదీ గురువారం మూడు నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురామ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన షెడ్యూల్‌ను విడుదల చేశారు. 9వ తేదీ ఉదయం 10 గంటలకు కర్నూల్ పార్లమెంట్ పరుధిలోని కర్నూల్ సిటీ వైఎస్సార్‌సర్కిల్ లోని ఎస్‌వీ కాంప్లెక్స్‌రోడ్‌లో జరిగే ప్రచార సభలో పాల్గొంటారని తెలిపారు. మధ్యాహ్నం 12.30 గంటలకు అనంతపురం పార్లమెంట్ పరిధిలోని కళ్యాణ దుర్గం నియోజకవర్గం కొల్లపురమ్మ టెంపుల్‌రోడ్‌లో జరిగే సభకు హాజరవుతారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు రాజంపేట నియోజకవర్గం కోడూరురోడ్‌లో ప్రచార సభలో పాల్గొంటారని తెలిపారు.

జగన్‌తోనే విద్యారంగ విప్లవం: నాగార్జునయాదవ్

విశాలాంధ్రబ్యూరో-అమరావతి: రాష్ట్ర విద్యారంగంలో ప్రపంచ స్థాయి విప్లవానికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్ చెప్పారు. దీనిని చూసి పెత్తందారుల ప్రతినిధులైన చంద్రబాబు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... అధికారంలోకి వస్తే ఇంగ్లీషు మీడియం రద్దు, కేజీ టు పీజీ విద్యను సమీక్షిస్తామని చంద్రబాబు నిస్సిగ్గుగా చెబుతున్నారన్నారు. అమ్మఒడితో ఆర్థిక సాయం అందించినా, నాడు-నేడుతో పాఠశాలల భవనాలు బాగుచేసినా...గోరుముద్దతో ఆకలి తీర్చినా అది జగనన్నకే సాధ్యమైందన్నారు. నాడు ఇంటికో ఉద్యోగం అని, తన ఇంట్లో లోకేశ్‌కు మాత్రమే ఉద్యోగం ఇచ్చుకున్నారని ఆరోపించారు. ఓటు వేసేటప్పుడు ప్రతి ఒక్కరూ జగన్ చేసిన సంక్షేమాన్ని, అభివృద్ధిని గుర్తు చేసుకుని విజ్ఞతతో ఓటు వేయాలని కోరారు.

కమ్యూనిస్టులు బలపడితేనే రాష్ట్రానికి మేలు

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయవాడ(గాంధీనగర్): రాష్ట్రంలో కమ్యూనిస్టులు బలపడితేనే రాష్ట్రానికి మేలు జరిగి అభివృద్ధి సాధ్యమవుతుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వీ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీట్‌ది ప్రెస్‌లో ఆయన మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగానూ, దేశంలోనూ కమ్యూనిస్టులకు ఆదరణ పెరుగుతోందని తెలిపారు.వారికున్న నిజాయితీ, నైతికత, సైద్ధాంతిక బలంతో పుంజుకుంటున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికల తరువాత వామపక్షాలు బలమైన శక్తిగా ముందుకొస్తాయని తెలిపారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ పాలనలో ప్రజల జీవన ప్రమాణాల కంటే సమస్యలు పెరుగుతున్నాయని, ఉపాధి అవకాశాలు లేవన్నారు.ఈ స్థితిలో చట్టసభల్లో కమ్యూనిస్టుల అవసరం ఉందని పేర్కొన్నారు.ఏపీ అసెంబ్లీలో కమ్యూనిస్టులు లేనిలోటు స్పష్టంగా కనిపిస్తోందని, వారిని ఎన్నుకుంటేనే ప్రజల సమస్యలపై సమగ్ర చర్చ జరుగుతుందని వివరించారు. రాష్ట్రానికి వచ్చిన ప్రధాని మోదీ విభజన హామీలు, ప్రత్యేకహోదా, పోలవరం ప్రాజెక్టు, విశాఖ స్టీలు ప్లాంటుపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. ఒకవైపు టీడీపీతో కలిసి పోటీచేస్తూనే వైసీపీతో లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని,,, అందు వల్లే విధ్వంస పాలన సాగిస్తున్న జగన్ గురించి చిన్న విమర్శ కూడా చేయడం లేదని మండిపడ్డారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపైనా, ప్రమాదకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్టుపైనా తొలిసారి గళమెత్తింది సీపీఎంయేనని తెలిపారు. వైసిపి, టీడీపీ మోదీకి లొంగిపోయాయని పేర్కొన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టును నీతిఆయోగ్ సిఫార్సు చేస్తే కేంద్రం బిల్లు పాస్ చేయమని చెప్పలేదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి చెబుతున్నారని... అలాంటప్పుడు రాష్ట్రాలకు ఎందుకు పంపించారో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజలు ఎల్లకాలం మోసపోరనే విషయాన్ని బీజేపీ నాయకులు గుర్తుంచుకోవాలన్నారు. ల్యాండ్ పూలింగ్ చట్టం రైతులను మోసం చేసేదిగా ఉందని, దీన్ని బలవంతంగా రాష్ట్రంలో అమలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 0.8 శాతం ఓట్లున్న బీజేపీ... టీడీపీ, వైసీపీ రూపంలో 25 సీట్లు పొందుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో దుర్మార్గ పరిస్థితులు ఉన్నాయని వివరించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కంచల జయరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, విజయవాడ అధ్యక్షుడు చావా రవి, ఐజేయూ సభ్యులు షేక్ బాబు, ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు పాల్గొన్నారు.

చిరంజీవి... ఓ రాజకీయ వ్యాపారి

సంపద సృష్టి ఏదీ... బాబు బతుకంతా రెవెన్యూలోటే: పోసాని

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: ప్రజలకు వెన్నుపోటు పొడిచిన రాజకీయ వ్యాపారి చిరంజీవి అని, తమ్ముడిని గెలిపించాలని ప్రజలనడిగే అర్హత ఆయనకు లేదని వైసీపీ నేత పోసాని కృష్ణమురళి విమర్శించారు. వైసీపీ తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మానవత్వానికి కేరాఫ్ జగన్ అయితే, మోసానికి పేటెంట్ చంద్రబాబు అని అన్నారు. హ్యూమన్ క్యాపిటల్ కంటే... గొప్ప అభివృద్ధి ఏముంటుంది? అని ప్రశ్నించారు. చంద్రబాబు బతుకంతా రెవెన్యూలోటేనని, సంపద సృష్టించిందెక్కడ అని పోసాని ప్రశ్నించారు. చంద్రబాబు దృష్టిలో పేదలంటే ఐదేళ్లకోసారి ఓట్లమ్ముకునే జీవశ్చవాలని చెప్పారు. జగన్ చేసిన మానవ నిర్మిత అభివృద్ధి దేశంలో ఎక్కడా జరగలేదన్నారు. ఎన్నికలు జరుగుతున్న తరుణంలో పెద్దపెద్ద నగరాలు, అర్బన్ ప్రాంతాల్లో అందరూ మా పార్టీకి ఓట్లేయండి... అంటూ ఎవరికి వాళ్లు అడుగుతూ ఉన్నారని, నేనూ కొంత మందిని ఓటును సద్వినియోగం చేసుకోండని అడిగానని చెప్పారు. వారిలో కొందరు మీరు వైసీపీకి ఓటేయమంటారు కదా... మరి, జగన్ సీఎంగా ఉండి ప్రభుత్వ ఖజానా సొమ్మును పేదలకు పప్పుబెల్లాల్లా పంచారు కదా... ఇది ఎంతవరకు సబబండీ... అని తనను ప్రశ్నించారని పోసాని చెప్పారు. దానికి నా సమాధానం ఏమంటే, జగన్ ప్రభుత్వ ఖజానా ధనాన్ని పేద ప్రజలకు పంచకపోతే, ఈపాటికి చంద్రబాబులాంటి అవినీతిపరుల చేతుల్లో పేదవాళ్లు నాశనమైపోయుండేవారని తెలిపారు. చంద్రబాబుకు పేదవాళ్లను ఇంకా పేదవాళ్లుగా మిగల్చడమే తెలుసన్నారు. అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించేవారికి నా సమాధానం ఏమిటంటే... ఎత్తైన సిమెంట్ స్తంభాలతో గానీ, పెద్దపెద్ద బిల్డింగులతో అభివృద్ధి ఏమీరాదన్నారు. బేసిక్‌గా మానవ నిర్మాణం జరగాలని, మనిషనేవాడు జీవశ్చవం స్థాయి నుంచి నేనొక మనిషిని అని రోడ్డుమీదకొచ్చి చెప్పుకోగలగాలని సూచించారు. అలా మనిషి తనను తాను చెప్పుకునే పరిస్థితికి చంద్రబాబు తన జీవితంలో తేలేదని, ఆ పని చంద్రబాబుకు చేతగానిదన్నారు. అధికారంలో ఉన్నన్నాళ్లూ పేదల ఆర్థికపరిస్థితేంటి... వారి కుటుంబాల జీవనప్రమాణాలేంటనేది చంద్రబాబుకు అవసరంలేని సంగతి అని చెప్పారు. పేదవాడు జీవశ్చవం కాకూడదనే జగన్ నవరత్నాలు తెచ్చారని స్పష్టంచేశారు. అర్బన్ ఓటర్లంతా చంద్రబాబు మోసం గుర్తుకుతెచ్చుకుని... జగన్ ఇప్పటివరకు మిమ్మల్ని ఏం మోసగించాడో ఆలోచించాలని సూచించారు. నాడు చిరంజీవి పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసినందుకు ప్రతిఫలంగా రాజ్యసభ సీటు తెచ్చుకున్నాడని ఎద్దేవా చేశారు.

స్టీల్‌ప్లాంట్, పోర్టు కార్మికుల వివాదంపై విచారణ వాయిదా

విశాలాంధ్ర బ్యూరో- అమరావతి: విశాఖ ఉక్కు పరిశ్రమ, గంగవరం పోర్టు కార్మికుల మధ్య ఏర్పడిన వివాదంపై హైకోర్టు బుధవారం విచారణ చేపట్టింది. ఈ వివాదంపై హైకోర్టులో పోర్టు యూనియన్ ధిక్కార పిటిషన్ దాఖలు చేసింది. గంగవరం పోర్టులో కార్మికుల ఆందోళనతో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు బొగ్గు సరఫరా ఆగిపోయిందని వెంటనే జోక్యం చేసుకోవాలని గతంలో హైకోర్టులో పోర్టు యూనియన్ నేత కేవీడీ ప్రసాద్ పిటిషన్ దాఖలు చేశారు. విచారణ అనంతరం సమస్యను వెంటనే పరిష్కరించాలని, ఈలోపు బొగ్గు సరఫరా చేసే కన్వేయర్ బెల్ట్‌ను ప్రారంభించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ సమస్యను పరిష్కరించాలని కలెక్టర్, కమిషనర్, పోర్టు అధికారులకు గతంలో హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.

సమస్య పరిష్కారం కాకపోతే రేపటి నుంచి స్టీల్ ప్లాంట్ మూతపడే పరిస్థితి ఉందని యూనియన్ కోర్టు ధిక్కార పిటిషన్ వేసింది. దీనిపై లంచ్ మోషన్ వేయడంతో హైకోర్టు మధ్యాహ్నం విచారణ చేపట్టింది. తమకు కోర్ట్ ధిక్కార పిటిషన్‌పై స్పందించేందుకు ఒక రోజు సమయం కావాలని గంగవరం పోర్టు తరపు న్యాయవాది కోరారు. అయితే విచారణను హైకోర్టు గురువారానికి వాయిదా వేసింది.

పోలింగ్ సదుపాయాలకు ముందస్తు బడ్జెట్ ఇవ్వాలి

ఏపీ గ్రామ రాష్ట్ర రెవెన్యూ అధికారుల సంఘం

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: ఆంధ్ర ప్రదేశ్ 2024 ఎన్నికల పోలింగ్ బూతుల వద్ద టెంట్లు, కుర్చీలు, తాగునీరు, భోజన సదుపాయాలకు ముందస్తు బడ్జెట్ ఇవ్వడం లేదని, దీంతో ఆ భారమంతా వీఆర్వోలపై పడిందని ఆంధ్ర ప్రదేశ్ గ్రామ రాష్ట్ర రెవెన్యూ అధికారుల సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలనాయుడు బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఎన్నికల ఏర్పాట్లు చేయాలని అధికారులు ఆదేశాలు ఇస్తారేగానీ, దానికి సంబంధించిన బడ్జెట్ ముందుగా ఇవ్వాలని కోరిననప్పటికీ ఇంతవరకు విడుదల చేయలేదన్నారు. బడ్జెట్ విడుదల చేయకుండా సదుపాయాలు చేయాలని అధికారులు ఆదేశించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో కింది స్థాయిలో వీఆర్వోలతో డబ్బులు ఖర్చు చేయిస్తారని, నిధులు మాత్రం ఇవ్వడం లేదని వివరించారు. రెండేళ్ల నుంచి బీఎల్‌ఓలకు రావలసిన నిధులూ ఇవ్వడం లేదని, దీనిపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని కలిసి విజ్ఞప్తి చేసినా ఇప్పటి వరకు నిధులు మంజూరు చేయలేదన్నారు. వెంటనే సాధారణ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లకు ముందస్తుగా బడ్జెట్ విడుదల చేయాలని, అలాగే బీఎల్‌ఓలకు రావలసిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు.

బీజేపీ తొత్తు పొత్తులను ఓడించండి

బి.వి.రాఘవులు పిలుపు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వని బీజేపీని సమర్థిస్తున్న చంద్రబాబు, జగన్, పవన్ కల్యాణ్‌ను ఓడించి ఇండియా కూటమిని గెలిపించాలని సీపీఎం కేంద్ర పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి నెల్లూరు నర్తకి సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ, చంద్రబాబు, జగన్ ఇద్దరూ మోదీ చెప్పేది చేసేవాళ్లే కానీ రాష్ట్రానికి అవసరమైన ప్రత్యేక హోదా గురించి మాట్లాడటం లేదని విమర్శించారు. ముస్లింల హక్కులకు భంగం వాటిల్లే ఉమ్మడి పౌరస్మృతి బిల్లుకు ఆరోజు పార్లమెంటులో ఆమోదం తెలిపిన వీరు ఈ రోజు ఆ బిల్లు గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. దేశంలో బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే భారతదేశం మొత్తాన్ని మతతత్వ దేశంగా మారుస్తుందని, దేశం అంధకారంలోకి వెళ్లడం ఖాయమన్నారు. పదేళ్ల బీజేపీ పాలనలో పేదలు మరింత పేదలుగా మిగిలిపోయారని రాఘవులు అన్నారు. బీజేపీ తొత్తు పొత్తులను తరిమికొట్టేందుకు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ, వీకేసీ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నెల్లూరు నగరంలో సీపీఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న మూలం రమేష్‌ను, నెల్లూరు పార్లమెంటుకు పోటీ చేస్తున్న కె.రాజును, జిల్లాలో మిగిలిన చోట్ల పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని రాఘవులు పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ మోదీ నాయకత్వంలో బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని అంధకారంలో పడేస్తుందని, మతతత్వ బీజేపీని, దానిని ప్రత్యక్షంగా, పరోక్షంగా సమర్థిస్తున్న పార్టీలను ఓడించవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

అరెస్టులు... నిర్బంధాలు

నిఘా నీడలో విజయవాడ

ప్రధాని పర్యటనతో అడుగడుగునా ఆంక్షలు

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ విజయవాడకు రావడంతో పోలీసులు ఆంక్షలు విధించారు. ప్రధాని రాకతో ఇండియా కూటమితోపాటు వివిధ దళిత, ప్రజాసంఘాల నేతలను ఎక్కడికక్కడ నిర్బంధించారు. అడుగడుగునా ఆంక్షలతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. ప్రధాని పర్యటనతో విజయవాడను పూర్తిగా దిగ్బంధించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా విజయవాడను నిఘా నీడలో ఉంచారు. విజయవాడలోని రామవరప్పాడు నుంచి బెంజిసర్కిల్, బందరు రోడ్డు, ఏలూరు రోడ్డు ప్రాంతాల్లో అడుగడుగునా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రధాన కూడళ్లలో నలుగురైదుగురు పోలీసు సిబ్బందిని నియమించారు. ఇప్పటికే ప్రధాని ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ రెండు విడతలుగా రాష్ట్రంలో ప్రచారం నిర్వహించారు. మూడోవిడతలో భాగంగా రాజంపేట, విజయవాడ పార్లమెంటు పరిధిలో చేశారు. బందోబస్తులో భాగంగా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. రాష్ట్రానికి దగా చేసి...ఏ మొహం పెట్టుకుని మోదీ ఏపీకి వస్తారని ప్రశ్నించిన కొంతమంది విపక్షాల నేతలను పోలీసులు ముందుగానే అదుపులోకి తీసుకున్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా పోలీసులు అరెస్టులకు పాల్పడ్డారు. ఏపీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, అమరావతి బహుజన జేఏసీ అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య తదితరులను నిర్బంధించారు. ప్రతిపక్ష, స్వపక్ష నాయకులను అదుపులోకి తీసుకోవడాన్ని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. సార్వత్రిక ఎన్నికల్లో స్వేచ్ఛగా అభ్యర్థులు ప్రచారం చేసుకోవచ్చని ఎన్నికల కమిషన్ ప్రకటించిందని, ఎన్డీఏ కూటమి తరపున ప్రధాని రోడ్‌షో సందర్భంగా అరెస్టులు చేయడం ఎన్నికల కోడ్‌కు విరుద్ధమని తెలిపారు. ఈ నిర్బంధంపై ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకొని వివరణ ఇవ్వాలని, అత్యుత్సాహం ప్రదర్శించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

నరసాపురం, విజయవాడ పశ్చిమకు ప్రధాని దూరం

మోదీ మూడు విడతలుగా కొనసాగిన పర్యటనలో బీజేపీ పోటీ చేస్తున్న నరసాపురం ఎంపీ, విజయవాడ పశ్చిమ నియోజకవర్గాలు లేకపోవడంతో అక్కడి అభ్యర్థులు నిరుత్సాహానికి గురయ్యారు. ఈ ఎన్నికల్లో పొత్తుల్లో భాగంగా బీజేపీ 10 అసెంబ్లీ, ఆరు ఎంపీ స్థానాల్లో పోటీకి దిగింది. విజయవాడలో ప్రధాని రోడ్‌షో నిర్వహించినప్పటికీ... అది కేవలం విజయవాడ తూర్పు నియోజకవర్గానికే పరిమితమైంది. పశ్చిమ నియోజకవర్గం నుంచి పొత్తులో భాగంగా బీజేపీ నుంచి కేంద్ర మాజీమంత్రి సుజనా చౌదరి పోటీ చేస్తున్నారు. ఆయన నియోజకవర్గంలో ప్రధాని రోడ్‌షో షెడ్యూలు లేదు. నాలుగో విడతలో భాగంగా రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం ఈనెల 11వ తేదీతో ముగియనుంది. ఈలోగా మళ్లీ ప్రధాని రావడం ప్రశ్నార్థకంగా మారింది. ప్రధాని రాకుంటే అమిత్‌షా వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

పాలీసెట్‌లో 'తిరుమల' విద్యార్థుల సత్తా

ఇద్దరికి రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకులు

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం: ఏపీ పాలీసెట్ ప్రవేశ పరీక్షా ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు చరిత్ర సృష్టించారని తిరుమల విద్యాసంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు బుధవారం తెలిపారు. 120కి 120 మార్కులు జె.యశ్వంత్ సాయి, సిహెచ్ .ఎన్వీయస్. వర్షిణి సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంకులు సాధించారని, 120కి 119 మార్కులతో జి.ప్రభవ్ తేజ, డి. శ్రీవేద్ స్టేట్ ఏడో ర్యాంకును సాధించారని, చిట్టూరి త్రివేణి, ఈదుపుగంటి వంశీధర్, పదిలం వెంకట నాగ సూర్యధావన్ 14వ ర్యాంకు, గన్నంనీడి వాత్సల్య 21, మోకరాల కృష్ణ శ్రావణ సాకేత్, మంగు సాయి కిరణ్ సుబ్రమణ్య 24, యడ్లూరి కృష్ణ చైతన్య 40, నల్లబోతుల షణ్ముఖ సాయినాథ్, మద్దు సూర్యదేవ్, చింతపల్లి భార్గవ శ్రీవెంకట గణేశ్, తొండ ప్రీతిక శరణ్య స్టేట్ 42వ ర్యాంకు సాధించారని ఆయన వివరించారు. టాప్ 20లో ఏడు ర్యాంకులు, టాప్ 50లో 15, టాప్ 100లో 24 ర్యాంకులు సాధించి అత్యుత్తమ ఫలితాలను పొందారని పేర్కొన్నారు. ర్యాంకర్లను విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ జి.సతీశ్‌బాబు, ప్రిన్సిపాల్ వి.శ్రీహరి అభినందించారు.

వైసీపీకి పట్టం కట్టండి: లక్ష్మీపార్వతి

విశాలాంధ్ర- విశాఖసిటీ: కరోనా లాంటి కష్ట కాలంలో కూడా రాష్ట్రంలో సంక్షేమాన్ని, అభివృద్ధిని నిరాటంకంగా కొనసాగించడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే సాధ్యమైందని ఆంధ్రప్రదేశ్ తెలుగు అకాడమీ ఛైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేసి మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం విశాఖలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర విభజన తరువాత ఇప్పుడున్న ఎన్డీఏ కూటమిగా చెబుతున్న మూడు పార్టీలు కలిసి పోటీ చేసి ప్రజలను మోసం చేశాయన్నారు. తమ కుటుంబానికి చంద్రబాబు ఎలా మోసం చేసారో రాష్ట్ర ప్రజలకు కూడా అలానే వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. బాబు మోసాలను చూసి 2019 లో ప్రజలు మంచి నిర్ణయం తీసుకున్నారని... మళ్లీ అదే విధంగా నిర్ణయం తీసుకోవాలన్నారు. చంద్రబాబు, లోకేశ్ రాష్ట్రాన్ని దోచుకు తిన్నారని, గతంలో ప్రధాని మోదీ యే చెప్పారని గుర్తు చేశారు. ప్రధానిలో పూర్తిగా మార్పు వచ్చిందని, ఎందుకు అంత దిగజారి మాట్లాడుతున్నారో ఆయనకే తెలియాలన్నారు. ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచిన కుట్రలో చంద్రబాబు సహా పురందరేశ్వరి, యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ కూడా ఉన్నారన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి యార్లగడ్డ మద్దతు పలుకుతారని విమర్శించారు.

సంపాదకీయం

ఇక నవీన్ పట్నాయక్ వంతు

సార్వత్రిక ఎన్నికలతో పాటు శాసనసభ ఎన్నికలు కూడా జరుగుతున్న తరుణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీజేపీకి దశాబ్దం పాటు మిత్రపక్షంగా ఉన్న నవీన్ పట్నాయక్ నాయకత్వంలోని బిజూ జనతా దళ్ మీద విరుచుకు పడడం ప్రారంభించారు. మే 13వ తేదీన, జూన్ ఒకటవ తేదీన ఒరిస్సాలో లోక్‌సభ ఎన్నికలతో పాటు శాసనసభ ఎన్నికలు కూడా జరగనున్నాయి. సోమ వారం నాడు ప్రధానమంత్రి మోదీ ఒరిస్సాలో ఎన్నికల ప్రచారం సందర్భంగా ఒరిస్సా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ ను తీవ్ర పదజాలంతో దూషించడం ప్రారంభించారు. జూన్ నాలగవ తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడడంతో నవీన్ పట్నాయక్ ప్రభుత్వానికి కాలం చెల్లుతుందని అంటున్నారు. సాధారణంగా తమ మీద వచ్చే విమర్శలకు స్పందించే అలవాటు లేని నవీన్ పట్నాయక్ సైతం మోదీకి సరిసమానంగా బీజేపీ మీద విమర్శలు గుప్పిస్తున్నారు. ఒరిస్సా ముఖ్యమంత్రికి, ప్రధానమంత్రికి మధ్య మాటలయుద్ధం జోరుగా సాగుతోంది. ప్రత్యర్థుల మీద ఆరోపణలు చేయడంలో దిట్ట అయిన మోదీ తన విమర్శలకు మరింత పదును పెడ్తున్నారు. 1998 నుంచి 2009 దాకా ఒరిస్సాలో బిజూ జనతా దళ్, బీజేపీ భాగస్వామ్య పక్షాలుగా ప్రభుత్వంలో ఉమ్మడిగా పనిచేశాయి. కానీ 2009లో బిజూ జనతా దళ్ బీజేపీతో మైత్రికి స్వస్తి చెప్పారు. ఒకప్పుడు నవీన్ పట్నాయక్ తన మిత్రుడు అని చెప్పే మోదీకి ఇప్పుడు ఒరిస్సా ముఖ్యమంత్రి పొడకూడా గిట్టడం లేదు. కొత్త అవకాశాలకోసం పాత మిత్రులను వదిలేయడం మోదీ నైజం. ఒరిస్సాలో కూడా బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే ఆ రాష్ట్రాన్ని అభివృద్ధిచేసి చూపిస్తామని చెప్తున్నారు. బీజేపీతో పొత్తు లేకపోయినా నవీన్ పట్నాయక్ నాయకత్వంలోని బిజూ జనతాదళ్ పార్లమెంటులో మాత్రం బీజేపీకి అనుకూలంగానే వ్యవహరించింది. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన అనేక వివాదాస్పద బిల్లులకు బిజూ జనతా దళ్ మద్దతు ఇస్తూనే వచ్చింది. అయినా సోమవారం గంజాం జిల్లాలోని బరంపురంలో మోదీ ఎన్నికల సభల్లో బిజూ జనతాదళ్ పై తీవ్ర పదజాలంతో విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. ఒరిస్సా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సొంత జిల్లా గంజాం అని గుర్తుంచుకోవాలి. బరంపురం దక్షిణ ఒరిస్సా రాజకీయ నాడిని తెలియజేస్తుందంటారు. ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ నాలుగుననే బీజేపీ ప్రభుత్వం ఆఖరి రోజు అవుతుందని కూడా మోదీ అన్నారు.

బరంపురం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న బిజూ జనతా దళ్ అభ్యర్థి, బీజేపీ అభ్యర్థి కూడా పార్టీ ఫిరాయింపుదార్లే. బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రదీప్ పాణిగ్రాహి ఒకప్పుడు నవీన్ మంత్రివర్గ సభ్యుడు. అవినీతి ఆరోపణలు వచ్చినందువల్ల ఆయనను మంత్రివర్గం నుంచి తొలగించారు. ఆయన అవినీతిపరులకు ఆలవాలమైన బీజేపీలో చేరిపోయి ఇప్పుడు బరంపురం నియోజకవర్గం బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. బిజూ జనతా దళ్ అభ్యర్థిగా పోటీకి దిగిన భృగు బక్షిపాత్ర ఒకప్పుడు ఒరిస్సా బీజేపీ విభాగం అధ్యక్షుడు. బీజేపీ ఆయనకు టికెట్ ఇవ్వకపోవడంతో ఆయన బిజూ జనతా దళ్ లోకి దూకేశారు. ఆయన గతంలోనూ ఇదే నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. బరంపురం నియోజక వర్గం మొదటి నుంచీ రాజకీయ ప్రాధాన్యత కలిగిందే. 1996 లో మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు ఇక్కడి నుంచే పోటీ చేసి గెలిచారు. అందుకే ఈ ప్రాంతాన్ని దక్షిణ ఒరిస్సా రాజకీయాలకు కొలమానంగా భావిస్తారు. ఎన్నికల తరవాత బీజేపీ ఒరిస్సాలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పాటు చేస్తుందని మోదీ చాలా నమ్మకంగా ఉన్నారు. ఎన్నికల సమయంలో ఇలాంటి అతి విశ్వాసం రాజకీయ నాయకులలో కనిపించడంలో ఆశ్చర్యం లేదు. కానీ తాను ప్రత్యర్థులు అనుకునే వారి మీద దాడి చేసేటప్పుడు మోదీ ముందు వెనకలు ఆలోచించరు. మాన మర్యాదలను పట్టించుకోరు.

ఒరియా భాష వచ్చిన వారు, ఒరిస్సా సంస్కృతి తెలిసిన వారు ముఖ్యమంత్రి స్థానంలో ఉండాలి అని మోదీ కొత్త పితూరీ లేవదీశారు. నవీన్ పట్నాయక్ ఎక్కువ కాలం విదేశాల్లో ఉండడం వల్ల ఆయన ఒరియా ధారాళంగా మాట్లాడకపోవచ్చు. అంత మాత్రం చేత ఆయనకు ఒరిస్సా సంస్కృతి తెలియదనడం అన్యాయం. పట్నాయక్ కు ఒరిస్సా సంస్కృతి తెలియడానికి ఒరియా భాష తెలియాలన్న నిబంధన ఎక్కడా లేదు. పరిపాలించడానికి ఒరియా భాష రాకపోతే నష్టం ఏమీ లేదు. బ్రిటీష్ వారు మన దేశాన్ని స్వాధీనం చేసుకున్నప్పుడు ఈ దేశంలోగల ఏ భాషా జ్ఞానం సహాయంతో ఆ పని చేయగలిగారు. బ్రిటీష్ వారి వలసవాదాన్ని, సామ్రాజ్యవాద పోకడలను ఎంతైనా వ్యతిరేకించవచ్చు. కానీ భారతీయ సంస్కృతి పరిరక్షణలో బ్రిటీష్ వారి కృషి తక్కువేం కాదు. ఒరిస్సా గురించి తెలియక పోతే ఆ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకోలేక పోతే దశాబ్దాలుగా ఒరిస్సా ప్రజలు ఆయనకే పట్టం ఎందుకు కడ్తారు. మోదీ కొన్ని మాటలను సందర్భానుసారం మార్చి మాట్లాడుతుంటారు. "మీరు కాంగ్రెస్ కు 50 ఏళ్లు, బిజూ జనతాదళ్ కు 25 ఏళ్లు అధికారం ఇచ్చారు. ఇప్పుడు బీజేపీకి అయిదేళ్లు ఇవ్వండి చాలు" అంటున్నారు. 2014లో కేంద్రంలో అధికారంలోకి రావడానికి ముందు మోదీ సరిగా ఇదే వాదన చేశారు. దానికి రెట్టింపు అవకాశం దేశ ప్రజలు ఇచ్చారు. ఈ వాగ్దానం నెరవేరనందువల్లే ప్రజల్లో మోదీ మీద విశ్వాసం సన్నగిల్లుతోంది. మామూలుగా అయితే వివాదాల్లోకి దిగడం, మాటకు మాట బదులు ఇవ్వడం నవీన్ పట్నాయక్ స్వభావం కాదు. కానీ ఈసారి ఆయన గట్టిగానే సమాధానం ఇచ్చారు. ఆరోసారి ముఖ్యమంత్రిని కాగలనన్న విశ్వాసం ఆయన ఇచ్చే సమాధానాల్లో కనిపిస్తోంది. జూన్ తొమ్మిదిన ఆరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకరించడానికి సకల ఏర్పాట్లూ చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ఒరిస్సాలో అమలు చేయకపోవడమూ మోదీ దృష్టిలో నవీన్ పట్నాయక్ చేసిన నేరమే. ఆయుష్మాన్ యోజనకన్నా మెరుగైన ఆరోగ్య పథకాలు అంతకు ముందు నుంచి కొన్ని రాష్ట్రాలలో అమలు అవుతున్నాయి. అందువల్ల కొన్ని రాష్ట్రాలు కేంద్ర పథకాన్ని అమలు చేయలేదు. నవీన్ పట్నాయక్ తండ్రి బిజూ పట్నాయక్ మరణం తరవాత 1997లో బిజూ జనతా దళ్ ఏర్పడినప్పటినుంచి ఒరిస్సా మహిళలు బిజూ జనతాదళ్ కు మద్దతిస్తూనే ఉన్నారు. మహిళల మద్దతు బిజూకు మొదటి నుంచే ఉండేది. నవీన్ పట్నాయక్ పంచాయతీ సంస్థల్లో తమకు 50 శాతం రిజర్వేషన్లు కనిపించారన్న కృతజ్ఞత మహిళలకు ఉంది. మహిళలను ఆర్థికంగా సాధికారులను చేయడం కోసం 2001లోనే మిషన్ శక్తి ఏర్పాటు చేశారు. దీనికోసం పూర్తి స్థాయి ప్రభుత్వ విభాగాన్నే ఏర్పాటు చేశారు. మోదీకి ఒరిస్సాలో అధికారంతో తప్ప వాస్తవాలతో పనేం ఉంది?

పాపం మనోజ్ తివారీ

మనోజ్ తివారీ పేరు వినే ఉంటారు. 2016 నవంబర్ 30న ఆయనను ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడిని చేశారు. బిహార్ కు చెందిన తివారీ నటుడు, గాయకుడు, సంగీత దర్శకుడు. ఆయన అనేక భోజ్ పురీ సినిమాల్లో నటించారు. 2005 లో ఆయనను భోజ్ పురి సినిమా రంగంలో పెద్ద నటుడు అనుకునే వారు. అనేక మంది లాగే మనోజ్ తివారీ కూడా కళారంగం నుంచి రాజకీయ రంగంలోకి దూకారు. చాలా మంది రాజకీయ నాయకుల్లాగే ఆయన పార్టీలూ మారారు. 2009లో సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థిగా లోకసభకు యోగీ ఆదిత్యనాథ్ పై పోటీచేసి ఓడిపోయారు. 2014లో ఈశాన్య ఢిల్లీ నుంచి బీజేపీ అభర్థిగా పోటీచేసి గెలిచారు. ఇప్పుడు అదే నియోజకవర్గం నుంచి మరోసారి తన భవిష్యత్తు పరీక్షించుకుంటున్నారు. అయితే ఆయన కాంగ్రెస్ అభ్యర్థి కన్హయ కుమార్ నుంచి గట్టి పోటీనే ఎదుర్కోవలసి వచ్చింది. కళా కారుడిగా ఆయన ప్రసిద్ధుడు. భక్తి పాటలు, దేశభక్తి పాటలు, ప్రేమ గీతాలు మొదలైనవి కలిపి కనీసం 400 పాటలు పాడి ఉంటారు. భోజ్ పురి, హిందీలో కూడా పాడతారు. 75 భోజ్‌పురి సినిమాల్లో ఆయన హీరో వేషాలు కట్టారు. రెండు హిందీ సినిమాల్లో కూడా నటించారు. "జియా ఓ బిహార్ కె లాలా" అన్న ఆయన పాట బాగా ప్రచారంలోకి వచ్చింది. 2000నుంచి 2010 మధ్య ఆయన దశాబ్దపు సూపర్ స్టార్ అవార్డు కూడా అందుకున్నారు. భారత చలన చిత్ర పరిశ్రమ వందేళ్ల పండగ సందర్భంగా అవార్డులు అందుకున్న 42 మందిలో ఆయన కూడా ఉన్నారు. అమితాబ్ బచ్చన్, ఎ.ఆర్.రహమాన్‌తో సహా ఇతరులతో కలిసి వంద మంది ప్రముఖుల్లో ఇండియా టుడే పత్రిక మనోజ్ తివారీని కూడా చేర్చింది. అమితాబ్ బచ్చన్, సల్మాన్ ఖాన్, అమీర్ ఖాన్, అజయ్ దేవగణ్, మిథున్ చక్రవర్తి, జాకీ ష్రాఫ్ లాంటి వారితో కలిసి నటించిన ఘనత కూడా ఆయనకు ఉంది. బిగ్‌బాస్ 4, వెల్‌కం, బాజీ మెహమాన్ నవాజీకి, సావధాన్ ఇండియా, యు.పి. ఫైట్స్ బ్యాంక్ లాంటి టీవీ కార్యక్రమాల్లో ప్రధాన పాత్ర పోషించారు. చక్ దే బచ్చే, భారత్ కిషాన్, సుర్ సంగ్రాం, సురోం కా సంగ్రాం, నెహ్లే పె దెహ్లే, ఫోక్ జల్వా లాంటి కార్యక్రమాలకు మనోజ్ తివారీ ప్రయోక్త గా వ్యవహరించారు. అమితాబ్ బచ్చన్, మరో 20 మంది ప్రసిద్ధ గాయకులతో కలిసి శ్రీ హనుమాన్ చాలీసా పాడారు. మన దేశంలోనే ఆయన రంగస్థలం మీద ఇచ్చిన ప్రదర్శనలు 1500కు పై మాటే. ఈ మధ్య సురినాం, మారిషస్, థాయ్ లాండ్, ఓమన్, నెదర్ లాండ్, హాలండ్ లో ప్రదర్శనలిచ్చారు. నెదర్లాండ్ లో మనోజ్ తివారీ బొమ్మతో తపాలా బిళ్ల కూడా విడుదలైంది. ఆయన పాట కచేరీల్లో సాంప్రదాయక భోజ్‌పురి జానపద పాటలను ఆధునిక బాణీలతో మిళితంచేసి పాడడం కనిపిస్తుంది. భోజ్‌పురి భాషలోని మాధుర్యాన్ని ప్రపంచమంతటా చాటాలన్నది ఆయన ప్రయత్నం. సినిమా రంగంలో ప్రవేశించక ముందు పదేళ్లు గాయకుడిగా ఉన్నారు. 2004లో ఆయన నటించిన "ససుర బడా పైసే వాలా" సినిమా వేల కోట్లు సంపా దించింది. బిహార్-జార్ఖండ్ మోషన్ పిక్చర్స్ అసోసియేషన్ ఈ సినిమా భోజ్‌పురి సినిమాను ఒక పెద్ద మలుపు తిప్పింది అంటారు. తివారీ ఇప్పటికీ సంగీత అల్బంలు విడుదల చేస్తూనే ఉంటారు. తివారీ వివాదాలు రేపడంలో కూడా దిట్టే. శివసేన మీద ఆయన పరుష వ్యాఖ్యలు చేసినందుకు 2009 నవంబర్ లో ముంబై లోని ఆయన ఇంటిపై దాడి జరిగింది. 2011 జూన్ 4న రాం లీలా మైదానంలో రాం దేవ్ బాబా నిరాహార దీక్షను సమర్థించిన ప్రముఖుల్లో మనోజ్ తివారీ కూడా ఉన్నారు. అక్కడ అనేక దేశభక్తి గీతాలు పాడారు. ఈ నిరసనల్లో పాల్గొనడానికి నెలరోజుల పాటు ఆయన సినిమాల్లో నటించడం మానేశారు. ఇదంతా వింటే బీజేపీ ఢిల్లీ విభాగం అధ్యక్షుడు మనోజ్ తివారీ ఎంత గొప్పవాడో అనిపిస్తుంది కదూ. కానీ నిరంకుశ మోదీ, అమిత్ షా ద్వయం నాయకత్వంలోని బీజేపీలో మనోజ్ తివారీ లాంటి వారి పప్పులు ఉడకవు. ఢిల్లీలో తన అస్తిత్వాన్ని చాటుకోవడానికి చాలా కష్ట పడ్తున్నారు. బీజేపీ అంతరంగిక రాజకీయాల్లో అదీ మోదీ హయాంలో ఆయనకు ఉన్న గౌరవ మర్యాదలు ఏ పాటివి అని ఆలోచిస్తే నిరాశే మిగులుతుంది. ఢిల్లీలో ఇటీవల బీజేపీ జాతీయ మండలి సమావేశం జరిగింది. అక్కడ మనోజ్ తివారీని మోదీ, అమిత్ షా పిపీలికంగా కూడా భావించలేదు. ఒక బల్లమీద కూర్చుని మోదీ, బీజేపీ అధ్యక్షుడు జె.పి.నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ భోజనం చేస్తున్నారు. మనోజ్ తివారీ మాత్రం కాస్త దూరంలో దీనంగా నిలబడే ఉన్నారు. బీజేపీ అగ్ర నాయకులు ఆయనకు కనీసం కూర్చొమ్మని కూడా అనలేదు. ఎవరో కదలకుండా నిలబడు అన్నట్టుగా అలాగే నిలబడి ఉన్నారు. తనను భోజనానికి పిలవలేదని చిన్నబుచ్చుకుని ముఖం దాటవేయడానికి కూడా ప్రయత్నించారు. బీజేపీలోనే ఆయన ప్రత్యర్థులు ఎవరో ఈ దృశ్యాన్ని వీడియో తీశారు. అది బాగా ప్రచారంలోకి వచ్చింది. ఒక పార్లమెంటు సభ్యుడిని, ఢిల్లీ బీజేపీ విభాగం అధ్యక్షుడిని మోదీ, అమిత్ షా ఇంతగా అవమానించడం మనోజ్ తివారీ శత్రువులు కూడా సహించలేరు. ఎన్నికల ప్రచారం దగ్గరకు వచ్చేటప్పటికి బీజేపీ నాయకత్వం ఆయనను బాగానే వినియోగించుకుంటుంది. ఆయన కూడా ఎలాంటి లోటుచేయకుండా తన ఆటలు, పాటలతో అలరిస్తుంటారు. తివారీ ఎంత గొప్ప నాయకుడైనా మోదీ పంక్తిన కూర్చుని భోంచేసే అవకాశం మాత్రం రాలేదు. అయినా తివారీ పట్టు వదలని విక్రమార్కుడు అయినందువల్ల ఈ సారి మళ్లీ ఈశాన్య ఢిల్లి నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీచేసే అవకాశం ఇచ్చారు. ఆయన కాంగ్రెస్ అభ్యర్థి కన్హయకుమార్‌ను ఎదుర్కోవడం మాత్రం కష్టమే. ఏమైతేనేం సచిన్ తెండుల్కర్‌కు, మహేంద్ర సింగ్ ధోనీకి గుళ్లు కట్టించాలనుకుంటున్నారు. మోదీ లాంటి వారి వ్యక్తి ఆరాధనా బృందంలో చేరినా ఆ ఆరాధనా తత్వం వీడకపోవడం మనోజ్ తివారీకి రక్తంలో ఇంకిన లక్షణం కాబోలు.

అనన్య వర్మ

ఒకే ఒక్కడు

ముస్లింల స్థితిపై సచార్ కమిషన్ ఏం చెబుతోంది?

డా. సోమ మర్ల

ప్రస్తుత ఎన్నికల సీజన్‌లో ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ముస్లింలను సంతృప్తి పరుస్తోందని, ముస్లింలకు వనరులను తిరిగి కేటాయిస్తానని అనధికారికంగా వాగ్దానం చేస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆరోపిస్తున్నారు. బీజేపీ అస్తిత్వం ఎన్నికల విజయాలు, మతపరమైన విభజనలు, ముస్లింలపై మెజారిటీ హిందువులలో ద్వేషాన్ని పెంచడంపై మాత్రమే ఆధారపడి ఉన్నాయి. హిందూ మహిళల మంగళసూత్రాలు, బంగారాన్ని జప్తుచేసి ముస్లింలకు పంచిపెడతారని మోదీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేప్రమాదంఉందని, దళితులు, ఓబీసీలకు ఇచ్చిన హామీలను, రిజర్వేషన్‌లు రద్దుచేసి ముస్లింలకు ఇస్తారని ఆరోపిస్తూ ప్రధాని స్థాయిని దిగజార్చారు. ఈ నేపథ్యంలో దేశంలోని ముస్లింల సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ స్థితిగతులను పరిశీలించడం అవసరం. దేశంలో నెలకొన్న నిరుద్యోగం, విద్య, ఆరోగ్యం, పెరుగుతున్న అసమానతలు వంటి ప్రధాన సమస్యలను పరిష్కరించే బదులు, పేదలను విభజించి, ముస్లింలు, ముస్లిమేతరుల మధ్య శత్రుత్వాలను రెచ్చగొట్టేలా బీజేపీ దారి మళ్లిస్తోంది. దేశ వనరులలో ఎక్కువభాగం ప్రభుత్వ పరిశ్రమలు, ఆసుపత్రులు, గనులు, అడవులు, ఓడరేవులు, విమానాశ్రయాలను కొంతమంది ఆశ్రిత పెట్టుబడీదారులకు ఉదారంగా బహుమతిగా ఇవ్వడం హేయకరం.

2005లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం సమాజంలో ముస్లింల స్థితిగతులను నివేదించేందుకు గౌరవనీయమైన జస్టిస్ సచార్ అధ్యక్షతన ఏడుగురు సభ్యుల కమిటీని నియమించింది. ముస్లింల ప్రస్తుత సామాజిక, ఆర్థిక, విద్య స్థితిగతులపై సమాచారాన్ని అందించాలని, వీరి పరిస్థితులను సరిదిద్దడానికి పరిష్కార చర్యలను సూచించాలని కమిటీని కోరింది. కమిటీ 403 పేజీల నివేదికను నవంబర్30, 2006న లోక్‌సభకు సమర్పించింది. ఈ నివేదిక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివిధ వనరుల నుండి పొందిన గణాంకాల ఆధారంగా తయారు చేయడమైంది. భారతదేశంలోని ముస్లింలకు సంబంధించిన ఆసక్తికరమైన గణాంకాలను కమిటీ మొదటిసారిగా వెల్లడించింది. దేశంలో 200 మిలియన్ల ముస్లింలు ఉన్నారు. జనాభాలో 14.42 శాతం ఉన్నారు. ముస్లింలు మొత్తం జనాభాలో ఆరవవంతు కంటే ఎక్కువగా ఉండగా, కేవలం 12 శాతం మంది మాత్రమే పాఠశాలల్లో పేర్లు నమోదు చేసుకున్నారు. ఉన్నత విద్యా సంస్థల్లో కేవలం 10.7 శాతం మంది

మాత్రమే ఉన్నారు. ఆల్ ఇండియా సర్వే ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఏఐఎస్‌హెచ్‌ఈ) జిల్లాల వారీగా చేసిన సర్వే ప్రకారం, 2020-21 ముస్లింల దుర్భరమైన చిత్రాన్ని ప్రదర్శిస్తుంది. అయితే ఉన్నత విద్యా సంస్థల్లో ఎస్‌సీ,ఎస్‌టీ, ఓబీసీల నమోదు 2019లో వరుసగా 4.2 శాతం, 11.9 శాతం, 4శాతం మెరుగుపడింది. 1920లో ముస్లిం సమాజ నమోదు 8శాతానికి తగ్గింది. ఆందోళనకరంగా అసోం, జమ్ము-కశ్మీర్, బిహార్ వంటి రాష్ట్రాల విద్యా సంస్థల్లో, ముఖ్యంగా పాఠశాల స్థాయిలో డ్రాపౌట్ రేట్లు దాదాపు 8 శాతం పెరిగాయి. 43శాతం ముస్లింలు ఉన్నత విద్యాసంస్థల్లో నమోదు చేసుకున్న ఏకైక రాష్ట్రం కేరళ మాత్రమే. మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ముస్లిం విద్యార్థులకు మౌలానా ఆజాద్ ఫెలోషిప్‌లను రద్దుచేసిన ఐదునెలల తర్వాత ఏఐఎస్‌హెచ్‌ఈ సర్వే ఫలితాలు వెల్లడయ్యాయి, అసెంబ్లీ ఎన్నికలకు ముందు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లను ఉపసంహరించుకుంది. అదేవిధంగా, పట్టణ ముస్లింలలో దాదాపు 15.6శాతం మంది సాధారణ వేతన ఉద్యోగాలలో పనిచేస్తున్నారు (2019-20లో 23.3శాతం ముస్లింయేతరులు). 2009-2020 మధ్య సాధారణ వేతనాలు పొందే ప్రభుత్వరంగ ఉద్యోగులలో ముస్లింల నిష్పత్తి 6.75 నుండి 6.87 శాతం ఉంది. ఆక్స్‌ఫామ్ 2022 ప్రకారం, గ్రామీణ ముస్లిం నిరుద్యోగం 31.4శాతం కాగా పట్టణ ప్రాంతాల్లో రెగ్యులర్ జీతం పొందే ముస్లిమేతరులు నెలకు సగటున రూ.20,346 సంపాదిస్తే, వారి ముస్లిం కౌంటర్ పార్ట్‌లు 13,672 రూపాయలు సంపాదిస్తాయి. ఇతర వర్గాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లోని ముస్లింలలో ఎక్కువమంది స్వయం ఉపాధిలో నిమగ్నమై ఉన్నారు. స్వయం ఉపాధి పొందిన ముస్లింలు సగటున రూ.11,421, ఇతర ముస్లిమేతర సంఘాలు నెలకు రూ.15,878 సంపాదిస్తున్నారు. ఈ సర్వేలు భారతదేశంలోని ముస్లింల దుస్థితిపై దిగ్భ్రాంతికరమైన గణాంకాలను వెల్లడించినప్పటికీ సచార్ కమిటీ నివేదిక, సిఫార్సులు దేశంలోని రాజకీయ, సామాజిక, మేధో వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. కానీ పరిస్థితి మారలేదు. రాజకీయ పార్టీలు తమ ఎన్నికల ప్రణాళికలో ముస్లింల దీన స్థితిని విస్మరించాయి. గత శతాబ్దం ప్రారంభంలో హిందూ మహాసభ దాని నాయకులు హిందూ జాతీయవాదాన్ని ప్రచారం చేయడం, హిందువులు-ముస్లింల మధ్య శత్రుత్వాన్ని సృష్టించడం ప్రారంభించారు. ఇతర లౌకిక జాతీయపార్టీల మాదిరిగా కాకుండా హిందూ మహాసభ, దాని తరువాత అవతారమైన ఆర్‌ఎస్‌ఎస్ హిందువులు, ముస్లింలకు రెండు ప్రత్యేక దేశాల ఆలోచనను లేవనెత్తాయి. తద్వారా ఐక్య హిందూస్థాన్‌ను విభజించారు. స్వాతంత్ర్య ఉద్యమాన్ని అణిచివేసేందుకు వలసవాద బ్రిటన్‌కు సూచించిన 'డివైడ్ అండ్ రూల్' (విభజించి పాలించు) విధానానికి ఇది ఖచ్చితంగా మద్దతు ఇచ్చింది. హిందూ మహాసభ, తనను తాను ముస్లిం లీగ్‌కు ప్రధాన ప్రత్యర్థిగా అభివర్ణించుకున్నప్పటికీ, ఐక్య భారతదేశాన్ని విభజించడానికి జిన్నాకు మద్దతు ఇచ్చింది. 2014లో మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి బీజేపీ హిందూ జాతీయవాద అజెండాను అనుసరించడం ప్రారంభించింది. 2019లో మోదీ తిరిగి ఎన్నికైన తర్వాత, ప్రభుత్వం వివాదాస్పద రాజ్య విధానాలను అమలుచేయడం ప్రారంభించింది. హక్కులు, మత స్వేచ్ఛ, లక్షలాది ముస్లింల హక్కులను విస్మరించింది. దేశం. వివాదాస్పద పౌరసత్వ చట్టం ప్రవేశపెట్టడం ముస్లిం వ్యతిరేక విధానాలకు స్పష్టమైన ఉదాహరణ.

మన రాజ్యాంగం సామాజిక సమానత్వం, లౌకికవాదం, మత స్వేచ్ఛ, వివక్ష రహిత సమతా సూత్రాలను పొందుపరిచింది. ఆర్థిక స్వేచ్ఛను సాధించడంలో మతపరమైన వివక్షకు దూరంగా పౌరులందరికీ సమాన అవకాశాలు కల్పించాలని రాజ్యాంగం నిర్దేశిస్తుంది. అందువల్ల ముస్లింలు, హిందువులలో పేదలను విభజించి గౌరవప్రదమైన జీవితాన్ని పొందకుండా వారిని దూరంగా ఉంచడానికి హిందూ జాతీయవాదుల అక్రమ ఆకృతులను తిప్పికొట్టాల్సిన సమయం ఆసన్నమైంది

కశ్మీర్‌లో 1865లో మొదటి కార్మిక ర్యాలీ

ఇఫ్తికార్ గిలానీ

ప్రపంచమంతటా మే 1వ తేదీన కార్మికులు, ప్రజలు మేడే ని జరుపుకుంటారు. 1886లో చికాగో నగరంలోని హే మార్కెట్ స్క్వేర్‌లో కార్మికులు సమ్మె చేసి మేడే జరుపుకున్నారు. అయిత చికాగో నగరంలో మేడే జరగడానికి ముందుగానే సంఘటిత కార్మిక, ట్రేడ్‌యూనియన్ ఉద్యమం శ్రీనగర్‌లో జరిగింది. శ్రీనగర్ జమ్ము కశ్మీర్ వేసవికాలపు రాజధాని. హే మార్కెట్‌లో హింసాకాండ జరిగిన అనంతరం అనేక దేశాలలో కార్మికులు నిరసన ప్రదర్శనలు జరిపారు. ఇది జరగడానికి ముందు దాదాపు 21సంవత్సరాల క్రితమే 1865, ఏప్రిల్ 29న శ్రీనగర్ వీధుల్లో నేత పనివారు శాలువాలు నేతనేసే కార్మికులు, యజమానులు నిరసన ప్రదర్శన చేశారు.



ప్రభుత్వం విధిస్తున్న అత్యధిక పన్నులకు వ్యతిరేకంగా ఈ ప్రదర్శన చేశారు. డోగ్రాపాలనా యంత్రాంగం ఆదేశంమేరకు పోలీసులు జరిపిన దమనకాండలో 28మంది కార్మికులు మృతిచెందారు. వందలాదిమంది గాయపడ్డారు. అనేక శతాబ్దాలుగా కాశ్మీర్‌లో శాలువాలు ఉత్పత్తిచేయడం తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా శాలువాలు, మెత్తగాఉండే రగ్గులు ప్రజలుకొని కప్పుకునేందుకు ఉపయోగిస్తారు. ప్రజలను ఆశ్చర్యానికి లోనుచేసే ఈ శాలువాలు, రగ్గులకు చివరికి నెపోలియన్ బోనోపార్టీ నుంచి ప్రశంసలు పొందాయి. నెపోలియన్ సతీమణి జోసిఫిన్ ఈ శాలువాలు, రగ్గుల పట్లఎంతో మక్కువ చూపించేవారు. దాదాపు 60శాలువాలు, రగ్గులను ఆమె కొనుగోలుచేసి తన వద్ద ఉంచుకునేవారు. నెపోలియన్ సైతం ఈజిప్టులో కొనుగోలు చేశారు. కశ్మీర్ పశ్మినా రకం శాలువాలు యూరప్ అంతటా అత్యధిక ఫ్యాషన్‌గల శాలువాలుగా పరిగణించేవారు. కశ్మీర్‌లో కూడా ఈ శాలువాలను ఎక్కువగా ఆదరించేవారు. అత్యంత మెత్తగాఉండే ఉన్నిని తీసుకుని శాలువాలను, రగ్గులను తయారు చేసేవారు. ఇది ఇళ్లల్లో ఉండడం ఒక హోదాచిహ్నంగా చెప్పుకునేవారు. హే మార్కెట్‌లో జరిగిన ఘటనకు 21 సంవత్సరాలకు ముందే నేతపని చేసే యజమానులు, కార్మికులు అలాగే శాలువాలను నేసే పనివారుకలిపి నిరసన ప్రదర్శన జరపడం ఒక ప్రత్యేకత. ప్రభుత్వంవిధించే అధిక పన్నులను నిరసిస్తూ ఈ ప్రదర్శన జరిగింది. మొఘల్ చక్రవర్తులు సైతం పష్మినా శాలువాలపై ఎంతో మక్కువ చూపించేవారు. వీటిని విదేశీ అతిథులకు బహుమతిగా అందించేవారు. ఐరోపా అంతటా ఈ శాలువాలు, రగ్గులు ఎక్కువ ఆదరణపొందాయి.

మోదీ అభివృద్ధి బండారం

ఎం కోటేశ్వరరావు

చరిత్రలో నరేంద్రమోదీ పాలనలో జరిగినంత అభివృద్ధి మరే ప్రధాని, పార్టీ పాలనలోనూ జరగలేదంటూ సామాజిక మాధ్యమంలో పోస్టులు వెల్లువెత్తుతున్నాయి. ఎక్కడ చూసినా వార్తల కంటే గ్యారంటీ అంటూ దర్శనమిస్తున్నారు. ఎన్నికల బాండ్ల రూపంలో పోగేసుకున్న సొమ్మొ మజాకా ! ప్రచారాన్ని గుడ్డిగా నమ్మటం లేదా నమ్మకపోవటం తెలిసిందే. ఏం జరుగుతోంది, వాస్తవాలేమిటి ఒకదాన్ని నిర్ధారించు కొనే లోపల వంద వచ్చిపడుతున్నకాలమిది. దేశంలో కొత్త కంపెనీల ఏర్పాటు, పాతవాటి మూత తదితర అంశాల గురించి ప్రతినెల కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ(ఎంసిఏ) ఒక నివేదిక విడుదల చేస్తుంది. 2024 మార్చి నెల నివేదిక ప్రకారం, దేశంలో 26,63,016 కంపెనీలు నమోదు కాగా వాటిలో 16,91,495 కంపెనీలు (64శాతం) పని చేస్తున్నాయి. మూతపడినవి 9,31,644 (34.98శాతం) ఉన్నాయి. మిగిలినవి ఇతర ప్రక్రియల్లో ఉన్నాయి. 2014 ఏప్రిల్ 28వ తేదీ ఎకనమిక్ టైమ్స్ వార్త ప్రకారం, 2014 మార్చి ఆఖరు నాటికి 13,94,819 కంపెనీలుండగా వాటిలో 9,52,433 (68శాతం) పని చేశాయి. 2015 మార్చి నెలాఖరు నాటికి కేంద్ర ప్రభుత్వ నివేదిక ప్రకారం 14,59,278కి గాను పని చేస్తున్నవి 10,22,011 (70శాతం)గా ఉన్నాయి. నరేంద్రమోదీ పాలనలో తొలి ఐదు సంవత్సరాల్లోచూస్తే మొత్తం కంపెనీలు 18,73,044 కాగా, పని చేస్తున్నవి 11,56,374 (61.73శాతం) ఉన్నాయి. 2012-13, 2013-14 సంవత్సరాలలో ఇప్పటితో పోల్చితే దిగజారుడు చాలా ఎక్కువగా ఉందని 2020జనవరి 25న నాటి ఇంటర్వ్యూలో నీతి అయోగ్ మాజీ ఉపాధ్యక్షుడు అరవింద్ పనగారియా పేర్కొన్నారు. దీని ప్రకారం, యుపిఏ పదేండ్ల పాలన చివరి రెండు సంవత్సరాలు దిగజారుడు ఎక్కువగా ఉన్నపుడు 68శాతం కంపెనీలు పని చేయగా, తన పాలనలో అస్తవ్యస్థతను సరిదిద్ది గాడిలో పెట్టానని చెప్పుకున్న మోదీ పదవ ఏడాది పాలనలో 63.5శాతానికి తగ్గాయి. 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 1,85,312 కంపెనీలు నమోదు కాగా, వాటి మూలధనం రు.30,927 కోట్లుగా ఉంది. అదే యూపీఏ పాలన చివరి సంవత్స రంలో 98,473 కంపెనీలు నమోదు కాగా, వాటి మూల ధనం 39వేల కోట్ల రూపాయలు.

పదేండ్ల పాలన అంతకు ముందు పది సంవత్సరాల స్థితిని చూస్తే మోదీ ఏలుబడిలో దిగజారినట్లా వెలిగిపోతున్నట్లా ? కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ వ్యవహారాల శాఖ ప్రతినెలా విడుదల చేస్తున్న బులెటెన్‌లో ఏ రాష్ట్రంలో ఎన్ని సంస్థలు నమోదవుతున్నాయన్నది దానిలో ఉంటుంది. మధ్య, చిన్న, సన్నకారు పరిశ్రమలు (ఎంఎస్ఎంఇ)ల వివరాలు అందులో ఉండవు. కంపెనీల చట్టం కింద నమోదైనవే ఉంటాయి. కేంద్ర ప్రభుత్వ అధికారిక సమాచారం మేరకు కొన్ని రాష్ట్రాల తీరు తెన్నులను చూద్దాం. మూడు సంవత్సరాలలో మార్చి 31వరకు ఉన్న కంపెనీల పరిస్థితి మొత్తం అంటే కంపెనీల చట్టం కింద నమోదైనవి. మన చట్టాలలో కంపెనీల మూత గురించి చాలా గందరగోళం ఉంది. అందువలన పని చేస్తున్న వాటినే పరిగణనలోకి తీసుకుంటే మిగిలినవాటిలో మూతపడినవి, పని చేయనివి తదితరాలు ఉన్నాయి.

దేశంలో 2014-15 నాటికి ఉన్న కంపెనీలలో పారిశ్రామిక రంగంలో 21, వ్యవసాయ రంగంలో 3శాతం, సేవారంగంలో 76శాతం ఉన్నాయి. సేవారంగంలో ఐటి, వాణిజ్యం, గనులు, విద్యుత్ ఉత్పత్తి వంటివి ఉన్నాయి. కాగా పదేండ్ల తరువాత చూస్తే గతేడాది నమోదైన వాటిలో 71శాతం సేవారంగం, 23 శాతం పరిశ్రమలు, 6శాతం వ్యవసాయరంగంలో ఉన్నాయి. ఈ కారణంగానే మన ఎగుమతుల్లో సేవారంగం తప్ప పారిశ్రామిక వస్తువులు పెరుగుదల లేదు. జిడిపిలో ఈ రంగం వాటా గిడసబారిపోయింది. గతేడాది నమోదైన కంపెనీలను చూస్తే, 17.6శాతంతో మహారాష్ట్ర అగ్రస్థానంలో ఉంది. పదేండ్ల క్రితం కూడా అదే స్థానంలో ఉంది. తొలిసారి ప్రధాని అయినపుడు నరేంద్రమోదీ విదేశాలు, విమానాల్లోనే ఎక్కువ కాలం గడిపారు. ఎందుకిలా చేస్తున్నారంటే అంతకు ముందు కాంగ్రెస్ పాలనా కాలంలో విదేశాల్లో పోయిన పరువు పునరుద్ధరణతో పాటు భారీ మొత్తంలో విదేశీ నిధులు తెచ్చి చైనాతో పోటీ పడి మరీ ఎగుమతులు చేసేందుకు అని చెప్పారు. 2015 మార్చి నాటికి దేశంలో 3,314 విదేశీ కంపెనీలు ఉండగా, మోదీ తొలి ఏడాదిలో కొత్తగా నమోదైనవి 157 ఉన్నాయి. 2024లో అవి 5,164కు పెరగ్గా, అందులో పని చేస్తున్నవి 3,288 (64శాతం) మాత్రమే. 2023 ఆగస్టు చివరి నాటికి చైనా ప్రభుత్వం వెల్లడించిన సమాచారం ప్రకారం, అక్కడ నమోదైన విదేశీ కంపెనీల సంఖ్య 11లక్షల 50వేలుకాగా, వాటిలో ఉన్న విదేశీ పెట్టుబడుల మొత్తం 1,950 బిలియన్ డాలర్లు. కార్పొరేట్ వ్యవహారాల మంత్రి రావు ఇంద్రజిత్ సింగ్ 2021 నవంబరు 29న పార్లమెంటుకు వెల్లడించిన సమాచారం ప్రకారం, 2016 ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి సమాచారం వెల్లడించేనాటికి దేశంలో 7,17,059 కొత్త కంపెనీలు నమోదు కాగా, 5,00,506 కంపెనీలు మూత పడ్డాయి. దీనికి పెద్ద నోట్ల రద్దు, కరోనా కారణమని చెప్పారు. 2017-18లో 2,36,262 మరుసటి ఏడాది 1,43,233 కంపెనీలు మూత పడ్డాయి. దీనికి పెద్ద నోట్ల రద్దు, ఇతర కారణాలు తప్ప కరోనా కాదు. ఈ సంవత్సరాల్లో నమోదైన వాటికంటే మూతపడినవే ఎక్కువ.

నిరుద్యోగం, ధరలపై స్పందించరే

మోదీకి ప్రియాంక గాంధీ ప్రశ్న

రాయ్‌బరేలీ: ప్రధాని నరేంద్ర మోదీ చౌకబారు ప్రకటనలపై కాకుండా ప్రజలను పట్టిపీడిస్తున్న సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ సవాల్ విసిరారు. దేశంలో తూర్పు ప్రాంత ప్రజలు చైనీయులుగా, దక్షిణాది వారు ఆఫ్రికన్లుగా కనిపిస్తారని ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అధ్యక్షుడు సామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలను మీడియా ప్రస్తావించగా ప్రియాంక గాంధీ స్పందిస్తూ మోదీ వ్యవహార శైలిని తప్పుపట్టారు. మోదీ ఇలాంటి పనికిమాలిన అంశాలపై విరుచుకుపడే బదులు నిరుద్యోగం, ధరల మంట, మహిళలపై వేధింపులు వంటి అంశాలను తలకెత్తుకోవాలన్నారు. అంబానీ-అదానీపై విమర్శలను రాహుల్‌గాంధీ నిలిపివేశారని మోదీ చేసిన వ్యాఖ్యలపై రాయ్‌బరేలిలో జరిగిన ర్యాలీలో ప్రియాంక గాంధీ స్పందించారు. కొద్ది రోజులుగా మోదీ చాలా వివరణలు ఇస్తున్నారని అన్నారు. మోదీ తన సోదరుడిని షెహజాద అని పిలుస్తున్నారని, కానీ అతడు షెహన్‌షా అని ప్రియాంక పేర్కొన్నారు. దేశ సంపదను ప్రధాని కొందరు బిలియనీర్లకు కట్టబెట్టడం దేశమంతా చూస్తున్న క్రమంలో ప్రధాని వివరణలు ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొందని ప్రియాంక గాంధీ ఆరోపించారు. రాహుల్ గాంధీపై బీజేపీ యంత్రాంగం మొత్తం అసత్య ప్రచారంలో నిమగ్నమైందని ప్రియాంక గాంధీ వాద్రా ఆరోపించారు. బీజేపీ మతం, కులం, గుడి-మసీదు గురించి మాట్లాడుతుందని, ప్రజలకు సంబంధించిన వాస్తవ సమస్యల గురించి మాట్లాడదని ఆమె అన్నారు. 'ఇందిరాజీ (ఇందిరా గాంధీ) విధానం తమకు నచ్చక ఆమెను కూడా ఓడించారు. ఇందిరకు కోపం రాలేదు కానీ ఆత్మపరిశీలన చేసుకున్నారు. మీరు ఆమెను మళ్లీ ఎన్నుకున్నారు. రాయ్‌బరేలీ ప్రజలు నాయకులను అర్థం చేసుకోవడం వారి ప్రత్యేకత' అని తెలిపారు. నియోజకవర్గంలోని తుల్వాసాలో జరిగిన వీధి సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మార్చాలని బీజేపీ కోరుకుంటోందని, అయితే ఎన్నికల్లో తాము నష్టపోవాల్సి వస్తుందని గ్రహించినప్పుడు అలాంటి ప్రణాళికలు తమ వద్ద లేవని ప్రధాని అంటున్నారని విమర్శించారు.

రాయ్‌బరేలీలో కొత్త శకం ఆరంభం

కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కోసం రాయ్‌బరేలీ మరోసారి సిద్ధమవుతుందని ప్రియాంక గాంధీ స్పష్టం చేశారు. ఈ నియోజకవర్గంతో పార్టీకి వందేళ్ల అనుబంధం ఉందని తెలిపారు. కొత్త నాయకత్వంతో రాయబరేలీలోని ప్రజలు కొత్త శకంలోకి ప్రవేశించబోతున్నారని ఆమె పేర్కొన్నారు. అందుకోసం రాయబరేలీ ప్రజలతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉత్సాహంతో ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఈ ఎన్నికల్లో రాయ్‌బరేలీ నుంచి రాహుల్ గాంధీ ఎన్నికల బరిలో నిలిచారు. ఆయన ప్రత్యర్థిగా యూపీ మంత్రి దినేశ్ ప్రతాప్ సింగ్‌ను బీజేపీ బరిలో నిలిపింది. 2019లో రాయ్‌బరేలీ నుంచి సోనియాగాంధీ విజయం సాధించారు. ప్రస్తుతం ఆమె రాజస్థాన్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. దీంతో రాహుల్ ఈ నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో దిగారు.

మోదీ కుర్చీ వణుకుతోంది: ఖర్గే

న్యూఢిల్లీ: మూడు దశల ఎన్నికల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ తన స్వంత స్నేహితులపై దాడి చేయడం ప్రారంభించినందున ఆయన కుర్చీ 'వణుకుతోంది' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బుధవారం ఆరోపించారు. ఇది ఫలితాల 'నిజమైన ధోరణి'ని చూపుతుందని నొక్కి చెప్పారు. 'కాలం మారుతోంది. స్నేహితులు ఇక స్నేహితులు కాదు...! మూడు దశల ఎన్నికలు పూర్తయిన తర్వాత ఈరోజు ప్రధాని తన సొంత మిత్రులపై దాడికి దిగారు. మోదీజీ కుర్చీ వణుకుతున్నట్లు స్పష్టమవుతోంది. ఇది ఫలితాలకు సంబంధించి నిజమైన ధోరణి' అని ఖర్గే హిందీలో ఎక్స్‌లో పోస్ట్ చేశారు. తెలంగాణలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోదీ... ఐదేళ్లుగా అంబానీ-అదానీ అంశాన్ని లేవనెత్తడం కాంగ్రెస్ పార్టీ ఎందుకు ఆపేసిందో ప్రజలకు వివరించాలని, 'ఒప్పందం' కుదిరిందా అని వ్యాఖ్యానించిన తర్వాత కాంగ్రెస్ ఈ ఆరోపణలు చేసింది.

జైలు నుంచే కేజ్రీవాల్ ఎన్నికల వ్యూహాలు



న్యూఢిల్లీ: పార్టీ స్థాపించి అతితక్కువ కాలంలోనే ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీలో అధికారంలోకి వచ్చింది. ఆ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ లిక్కర్ పాలసీలో అవకతవకలకు సంబంధించిన కేసులో తీహార్ జైల్లో ఉన్నారు. ఎన్నికలలో వినూత్నంగా ప్రచారం చేసి... విజయం సాధించడంలో అరవింద్ కేజ్రీవాల్ ముందువరుసలో ఉంటారు. ఢిల్లీలో కేజ్రీవాల్ అధికారంలోకి రావడానికి ఆయన ప్రచార వ్యూహం ప్రధాన కారణం. ప్రజలందరినీ ఆకర్షించేలా ప్రచారం చేయడంలో ఆయన సిద్ధహస్తుడు. కేజ్రీవాల్ ప్రస్తుతం జైల్లో ఉండటంతో ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేకపోతున్నారు. దీంతో అరవింద్ కేజ్రీవాల్ భార్య సునీత కేజ్రీవాల్ ఆప్ తరపున ప్రచారం చేస్తున్నారు. మరోవైపు దేశప్రజలను ఆకర్షించేలా కేజ్రీవాల్ జైలు నుంచే వ్యూహం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. తాజాగా ఢిల్లీలో ఢిల్లీ, రాజస్థాన్ రాయల్స్ మధ్య జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో కేజ్రీవాల్ వ్యూహం బయటపడింది. ఐపీఎల్‌లో భాగంగా ఢిల్లీలోని ఫిరోజ్ షా కోట్లా స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య ఐపీఎల్ మ్యాచ్ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్ట్‌కు వ్యతిరేకంగా ఆప్ కార్యకర్తలు స్టేడియం ముందు నినాదాలు చేశారు. మ్యాచ్‌లో నినాదాలు చేసినందుకు కొంతమంది ఆమ్ ఆద్మీ పార్టీ మద్దతుదారులను ఢిల్లీ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. స్టేడియంలో గందరగోళం చేయడం ద్వారా ఇతర ప్రేక్షకులను ఇబ్బంది పెట్టినందుకుగాను ఆప్ కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆప్ తన అధికారిక ఎక్స్ ఖాతాలో కేజ్రీవాల్ అరెస్ట్‌కు వ్యతిరేకంగా ఐపీఎల్ మ్యాచ్‌లో నిరసన తెలిపిన వీడియోను పోస్ట్ చేసింది. అరవింద్ కేజ్రీవాల్‌కు మద్దతుగా భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేశారు. ఆప్ మద్దతుదారులు కటకటాల వెనుక కేజ్రీవాల్ ఉన్న ఫొటోతో పాటు 'జైల్ కా జవాబ్ వోట్ సే' అనే నినాదంతో కూడిన టీ-షర్టులు ధరించారు. ఆప్ విద్యార్థి విభాగం ఛత్ర యువ సంఘర్ష్ సమితి (సీవైఎస్ఎస్) ఈ నిరసన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

తడబడిన కాంగ్రెస్ అభ్యర్థి

అహ్మదాబాద్: ఎన్నికల ప్రచారం సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థిని తడబడింది. ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' కూటమికి బదులు 'ఇండియా ఎయిర్‌లైన్స్'కు ఓటు వేయాలని ప్రజలను కోరింది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. గుజరాత్‌లోని బనస్కాంత లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా జెనిబెన్ నాగాజీ ఠాకూర్ పోటీ చేశారు. అయితే ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆమె తడబడింది. ఈసారి భారతదేశం, గుజరాత్ ప్రజలు 'ఇండియా ఎయిర్‌లైన్స్'కు తమ ఆశీర్వాదం అందించడం ద్వారా కేంద్రంలో బలమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిని జెనిబెన్ ఇటీవల మాట్లాడిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీనిపై నెటిజన్లు భిన్న కామెంట్లు చేశారు.

అశ్లీల వీడియోలకు దర్శక, నిర్మాత కుమారస్వామే: డీకే శివకుమార్

బెంగళూరు: హసన్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ (జనతాదళ్ బహిష్కృత)కు సంబంధించిన అశ్లీల వీడియోల వ్యవహారంలో తనపై వచ్చిన ఆరోపణలను కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తోసిపుచ్చారు. ఆ దృశ్యాలు వైరల్ కావడం వెనక ఉన్నది ప్రజ్వల్ బాబాయ్, మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామే అని ఆరోపించారు. ఆయన బ్లాక్‌మెయిలింగ్ కింగ్ అని, ఈ మొత్తం స్టోరీకి దర్శక, నిర్మాత, ప్రధాన పాత్రధారి ఆయనే అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'ఈ పెన్‌డ్రైవ్ వ్యవహారం గురించి కుమారస్వామికి మొత్తం తెలుసు. దీనిపై కొందరు ఇప్పటికే మాట్లాడుతున్నారు. కుమారస్వామి నా రాజీనామా అడుగుతున్నారు. వక్కళిగల నాయకత్వం కోసం పోటీ ఉన్నట్లు కనిపిస్తోంది. ఆయన కోరుకున్నట్టుగా నన్ను రాజీనామా చేయనివ్వండి' అని ఎద్దేవా చేశారు. 'రాజకీయంగా ఒకరి తర్వాత ఒకరిని తొక్కేయడం ఆయన పని. ఆయన బ్లాక్‌మెయిలింగ్ కింగ్. అధికారులు, రాజకీయ నాయకులతో సహా అందరినీ బెదిరిస్తుంటాడు. ఆయన పని ఆయన్ను చేసుకోనివ్వండి. సమయం వస్తుంది... అప్పుడు అన్నింటినీ అసెంబ్లీలో చర్చిద్దాం' అని అన్నారు. ఈ వ్యవహారంలో తన పేరు, తన తండ్రి దేవెగౌడ పేరు లాగొద్దని, రేవణ్ణ కుటుంబం వేరని ఇదివరకు కుమారస్వామి వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనిపై డీకే స్పందిస్తూ... 'మరి అలాంటప్పుడు ఆయన ఎందుకు ఆందోళన చెందుతున్నారు... చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, దోషులకు శిక్ష పడాలని చెప్పిన ఆయన ఎందుకు మాట్లాడుతున్నారు' అని ప్రశ్నించారు. బెంగళూరులో మంగళవారం విలేకరులతో కుమారస్వామి మాట్లాడుతూ... రాష్ట్రంలో తొలివిడత ఎన్నికలకు ముందు హసన్, బెంగళూరు గ్రామీణ నియోజకవర్గాలతో పాటు రాష్ట్రమంతటా అశ్లీల వీడియోలు విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రణాళిక సిద్ధం చేసుకుందని నిందించారు. ఇందులో భాగంగా 25 వేలకు పైగా పెన్‌డ్రైవ్‌లను ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సూచనతో ఆ పార్టీ కార్యకర్తలు పంపిణీ చేశారని ఆరోపించారు. రాష్ట్రప్రభుత్వ సూచనతో పని చేసే సిట్‌ను రద్దు చేసి సీబీఐ ద్వారా ఈ కేసును విచారించాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో మరిన్ని వివరాలు బయటపడాలంటే డీకేను తక్షణమే మంత్రివర్గం నుంచి తొలగించి విచారించాలన్నారు. ప్రజ్వల్ ఉదంతంతో పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగిందని భావిస్తే బీజేపీ ఏ నిర్ణయం తీసుకున్నా తాము సిద్ధమని కుమారస్వామి ఓ ప్రశ్నకు బదులిచ్చారు.

కాంగ్రెస్‌లో పవార్ పార్టీ విలీనం: సంజయ్ నిరుపమ్

ముంబై: శరద్ పవార్ సారథ్యంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో విలీనం కానుందని, ఇంతకుమించి పవార్ ఎన్‌సీపీకి మరో మార్గం లేదని ఇటీవలే కాంగ్రెస్ నుంచి ఏక్‌నాథ్ షిండే శివసేనలో చేరిన సీనియర్ నేత సంజయ్ నిరుపమ్ బుధవారం చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోకి ఎన్‌సీపీని విలీనం చేయాలని పవార్ చాలాకాలంగా ఆలోచన చేస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సైతం పదేపదే ఈ ప్రతిపాదనను గుర్తు చేసినప్పటికీ పవార్ కుమార్తె కారణంగా అది కార్యాచరణలోకి రాలేదన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ నాయకత్వాన్ని తన కుమార్తెకు అప్పగించాలని పవార్ చేసిన సూచనను కాంగ్రెస్ తోసిపుచ్చిందని సంజయ్ నిరుపమ్ వెల్లడించారు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయని, పవార్ పార్టీ విచ్ఛిన్నమైందని నిరుపమ్ చెప్పారు. పవార్ ఇటీవల చేసిన ప్రకటనలు చూస్తుంటే బారామతి నియోజకవర్గం ఆయన కుమార్తె చేతుల్లోంచి జారిపోయే ప్రమాదం ఉందని ఆయన భయపడుతున్నట్టు కనిపిస్తోందన్నారు. తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయడం మినహా ఆయనకు మరో మార్గం లేదని నిరుపమ్ చెప్పారు. మునిగిపోతున్న పార్టీని పైకి తేల్చే సామర్థ్యం తన కుమార్తెకు లేదని పవార్‌కు బాగా తెలుసుననీ, ఒకవేళ పవార్ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తే, రెండు ఖాయిలా పడిన కంపెనీలు కలిసినట్టు అవుతుందన్నారు.

13 నుంచి 'జైల్ కా జవాబ్ వోట్ సే'తో ఆప్ ప్రచారం

న్యూఢిల్లీ : ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) మే 13న 'మహిళా సంవాద్', 'ట్రేడ్ టౌన్ హాల్' వంటి అనేక కార్యక్రమాలతో తన 'జైల్ కా జవాబ్ వోట్ సే' లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని తదుపరి దశను ప్రారంభించనుంది. ఢిల్లీలోని నాలుగు నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టినట్లు పార్టీ నేత గోపాల్ రాయ్ బుధవారం తెలిపారు. ఆప్ ఢిల్లీ రాష్ట్ర కన్వీనర్ కూడా అయిన రాయ్ ఇక్కడ విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ, పార్టీ ఇప్పటివరకు ఇంటింటికీ ప్రచారం, బహుళ 'సంకల్ప్ సభ' కార్యక్రమాలు, జైలు శిక్ష అనుభవిస్తున్న ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్‌తో రోడ్ షోలు నిర్వహించినట్లు వివరించారు. 'అరవింద్ కేజ్రీవాల్ అరెస్టుకు వ్యతిరేకంగా మేము ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశాం. ఇప్పుడు మే 13 నుంచి మే 23 వరకు నిర్వహించనున్న ప్రచారంలో తదుపరి దశకు శ్రీకారం చుడతాం' అని చెప్పారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో మనీ లాండరింగ్ కేసులో కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్టు చేసింది. ఆమ్ ఆద్మీ పార్టీ తన ప్రచారంలో భాగంగా తదుపరి దశలో తూర్పు ఢిల్లీలో 'ట్రేడ్ టౌన్ హాల్' కార్యక్రమం, న్యూఢిల్లీలో 'మహిళా సంవాద్' కార్యక్రమం, దక్షిణ ఢిల్లీలో 'పూర్వాంచల్ సమాగం', అలాగే, పశ్చిమ ఢిల్లీలో 'గ్రామీణ పంచాయితీ' నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. 'ఎన్నికలపై భారీ ప్రభావం చూపే నాలుగు కీలక విభాగాలు. ఈ నాలుగు కార్యక్రమాలను ఈ ప్రాంతాల నుంచి ప్రారంభించి, ఆ తర్వాత ఇతర నియోజకవర్గాలకు తీసుకువెళతాం. ఉదాహరణకు, మహిళా సంవాద్ తూర్పు ఢిల్లీలో కూడా జరుగుతుంది. మేము దానిని న్యూఢిల్లీ స్థానం నుంచి ప్రారంభిస్తున్నాం' అని రాయ్ అన్నారు. కాంగ్రెస్, ఆప్ మధ్య సీట్ల భాగస్వామ్య ఒప్పందం ప్రకారం, ఢిల్లీలోని మూడు లోక్‌సభ స్థానాల నుంచి మాజీ అభ్యర్థులను నిలబెట్టారు. రెండవది, మిగిలిన నాలుగు స్థానాల నుంచి పోటీ చేస్తున్నారు. ఏడు దశల్లో జరిగే ఎన్నికల్లో ఆరో దశలో మే 25న ఢిల్లీ ఎన్నికలు జరగనుండగా, జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

రేవణ్ణకు 14 వరకు జ్యుడీషియల్ కస్టడీ

బెంగళూరు: కిడ్నాప్ ఆరోపణలు ఎదుర్కొంటున్న కర్నాటక జేడీ(ఎస్) ఎమ్మెల్యే, మాజీ మంత్రి హెచ్‌డీ రేవణ్ణకు మే 14వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ బుధవారం ఇక్కడి మెజిస్ట్రీరియల్ కోర్టు తీర్పునిచ్చింది. అలాగే, సెషన్స్ కోర్టులో ఆయన బెయిల్ పిటిషన్‌ను గురువారానికి వాయిదా వేశారు. నాలుగు రోజుల పోలీసు కస్టడీ పూర్తయిన తర్వాత, జేడీ(ఎస్) అధినేత, మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ కుమారుడు 66 ఏళ్ల రేవణ్ణను అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. కోర్టు ఆయనకు మే 14 వరకు ఏడు రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఎమ్మెల్యే కుమారుడు, ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ బాధితురాలి కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఓ మహిళను కిడ్నాప్ చేసిన కేసులో అరెస్ట్ చేసిన రేవణ్ణ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) కస్టడీలో ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆ మహిళను రక్షించారు. ప్రజ్వల్‌కు సంబంధించిన లైంగిక వేధింపుల ఆరోపణలు అధికార కాంగ్రెస్, బీజేపీ-జేడీ(ఎస్) మధ్య చిచ్చు రేపడంతో రాజకీయ తుపాను చెలరేగింది. ఈ కేసుల విచారణకు కాంగ్రెస్ ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేయగా, బీజేపీ, జేడీ(ఎస్)... ఎన్‌డీఏ భాగస్వామ్య పక్షాలు సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశాయి. ఏప్రిల్ 26న కర్నాటకలో మొదటి దశ లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రజ్వల్‌కు సంబంధించిన స్పష్టమైన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో కలకలం సృష్టించాయి. కర్నాటక రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నాగలక్ష్మి చౌదరి హసన్‌లో సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేస్తున్న వీడియోలపై విచారణ జరపాలని కోరుతూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, రాష్ట్ర పోలీసు ప్రధానాధికారి అలోక్ మోహన్‌కు లేఖ రాశారు. ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏప్రిల్ 28న కేసు దర్యాప్తు కోసం సిట్‌ను ఏర్పాటు చేసింది. హసన్ నుంచి ఎన్నికల్లో ఎన్‌డీఏ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రజ్వల్, ఎన్నికలు ముగిసిన మరుసటి రోజు ఏప్రిల్ 27న దేశం విడిచి వెళ్లినట్లు సమాచారం. సిట్ ముందు హాజరుకావాలని జారీ చేసిన సమన్లను ఆయన దాటవేశారు.

రాజ్యాంగ రక్షకులు, విధ్వంసకుల మధ్య పోరు

ఎస్‌పీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్



షాజహాన్‌పూర్ (ఉత్తర ప్రదేశ్) : లోక్‌సభ ఎన్నికలు రాజ్యాంగ మథనానికి సంబంధించిన ఎన్నికలని, ఇందులో ఒక వైపు రాజ్యాంగ 'రక్షకులు', మరోవైపు 'భక్షకులు' ఉన్నారని సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ బుధవారం అన్నారు. ఇక్కడ ఎన్నికల ర్యాలీని ఉద్దేశించి ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన లోక్‌సభ ఎన్నికలలో మూడు దశల్లో సమాజ్‌వాదీ పార్టీకి, ఇండియా కూటమికి ప్రజలు గట్టిగా మద్దతు ఇచ్చారని తెలిపారు. 'మొదటి దశ నుంచి బీజేపీకి వ్యతిరేకంగా వీస్తున్న గాలి కొనసాగింది. అతనికి వ్యతిరేకంగా ఓటు వేయడం ద్వారా 'అబద్ధాల చక్రవర్తి' ని తొలగించడానికి కృషి చేసింది' అని అన్నారు. 'ఇది దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, పేదలకు, అణగారిన వర్గాలకు రిజర్వేషన్‌ను కాపాడటం' అని తెలిపారు. ఇప్పుడు ప్రజలు బీజేపీతో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అఖిలేశ్ అన్నారు. 'గత పదేళ్ల లెక్కలను పరిశీలిస్తే బీజేపీ చెప్పినవన్నీ అబద్ధాలే. అది రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం, ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పించడం లేదా ద్రవ్యోల్బణాన్ని తగ్గించడం' అని అన్నారు. వ్యవసాయానికి సంబంధించిన మూడు నల్ల చట్టాలను బీజేపీ ప్రభుత్వం లోక్‌సభలో ఆమోదించిందని, వాటికి వ్యతిరేకంగా రైతులు ఆందోళన చేసినప్పుడు గోడలు కట్టి రోడ్లకు మేకులు వేసి అడ్డుకున్నారని విమర్శించారు. 'తర్వాత ప్రభుత్వం ఆ చట్టాలను ఉపసంహరించుకున్నప్పటికీ, కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) కోసం పోరాటం అసంపూర్తిగా ఉంది. రైతులు తమ ఉత్పత్తులకు ఇప్పటికీ ధర పొందడం లేదు' అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి అఖిలేశ్ విమర్శలు గుప్పిస్తూ, మన రైతుల ఆదాయం పెరిగితే తప్ప వారికి ఎంఎస్‌పీ లభించదని, మన రైతులు సంతోషంగా ఉండరని, మన దేశం అభివృద్ధి చెందదని విశ్వ గురువుగా మారాలనుకునే వారికి చెప్పాలనుకుంటున్నాం' అని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం 10 ఏళ్లలో బడా పారిశ్రామికవేత్తల 16 లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేసిందని, అయితే రైతుల రుణాలను మాఫీ చేయలేదని సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు ఆరోపించారు. ఢిల్లీలో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే రైతుల రుణాలు మాఫీ చేస్తామని అఖిలేశ్ హామీ ఇచ్చారు.

ఓట్ల కోసం బీజేపీ డబ్బు పంపిణీ: మమత

కోల్‌కతా : ఓట్లను కొనుగోలు చేసేందుకు బీజేపీ ప్రజలకు డబ్బు చెల్లిస్తోందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ బుధవారం ఆరోపించారు. తృణముల్ కాంగ్రెస్ అభ్యర్థి మిథాలీ బాగ్‌కు మద్దతుగా ఆరంబాగ్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో బెనర్జీ మాట్లాడుతూ ఓట్ల కొనుగోలు కోసం కాషాయ పార్టీ ప్రజలకు రూ.5 వేలు, రూ.10 వేలు, రూ.15 వేల వరకు డబ్బు చెల్లిస్తోందని తెలిపారు. 'మీకు భీభత్స పాలన రాకూడదనుకుంటే ఓటు వేయడం మానుకోండి' అని ఆమె అన్నారు. ఢిల్లీలో అధికార సమీకరణాలను మార్చేందుకే ఈ ఎన్నికలు జరుగుతున్నాయని బెనర్జీ అన్నారు. 'ఢిల్లీలో ఈ శక్తి సమీకరణాన్ని మార్చాలి. మార్పు తీసుకురావాలి' అని తెలిపారు. బెంగాల్ ప్రజల పరువు తీయడం బీజేపీకి అలవాటు అని టీఎంసీ అధ్యక్షురాలు అన్నారు. 'తప్పుడు అత్యాచార ఆరోపణలు చేయడానికి డబ్బు చెల్లించి సందేశ్‌ఖాలీలోని మహిళలను వారు ఎలా పరువు తీశారో చూడండి' అని ఆమె అన్నారు. పశ్చిమ బెంగాల్‌లో 26 వేల ఉపాధ్యాయుల ఉద్యోగాలను కూడా బీజేపీ లాక్కుందని కూడా ఆరోపించారు. 'కానీ నిజం గెలుపొందింది. నిన్న సుప్రీం కోర్టు తీర్పు తర్వాత, ప్రస్తుతానికి ఉద్యోగాలు ఆదా అవుతున్నాయని నేను నిజంగా పోరాడుతున్నాను' అని తెలిపారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రధాని నరేంద్ర నిత్యం అబద్ధాలు చెబుతున్నారని బీజేపీపై మండిపడ్డారు. సీఏఏ, ఎన్ఆర్‌సీలను ఉపయోగించి బీజేపీ ప్రజలను తరిమికొడుతుంది. మోదీ మళ్లీ అధికారంలోకి వస్తే మైనారిటీలు, అదివాసీలు, ఓబీసీలు అస్తిత్వ సంక్షోభాన్ని ఎదుర్కొంటారు' అని ఆమె అన్నారు. తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు మాట్లాడుతూ '100 రోజుల పనికి సంబంధించిన డబ్బును మా పార్టీ దోచుకున్నదని మోదీ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల పని కింద రూ.24 కోట్లు ఆదా చేసింది' అని తెలిపారు. ఈసారి మోదీ గెలిస్తే అన్నీ పోతాయని, అలాగే భవిష్యత్తులో ఎన్నికలు కూడా ఉండవన్నారు.

మరో వివాదంలో శామ్ పిట్రోడా

దక్షిణాది వాళ్లు ఆఫ్రికన్లలా కనిపిస్తారంటూ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ సీనియర్ నేత శామ్ పిట్రోడా వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీకి తలనొప్పిగా మారుతున్నాయి. ఇటీవల 'వారసత్వ పన్ను'పై మాట్లాడి వివాదంలో చిక్కుకున్న ఆయన... అది సద్దుమణగక ముందే కొత్త దుమారానికి తెరలేపారు. భారత్‌ను విభిన్న దేశంగా అభివర్ణించే క్రమంలో ఆయన చెప్పిన పోలికలు వివాదాస్పదమయ్యాయి. దీనిపై బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆయన జాతి వివక్షకు పాల్పడుతున్నారని దుయ్యబట్టింది.

'ది స్టేట్స్‌మన్' పత్రికకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో భారత ప్రజాస్వామ్యం, భిన్నత్వంపై శామ్ పిట్రోడా మాట్లాడారు. 'లౌకిక దేశాన్ని సాధించడం కోసం మన స్వాతంత్ర్య సమరయోధులు బ్రిటిషర్లతో పోరాడారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యానికి మన దేశమే ఉత్తమ నిదర్శనం. మనది వైవిధ్యమైన దేశం. తూర్పున ఉన్న ప్రజలు చైనీయుల్లా... పశ్చిమ వాసులు అరబ్బులుగా కనిపిస్తారు. ఇక ఉత్తరాది వాళ్లు శ్వేతజాతీయులుగా... దక్షిణాది వాళ్లు ఆఫ్రికన్ల మాదిరిగా ఉంటారు. ఇవన్నీ ఎలా ఉన్నా మనమంతా సోదరసోదరీమణులమే. భాషలు, మతాలు, సంప్రదాయాలు, ఆహార అలవాట్లను పరస్పరం గౌరవించుకుంటాం. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం మన మూలాల్లో పాతుకుపోయాయి' అని అన్నారు.

ఆయన వ్యక్తిగత అభిప్రాయం: కాంగ్రెస్

భారతీయుల రూపురేఖలపై శామ్ పిట్రోడా చేసిన వ్యాఖ్యలు వివాదానికి తెరలేపాయి. దీనిపై అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ స్పందిస్తూ... 'నేను ఈశాన్య భారతానికి చెందిన వ్యక్తిని. కానీ భారతీయుడిలా కన్పిస్తా. వైవిధ్య భారతావనిలో మనం విభిన్నంగా కన్పించినా మనమంతా ఒక్కటే. కాస్త మన దేశం గురించి కనీస జ్ఞానం తెలుసుకోండి' అంటూ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. బీజేపీ లోక్‌సభ అభ్యర్థి, నటి కంగనా రనౌత్ మాట్లాడుతూ... 'శామ్ పిట్రోడా... రాహుల్ గాంధీ మెంటార్. భారతీయులపై ఆయన ఎలాంటి వివక్షపూరిత వ్యాఖ్యలు చేశారో చూడండి. 'విభజించు-పాలించు' అనేదే కాంగ్రెస్ సిద్ధాంతం. ఇది సిగ్గుచేటు' అని మండిపడ్డారు. ఈ వివాదంపై కాంగ్రెస్ స్పందించింది. 'పిట్రోడా వ్యాఖ్యలు దురదృష్టకరం. ఆమోదయోగ్యం కాదు. ఆయన వ్యాఖ్యల నుంచి కాంగ్రెస్ పూర్తిగా దూరంగా ఉంటుంది' అని పార్టీ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ స్పష్టం చేశారు. ఇటీవల పిట్రోడా వారసత్వ పన్ను గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. 'అమెరికాలో వారసత్వ పన్ను ఉంది. దాని ప్రకారం... ఒక వ్యక్తి దగ్గర 100 మిలియన్ల డాలర్ల విలువైన సొత్తు ఉందనుకుంటే... ఆ వ్యక్తి మరణం తర్వాత అందులో సుమారు 45 శాతం మాత్రమే వారసులకు బదిలీ అవుతుంది. మిగిలిన 55 శాతాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. అదొక ఆసక్తికరమైన అంశం. ఇది న్యాయంగానే ఉంది" అని అన్నారు. దీనిపై విమర్శలు వ్యక్తం కావడంతో కాంగ్రెస్ స్పందించింది. అదంతా ఆయన వ్యక్తిగత అభిప్రాయమని వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది.

కోవిడ్-19 వ్యాక్సిన్ల ఉపసంహరణ: ఆస్ట్రాజెన్‌కా

న్యూఢిల్లీ: డిమాండ్ పడిపోవడంతో ప్రపంచవ్యాప్తంగా కోవిడ్-19 వ్యాక్సిన్‌లు ఉపసంహరించుకుంటున్నట్లు ఆస్ట్రాజెన్‌కా ప్రకటించింది. ఐరోపాలో వ్యాక్స్‌జెవ్రియా వ్యాక్సిన్ మార్కెటింగ్ అధికారాలను కూడా వెనక్కితీసుకోనున్నట్లు కంపెనీ మంగళవారం తెలిపింది. బహుళ వేరియంట్‌లతో కోవిడ్ -19 వ్యాక్సిన్‌లు అభివృద్ధి చేయడంతో, అందుబాటులో ఉన్న నవీకరించిన వ్యాక్సిన్‌లలో మిగులు ఉందని కంపెనీ పేర్కొంది. ఇది వాక్స్‌జెవ్రియాకు డిమాండ్ తగ్గడానికి కూడా దారితీసిందని, ఇకపై వ్యాక్సిన్ తయారు చేయడం, సరఫరా చేయడం జరగదని తెలిపింది. వ్యాక్సిన్ ఉపసంహరణకు సంబంధించి మార్చి 5న ఆస్ట్రాజెన్‌కా దరఖాస్తు చేసిందని, మే 7 నుండి అమలులోకి వచ్చిందని టెలిగ్రాఫ్ పేర్కొంది. అయితే ఈ వ్యాక్సిన్ రక్తం గడ్డకట్టడం, తక్కువ ప్లేట్‌లెట్ కౌంట్ వంటి దుష్ప్రభావాలకు కారణమవుతుందని ఆస్ట్రాజెన్‌కా ఇటీవల లండన్ కోర్టులో అంగీకరించిన సంగతి తెలిసిందే.

విశాలాంధ్ర
గురువారం 09, మే 2024
సమరాంగణం 2024

హిమాచల్ చరిత్రలో ముగ్గురే మహిళా ఎంపీలు

అసెంబ్లీలోనూ దక్కని ప్రాతినిధ్యం

తాజా ఎన్నికల్లోనూ ఇద్దరికే అభ్యర్థిత్వం

హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో మహిళలకు కనీసం నాల్గో వంతు ప్రాతినిధ్యం లేదు. రాష్ట్ర 72 ఏళ్ల చరిత్రలో లోక్‌సభకు కేవలం ముగ్గురు మహిళలే ఎన్నికయ్యారు. రాజ కుటుంబాలకు చెందిన రాజ్‌కుమారి అమృత్ కౌర్, చంద్రేశ్ కుమారి, ప్రతిభా సింగ్ గతంలో హిమాచల్ ప్రదేశ్ ఎంపీలుగా వ్యవహరించారు.

చంద్రేశ్ కుమారి

అమృత్ కౌర్

ప్రతిభా సింగ్

రాష్ట్రం నుంచి ఇప్పటివరకు ఎనిమిది మంది మహిళలు రాజ్యసభకు ఎన్నికయ్యారు. 68 మంది సభ్యులుగల హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీలోనూ మహిళల ప్రాతినిధ్యం చాలా తక్కువ. 1967 వరకు ఒక్క మహిళ కూడా ఎన్నిక కాలేదు. 1977, 2022లో ఒక్క మహిళ ఎమ్మెల్యే మాత్రమే ఉన్నారు. 1998 ఎన్నికల్లో అత్యధికంగా ఏడుగురు మహిళలు అసెంబ్లీలో అడుగు పెట్టారు. తాజా సార్వత్రిక ఎన్నికల్లో ఇద్దరు మహిళలు మాత్రమే పోటీ చేస్తున్నారు. బీజేపీ తరపున మండి నుంచి కంగనా రనౌత్, బీఎస్పీ తరపున కంగ్రా నుంచి రేఖా రాణి ఈసారి బరిలో నిలిచారు. రాష్ట్రంలోని నాలుగు లోక్‌సభ స్థానాలకు జూన్ 1న ఎన్నికలు జరగనున్నాయి.

భారత్‌లో తొలి ఆరోగ్యశాఖ మహిళా మంత్రి అమృత్ కౌర్... కాపుర్తలా రాజ కుటుంబానికి చెందిన వారు. 1952లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మండీ నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. 1984 ఎన్నికల్లో జోధ్‌పూర్ రాజ కుటుంబానికి చెందిన చంద్రేశ్ కుమారి (పెళ్లి తర్వాత హిమాచల్‌లో ఉన్నారు) కాంగ్రెస్ అభ్యర్థిగా కంగ్రా స్థానం నుంచి ఎన్నికయ్యారు. అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ హత్య క్రమంలో ఆ ఎన్నికలను కుమారి క్లీన్‌స్వీప్ చేశారు. 1998 ఎన్నికల్లో మాజీ సీఎం వీరభద్రా సింగ్ భార్య ప్రతిభా సింగ్ పోటీ చేసి ఓటమిని చవిచూశారు. 2004లో విజయం సాధించారు. అప్పట్లో ఆమె భర్త ముఖ్యమంత్రిగా ఉన్నారు. 2014లో బీజేపీ అభ్యర్థి రామ్ స్వరూప్‌పై పోటీ చేసిన ఆమె చిత్తు అయ్యారు. 2014 ఎన్నికల్లో కార్గిల్ అమరవీరుడు విక్రమ్ భత్రా తల్లి కమల్ కాంతా భత్రాను హమీర్‌పూర్ బరిలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నిలబెట్టింది. అయితే ఆమెకు కేవలం 15,329 ఓట్లు వచ్చాయి.

సాధారణ కుటుంబాల నుంచి వచ్చే మహిళలకు రాష్ట్ర రాజకీయాల్లో అవకాశాలు అరుదు. రాజకీయ పార్టీల నుంచి ప్రోత్సాహం వారికి ఉండదు. మహిళల ఓట్లు కోసం ప్రాకులాడే పార్టీలు... వారికి రాజకీయాల్లో అవకాశాలు కల్పించడానికి చొరవ చూపవు. గ్రామాల్లో అయితే పురుషుల కంటే మహిళా ఓటర్లు ఎక్కువ. అయినప్పటికీ మహిళలను పెద్దగా ఎన్నుకోరు.

మహిళా సాధికారత హిమాచల్ ప్రదేశ్ రాజకీయాల్లో కనిపించదని, పురుషాధిక్యత కొనసాగుతోందని హిమాచల్ ప్రదేశ్ యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి రమేశ్ చౌహాన్ అన్నారు. ప్రొఫెసర్ కమల్ మనోహర్ శర్మ కూడా ఆయనతో ఏకీభవించారు. మహిళలకు రాజకీయాల్లో సముచిత ప్రాధాన్యత, స్థానాలు ఇవ్వగలిగిన రోజే నిజమైన సాధికారత సాధ్యమని నొక్కిచెప్పారు. నిర్ణయాధికారం ఎవరిదన్నదే రాజకీయాల్లో ముఖ్యమని తెలిపారు.

ఈ క్షేత్రంలో పురుషాధిక్యత ఉంటుందని... మహిళలకు కీలక పదవులు దక్కనప్పుడు రాష్ట్ర సాధికారత ఎలా సాధ్యమని వారు ప్రశ్నించారు.

ఇదిలావుంటే సార్వత్రిక ఎన్నికల చివరి దశలో భాగంగా జూన్ ఒకటో తేదీన హిమాచల్ ప్రదేశ్‌లోని హమీర్‌పూర్, కంగ్రా, మండి, సిమ్లా (ఎస్సీ) లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ప్రస్తుతం అర్హులైన ఓటర్లు 56,38,422 మంది ఉండగా వీరిలో పురుషులు 28,79,200 మంది, మహిళలు 27,59,187 మంది, 35 మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు.

కాషాయ కోటకు పగుళ్లు

సార్వత్రిక ఎన్నికల మూడు దశలు ముగిశాయి. ఒక్కో దశ తర్వాత కమలనాథుల ఆందోళన మరింతగా పెరుగుతోంది. పోలింగ్ శాతం తగ్గుతుండటంతో వారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. అనుకూలంగా ఓట్లు రావని గుర్తించిన స్థానాల్లోని ప్రజలపై ఖాకీ క్రౌర్యం రిగ్గింగుకు పాల్పడుతుండటం బహిరంగ సత్యమైంది. దళితులు, ముస్లింలు తమకు వ్యతిరేకంగా ఓటు వేస్తారని గ్రహించి ఆయా స్థానాల్లో ఓటర్లపైకి పోలీసులను పురమాయించి బూత్‌ల నుంచి బలవంతంగా పంపి వేసిన ఘటనలు ఉత్తరప్రదేశ్‌లో చోటుచేసుకున్నాయి.

ఆర్ఎస్ఎస్, బీజేపీ మధ్య పెరుగుతున్న విభేదాలు

అగ్రనేతలకు సహకరించని కార్యకర్తలు

ప్రధాని మోదీ తన స్థాయిని మరిచి విపక్షంపైనే కాకుండా దేశంలోని అతిపెద్ద మైనారిటీ వర్గంపై విషం కక్కుతున్నారు. మతం పేరిట ఓట్లు దండుకునేందుకు ఓటు జిహాద్, రామ రాజ్యం, బాబ్రీ తాళం అంటూ విద్వేష ప్రసంగాలు చేస్తున్నారు. మోదీకి నిబద్ధత చాటుకోవడంలో నిమగ్నమైన ఎన్నికల సంఘం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. మోదీ దిగజారుడు వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవడంలేదు. మోదీ చేసే తప్పుడు ప్రచారాన్ని బీజేపీ సీనియర్లు సమర్థిస్తున్నారు. ముస్లింలపై విద్వేషాన్ని పెంచేలా ప్రసంగాలు చేస్తున్నారు.

అయితే క్షేత్రస్థాయి ప్రజలతో పాటు కాషాయ కేడర్ కూడా జాగురూకతమై మోదీ నిరంకుశత్వాన్ని ప్రశ్నిస్తోంది. మళ్లీ అధికారంలోకి వస్తే మోదీ నియంతగా మారుతారని తెలుసుకున్నది. అందుకోసమే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపేందుకు ఆర్ఎస్ఎస్ వర్గాలు ఆసక్తి చూపడంలేదు. బూత్ కమిటీల ఏర్పాటు వంటి బాధ్యతలకు దూరమైంది.

కాషాయ వర్గానికి ఏకైక నాయకుడిగా మోదీ ఎదగడానికి తమ అసమర్థతే కారణమంటూ ఆర్ఎస్ఎస్ అధినాయకత్వాన్ని కార్యకర్తలు, నాయకులు తమ లేఖల ద్వారా నిలదీశారు. గత రెండు దశలతో పోల్చుకుంటే మూడవ దశలో పోలింగ్ తక్కువగా జరగడం మోదీకి దడపుట్టిస్తోంది. ఓట్ల శాతాన్ని పెంచుకునేందుకు... ఆయన ఎంతటికైనా తెగిస్తారన్నది కమలనాథులకు తెలుసు. ఎన్నికల రిగ్గింగ్‌నకు మోదీ ఎంతటి హేయమైన పద్ధతిని అనుసరిస్తున్నారో బీజేపీ సీనియర్లకు అర్థమైంది. అయినా వారు మోదీ గెలుపు కోసం ప్రయత్నిస్తున్నారు. మోదీ వ్యాఖ్యలను ఆర్ఎస్ఎస్, బీజేపీ కేడర్‌ను ఉత్తేజ పర్చే మాటలుగానే చూడాలని, తమ పార్టీకి మద్దతివ్వాలని ఓటర్లను కోరుతున్నారు.

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సాగే ప్రతి దశ తర్వాత కాషాయ కోటకు వచ్చిన బీటలు మరింత పెద్దవి అవుతున్నాయి. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మధ్య విభేదాలు పెరుగుతున్నాయి. బీజేపీ అభ్యర్థులను గెలిపేందుకు ఆర్ఎస్ఎస్ అగ్రనాయకత్వం చేస్తున్న ప్రయత్నాలకు కార్యకర్తల నుంచి స్పందన లేకపోవడం అధినాయకత్వాన్ని కలవరపాటుకు గురిచేస్తోంది. మోదీ నియంతవుతాడని కార్యకర్తలు గ్రహించారు. అందుకోసమే ఆర్ఎస్ఎస్ సీనియర్లు, బడా నేతల మాటలను పెడచెవిన పెడుతున్నారు. కమలం పార్టీ నేతలను గెలిపేందుకు ఆసక్తి కనబర్చడం లేదు. బీజేపీకి మెజారిటీ రాకపోయినా అతిపెద్ద పార్టీగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలదని భావిస్తున్నారు. మెజారిటీ రానిపక్షంలో చిన్న పార్టీల మద్దతు ఉండేలా మోదీ సూచనల మేరకు అమిత్‌షా చేసే కసరత్తు గురించీ వారికి అవగాహన ఉన్నది.

ఆర్ఎస్ఎస్ అధ్యక్షుడు మోహన్ భగవత్, ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబలేకు ఇప్పటికే ఆర్ఎస్ఎస్ నేతలు లేఖలు రాశారు. ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. మీరు పట్టించుకోని కారణంగానే మోదీ నేడు కాషాయ వర్గానికి ఏకైక నాయకుడిగా ఎదిగాడంటూ దుయ్యబట్టారు. సంస్థాగత సంప్రదాయాల వినాశపథంలో సాగుతున్న మోదీపై చర్యలు తీసుకోకపోవడాన్ని ప్రశ్నించారు.

కాషాయ వర్గంలో గతం తరహా పరిస్థితులు లేవు. ఎన్నికల విధుల్లో చురుకుగా పాల్గొనేందుకు కార్యకర్తలు, వలంటీర్లు ముందుకు రావడం లేదు. తమ ఓట్లను మోసపూరితంగా, అక్రమంగా పెంచుకునేందుకు గాను రాజీవ్ కుమార్ నేతృత్వ ఎన్నికల సంఘాన్ని మోదీ బేషుగ్గా వాడుతున్నారు. మోదీ రిగ్గింగ్‌కు మొదటి రెండు దశల్లో ఓట్ల శాతాలను సరిదిద్దిన సీఈసీ తీరు అద్దం పడుతోందని వారంటున్నారు.

మూడవ దశ ఎన్నికలు 11 రాష్ట్రాల్లోని 94 నియోజకవర్గాల్లో జరిగాయి. సాయంత్రం 5 గంటల వరకు 60.19శాతం పోలింగ్ నమోదైంది. తాజా ఎన్నికలు జరిగిన 86 స్థానాలనం గతంలో బీజేపీ గెలుచుకుంది. ఈసారి అలాంటి పరిస్థితి లేదు. ఇండియా కూటమి బలంగా ఉంది. ఈ కూటమికి కలిసివచ్చే ప్రతి అంశం బీజేపీకి ముఖ్యంగా ఆర్ఎస్ఎస్‌కు గట్టి ఎదురు దెబ్బగా పరిణమిస్తుంది.

తాజాగా ముగిసిన మూడవ దశ గత రెండు దశల కంటే భిన్నమైంది. పోలింగ్ బూత్‌ల నుంచి పెద్ద సంఖ్యలో ఓటర్లను తరిమేందుకు పోలీసు దళాలను పురామయించడం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కనిపించింది. ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈసీ ఇచ్చిన పిలుపుకు విరుద్ధమైన పరిణామాలు ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం అధ్వర్యంలో చోటుచేసుకున్నాయి. ఆ రాష్ట్రంలో ఓటర్లపై పోలీసు దమనకాండ సాగింది.

ఓటు వేయకుండానే పోలింగ్ కేంద్రాల నుంచి ఓటర్లను తరమివేశారు. ముఖ్యంగా ముస్లిం, దళిత ఓటర్లపై ఖాకీ క్రౌర్యం సాగింది. ఈ రెండు వర్గాలు ఇండియా కూటమికి ఓటు వేస్తాయని కమలం దళం నమ్మింది కాబట్టే దమనకాండ సాగించింది. ఇండియా కూటమికి, విపక్ష పార్టీలకు అనుకూలంగా ఉన్న నియోజకవర్గాలను పోలీసులు, ఎన్నికల అధికారులు ముందే గుర్తించారు ఆయా నియోజకవర్గాల్లో మధ్యాహ్నం వరకు పోలింగ్ పెద్దగా జరగలేదు. ఓటు వేసేందుకు క్యూలైన్లలో నిల్చున్న వారిని వెనక్కి పంపేశారు. మధ్యాహ్నం 3 తర్వాత ఓటింగ్ జోరందుకున్నా ఈసీ అధికారులు ఆశించిన స్థాయిలో జరగలేదు.

తొలి రెండు దశల్లో బీజేపీకి ఉన్న సంప్రదాయ ఓటర్లు ఉత్సాహంగా ఓటేశారు. ఈసారి ఫిరాయింపు నేతల అత్యుత్సాహం వల్ల బీజేపీ/ఆర్ఎస్ఎస్ మద్దతుదారులు ఇళ్లకు పరిమితమయ్యారు. చాలా కాలం తర్వాత ఆర్ఎస్ఎస్, బీజేపీ కార్యకర్తలు అనేక ప్రాంతాల్లో బూత్ కమిటీలు ఏర్పాటు చేయలేదని బీజేపీ సీనియర్ నేత ఒకరు తెలిపారు. ఆ పనిని బీజేపీ నేతలకు, అభ్యర్థులకు వదిలేశారన్నారు.

అసోంలో 74.86వాతం పోలింగ్ నమోదు కాగా పశ్చిమ బెంగాల్‌లో 73.93శాతం, మహారాష్ట్రలో 53.64శాతం, బీహార్‌లో 56 శాతం చొప్పున నమోదైంది. మోదీ ఈ మధ్య కాలంలో '400 పార్' నినాదమివ్వడంలేదు. మధ్యప్రదేశ్‌లోని ధార్‌లో మంగళవారం జరిగిన ర్యాలీలో ఆయన నోట 400 పార్ మాటవచ్చింది. 'ఓటు బ్యాంకు ప్రయోజనాల కోసం ఓబీసీ కోటాను లూటీ చేయకుండా కాంగ్రెస్‌ను అరికట్టేందుకు లోక్‌సభలో 400 స్థానాలు కోరుకుంటున్నా. గత ఐదేళ్లలో ఎన్డీయేతో పాటు ప్రాంతీయ పార్టీలు, స్వతంత్రులతో కలిపి దాదాపుగా 400 సీట్లు మనకున్నాయి. వాటితోనే అధికరణ 370ను రద్దు చేయగలిగాం' అని మోదీ ఉద్ఘాటించారు. ఈ మాటలను బట్టి ఎన్నికల్లో విజయానికి ఆయన వ్యూహాలు సిద్ధం చేసినట్లు స్పష్టమవుతోంది.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని పరిపక్వతలేని నాయకుడిగా, వాస్తవాలు తెలియని నేతగా చిత్రీకరించే ప్రయత్నాలను మరింత ముమ్మరంగా కమలనాథులు సాగిస్తున్నారు. రాహుల్‌పై జోరుగా తప్పుడు ప్రచారాన్ని సాగించడమే తమ అతిపెద్ద కార్యమని కాషాయ వర్గాలు పేర్కొన్నాయి. అయితే క్షేత్రస్థాయిలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తల నెట్‌వర్కు లేకుండా ఇలాంటి ప్రయస చేస్తేగనుక... తాను తీసుకున్న గుంటలో తానే పడిన చందంగా బీజేపీ పరిస్థితి మారుతుంది.

మోదీ ప్రసంగాల స్థాయి దిగజారిపోతున్నా... ఓటు జిహాద్, రామరాజ్యం అంటున్నా... అయోధ్యలోని రామాలయంపై బాబ్రీ తాళాన్ని కాంగ్రెస్ పెడుతుందంటూ బాబ్రీ అంశాన్ని తిరిగి తోడినా.... మత చిచ్చు రగిల్చినా... ఎన్నికల సంఘం స్పందించలేదు. మోదీకి నిబద్ధతతో పాటు తన అసమర్థతను చాటుకుంటోంది. కర్తవ్య నిర్వహణలో పూర్తిగా విఫలమవుతోంది.

ఐక్యంగా మోదీని ఓడించడమే ఓటు జిహాద్ అర్థమని మోదీయే చెబుతున్నారు. వాస్తవానికి కాంగ్రెస్‌గానీ ఇండియా కూటమికిగానీ విద్వేషాన్ని రెచ్చగొట్టడంలేదు. స్థాయి దిగజారి మాట్లాడటం లేదు. మోదీ మాత్రమే ఇలాంటివి చేస్తున్నారు. తనతో పాటు దేశం పరువును దిగజారుస్తున్నారు. దేశంలోని అతిపెద్ద మైనారిటీ వర్గాన్ని తీవ్రస్థాయిలో కించపరుస్తున్నారు. తాజాగా పది నియోజకవర్గాల్లో 57శాతం పోలింగ్ నమోదు కావడం మోదీని కలవరపెడుతోంది. అయితే ఈ పరిస్థితి మహారాష్ట్రను పోలివున్నది. మహారాష్ట్రలోని 48 లోక్‌సభ స్థానాలగాను 11 నియోజకవర్గాల్లో 54.09శాతం పోలింగ్ జరిగింది. మొదటి రెండు దశల్లో 62శాతం ఓటింగ్ నమోదైంది.

ఓటు పాట

పల్లవి: మేలుకుందాం
మసలుకుందాం
ఓటునే ఆయుధంగా
మలుచుకుందాం
ఎంచుకుందాం. " మే"

చరణం: నోటు వద్దు
మాటలొద్దు
కనికట్టు చేసే తీరులొద్దు
సమాజం హితం కోసం
సమానత్వపు ఏలిక కోసం
కలిసికట్టుగా కదులుదాం
కలిసి గెలుపుకు శ్రమిద్దాం. " మే"

చరణం: చుక్క వద్దు
ముక్క వద్దు
కట్టు కథల మాటలొద్దు
సత్య పాలన తీరు కోసం
పేదల అభ్యున్నతి కోసం
ఒక్కటై ఓటు వేద్దాం
ఒక్కటిగా అడుగులేద్దాం. " మే"

చరణం: ఆటలొద్దు
పాటలొద్దు
మైకు పట్టే హామీలు వద్దు
బడుగు జాతి మేలు కోసం
సుసంపన్న పాలన కోసం
ఏకమై వెళ్లి ముద్దరేద్దాం
మమేకమై కలిసి వుందాం. " మే"

\- నరెడ్డుల రాజారెడ్డి

నాడు...నేడు... కంకీ-కొడవలే

మారని సీపీఐ ఎన్నికల గుర్తు

మూడుసార్లు మారిన కాంగ్రెస్, బీజేపీ గుర్తులు

ఎన్నికల్లో పోటీ చేసే పార్టీల అభ్యర్థులకు ఒకే ఎన్నికల గుర్తును ఎన్నికల సంఘం కేటాయిస్తుంది. తమ గుర్తులను జనంలోకి తీసుకువెళ్లేందుకు రాజకీయ పార్టీలు నిరంతరం శ్రమిస్తూనే ఉంటాయి. అయితే వాటి గుర్తుల వెనుక పెద్ద చరిత్రే ఉంది. 77 ఏళ్ల భారతదేశ రాజకీయ చరిత్రలో మొట్టమొదటి ఎన్నికల నుంచి ఇప్పుడు జరుగుతున్న 18వ లోక్‌సభ ఎన్నికల వరకూ పార్టీ ఎన్నికల గుర్తు మారనది ఒక్క భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)దే. అప్పటి నుంచి ఇప్పటి వరకు సీపీఐ ఎన్నికల గుర్తు కంకీ-కొడవలినే. ఈ గుర్తు ఆ పార్టీకి కచ్చితంగా సరిపోతుంది. పొలాలలో పనిచేసి జీవనోపాధి పొందే రైతులు, వ్యవసాయ కార్మికులు, కూలీలు, పరిశ్రమలలో పనిచేసే కార్మికులు, ఇతర శ్రామిక జనపక్ష పాతి సీపీఐ కనుక కంకీ-కొడవలిని ఎన్నికల గుర్తుగా ఆ పార్టీ ఎంపిక చేసుకుంది. అదే గుర్తు మారకుండా ఇప్పటి వరకు ఎన్నికల్లో పోటీచేస్తున్న ఏకైక పార్టీ సీపీఐనే.

ఇతర జాతీయ పార్టీలు ముఖ్యంగా నేటి అధికార, ప్రతిపక్ష పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ ఎన్నికల గుర్తుల్లో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ జోడెద్దులు-నాగలి గుర్తుతో తన రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించగా, బీజేపీ ఎన్నికల గుర్తు మొదట్లో దీపం. 1952 ఎన్నికల నుంచి జోడెద్దులు-నాగలి గుర్తుతో ఎన్నికలలో పోటీ చేసింది. భారత జాతీయ కాంగ్రెస్ (ఐఎన్‌సీ) నుంచి ఇందిరా గాంధీ 1969 నవంబరు 12న విడిపోయి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్-ఆర్ (రిక్విజినిస్టు) ఏర్పాటు చేశారు. అప్పుడు అసలైన కాంగ్రెస్‌ను కొద్దికాలం ఐఎన్‌సి-ఓ (ఆర్గనైజేషన్)గా పిలిచారు. కామరాజ్ నేతృత్వంలో పాత పార్టీలో మిగిలిపోయన కొంతమంది జోడెద్దులు-నాగలి గుర్తును కొనసాగించుకోగా, ఇందిరా గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ (ఆర్) ఆవుదూడ గుర్తుపై ఎన్నికలలో పోటీచేసింది. 1971 సాధారణ ఎన్నికల్లో ఆ పార్టీ 352 లోక్‌సభ స్థానాల్లో గెలుపొంది. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఆ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. ఆ తరువాత తన పార్టీని ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (ఐ)గా మార్చుకుని 1977 ఎన్నికల్లోకి పోటీచేశారు. కాలక్రమేణా ఇదే పార్టీ భారత జాతీయ కాంగ్రెస్‌గా మారింది. ఎన్నికల గుర్తు కూడా హస్తం గుర్తుగా మార్చుకుంది. 1952 నుంచి రెండున్నర దశ్దాల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గుర్తులు మూడు మారాయి.





ప్రస్తుతం కేంద్రంలో అధికారంలోవున్న ఎన్డీయే కూటమికి నేతృత్వంవహిస్తున్న బీజేపీ ఇందుకు ఏమీ తక్కువ తినలేదు. ఆ పార్టీ కూడా తన రాజకీయ గమనంలో మూడు సార్లు ఎన్నికల గుర్తులను మార్చుకుంది. 1951లో భారతీయ జనసంఘ్ పేరుతో ఉన్న ఆ పార్టీ 1952 ఎన్నికల్లో ఆ పార్టీ గుర్తు వెలుగుతున్న నూనె దీపం గుర్తు. 1977 వరకు ఇదే గుర్తు కొనసాగగా, 1977లో ఇతర పార్టీలతో కలిపి జనతా పార్టీగా మారింది. అప్పుడు ఎన్నికల గుర్తు కూడా మార్చుకుంది. నాగలి పట్టిన రైతు గుర్తుతో ఎన్నికలలో పోటీ చేసింది. మూడేళ్లకే జనతాపార్టీని రద్దు చేయడంతో బీజేపీ అవతరించింది. అప్పటి నుంచి బీజేపీ కమలం గుర్తుపై ఎన్నికల్లో పోటీ చేస్తోంది. జనతా పార్టీ నాయకులు అనేక మంది సొంతంగా పార్టీలు ఏర్పాటు చేసుకోవడంతో అనేక పార్టీలు ఉద్భవించాయి. కొంత కాలానికి ఆ పార్టీల్లో కూడా చీలికలు ఏర్పడడంతో లెక్కలేనన్నీ పార్టీలు, చెప్పలేనన్ని ఎన్నికల గుర్తులు వచ్చాయి.

విశాలాంధ్ర
బుధవారం 09, మే 2024

సమరాంగణం 2024

సినీ హీరోలకూ తప్పని ఓటమి



ప్రముఖ సినీ నటులు కృష్ణ కాంగ్రెస్ పార్టీ, కృష్ణంరాజు భారతీయ జనతాపార్టీ తరఫున లోక్‌సభకు పోటీ చేసి, జయాపజయాలను చవిచూశారు. రాజీవ్‌గాంధీకి అభిమాని అయిన కృష్ణ. ఆయన ప్రోద్బలంతో 1989లో ఏలూరు లోక్‌సభ నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి బోళ్ల బుల్లిరామయ్యపై 71 వేల ఓట్లకు పైగా మెజారిటీతో గెలుపొందారు. 1991లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో ఆయన బుల్లిరామయ్యపై 47వేలకు పైగా ఓట్ల తేడాతో ఓడిపోయారు. తరువాత ఆయన ఎన్నికల్లో పోటీచేయలేదు. మరో ప్రముఖ నటుడు కృష్ణంరాజు బీజేపీ అభ్యర్థిగా నరసాపురం నుంచి రెండుసార్లు, కాకినాడ నుంచి ఒకసారి లోక్‌సభకు పోటీ చేశారు. 1998 ఎన్నికల్లో కాకినాడ నుంచి 67 వేలకు పైగా, 1999 ఎన్నికల్లో నర్సాపురం లోక్‌సభ నియోజకవర్గం నుంచి లక్షా 65 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 2004 ఎన్నికల్లో మాత్రం 64 వేలకు పైగా ఓట్ల తేడాతో ఓడిపోయారు. 1999, 2000 సంవత్సరాల్లో పార్లమెంటరీ కమిటీల్లో సభ్యునిగా ఉన్నారు. ఏబీ వాజ్‌పేయి మంత్రివర్గంలో 2000 సంవత్సరం సెప్టెంబర్ 30న విదేశీ వ్యవహారాలశాఖ సహాయ మంత్రి అయ్యారు. 2001 జులై 22న రక్షణశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. 2002 జులై ఒకటిన వినియోగ వ్యవహారాలు, ఆహారశాఖల సహాయమంత్రిగా ఉన్నారు. 2004 ఎన్నికల్లో ఓటమి తరువాత రాజకీయాల్లో అంత చురుకుగా ఉండలేదు. 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరినా అందులోనూ చురుకుగా వ్యవహరించలేదు. పవన్‌కల్యాణ్ 2014లోనే జనసేన పార్టీ స్థాపించినా అప్పటి ఎన్నికలలో పోటీచేయలేదు. 2019 ఎన్నికలలో భీమవరం, గాజువాక అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పోటీ చేసి రెండు చోట్లా వైసీపీ అభ్యర్థుల చేతిలో ఓటమి చవిచూశారు. భీమవరంలో వైసీపీ అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్ చేతిలో 8,357, గాజువాకలో వైసీపీ అభ్యర్థి తిప్పల నాగిరెడ్డి చేతిలో 16,753 ఓట్ల తేడాతో ఓడిపోయారు. సీనియర్ నటుడు కైకాల సత్యనారాయణదీ అదే పరిస్థితి. టీడీపీ మీద అభిమానంతో 1996 ఎన్నికల్లో ఆయన మచిలీపట్నం లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీచేశారు. కాంగ్రెస్ అభ్యర్థి కొలుసు పెద రెడ్డయ్య (కెపీ రెడ్డయ్య)పై 81,507 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 1998లో జరిగిన మధ్యంతర ఎన్నికల్లో మళ్లీ టీడీపీ అభ్యర్థిగానే పోటీచేసి కాంగ్రెస్ నేత కావూరు సాంబశివరావు చేతిలో 81,092 ఓట్ల తేడాతో ఓడిపోయారు. తరువాత ఆయనా రాజకీయాలకు దూరమయ్యారు.

మంత్రిగా ప్రమాణం చేసిన కాసేపటికే...

పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన మాగంటి రవీంద్రనాథ్ చౌదరి సినీ నిర్మాత, రాజకీయ నాయకుడు కూడా. గతంలో ఆయన జిల్లా పరిషత్ చైర్మన్‌గా పనిచేశారు. 1989 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. 1991లో నేదురుమిల్లి జనార్దనరెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఆయన మంత్రివర్గ సభ్యుడిగా రవీంద్రనాథ్ కూడా ప్రమాణం చేశారు. తరువాత కొద్ది గంటల్లోనే ఆయన గుండెపోటుతో మరణించారు. అదే ఏడాది దెందులూరు నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికలో ఆయన సతీమణి వరలక్ష్మి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు. వీరి కుమారుడు మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) 2004లో ఇదే సెగ్మెంట్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొంది, వై.ఎస్. కేబినెట్‌లో మంత్రి అయ్యారు. ఒక జెడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయినందుకుగాను బాబును రాజీనామా చేయాలని వై.ఎస్. కోరారు. దీంతో బాబు శాసనసభ్యత్వాన్ని వదులుకుని, కాంగ్రెస్‌కు రాజీనామా చేసి, టీడీపీలో చేరారు. 2009 ఎన్నికల్లో ఏలూరు లోక్‌సభ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. తరువాత 2014, 2019 ఎన్నికల్లో అదే పార్టీ అభ్యర్థిగా గెలుపొందారు.

రాష్ట్ర రాజకీయ జాతకాన్ని మార్చే తూర్పు తీరం

రాజకీయ చైతన్యానికి, సామాజిక వికాసానికి మారు పేరుగా నిలుస్తున్న నేల కళింగాంధ్ర నేడు ఉత్కళాంధ్ర, ఉత్తరాంధ్ర, తూర్పు తీరంగా వేరు వేరు పేర్లతో పిలవబడుతున్న ఈ ప్రాంతం ఆది నుంచి రాజకీయ సంచలనాలకు, విప్లవాత్మకమైన రాజకీయ పోరాటాలకు పుట్టినిల్లుగా నిలుస్తూవచ్చింది. రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లో తనదైనశైలి, ప్రభావాన్ని చూపుతూ వివిధ రాజకీయ కోణాలకు కేంద్రబిందువుగా నిలిచింది. 1921నుంచి ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో జరిగిన శాసనసభ ,సెంట్రల్ అసెంబ్లీ ఎన్నికల నాటి నుంచి నేటి వరకు ఈ ప్రాంతం కీలక పాత్ర పోషించింది.

ఒక నాడు కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ, స్వతంత్ర పార్టీ మధ్య పోటీ ఉండగా నేడు వైసీపీ, టీడీపీ మధ్య పోటీ ప్రధానంగా పోటీ నెలకొన్నది. ఉత్తరాంధ్ర (తూర్పు తీరం) జిల్లాలు ఆంధ్రప్రదేశ్ రాజకీయ జాతకాన్ని రాస్తున్నాయా అన్న చర్చ సాగుతోంది. 1952 నుంచి 2019 వరకు జరిగిన ఎన్నికలు పరిశీలించినట్లు అయితే 19సార్లు శ్రీకాకుళం, పాతపట్నం, విజయనగరం, బొబ్బిలి, చీపురపల్లి ,విశాఖపట్నం, అనకాపల్లి, పార్వతీపురం, అరుకు ,నర్సిపట్నం, గోలుగోండ ,భద్రాచలం పార్లమెంట్ నియోజకవర్గాలకు జరిగిన ఎన్నికలలో ఈ ప్రాంతం నుంచి కాంగ్రెసు 55మంది, టీడీపీ నుంచి23మంది , వైసీపీ నుంచి ఐదుగురు, సీపీఐ తరపున ముగ్గురు, సీపీఎం నుంచి ఒక్కరు, స్వతంత్ర అభ్యర్థులు ఇద్దరూ, సోషలిస్టు పార్టీ నుంచి ఒక్కరు, కాంగ్రెస్(యు) నుంచి ఒక్కరు, కాంగ్రెసు(ఎస్) నుంచి ఒక్కరు, స్వతంత్రులు ముగ్గురు ప్రాతినిధ్యం వహించారు. ప్రస్తుతం ఉత్తరాంధ్రలో ఐదు పార్లమెంట్ నియోజకవర్గాలు, 35అసెంబ్లీ నియోజకవర్గగాలు ఉన్నాయి.

కాంగ్రెసు పట్ల ప్రజలలో ఏవగింపు పెరగడంతో1983 ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీ పెట్టడంతో ఉత్తరాంధ్ర జిల్లాలో అప్పటి వరకు ఏకచ్ఛత్రాధి పత్యంగా సాగిన కాంగ్రెసుకి ఒక్కసారిగా బ్రేక్ పడింది. అలాగే వైఎస్ రాజశేఖరరెడ్డి పాదయాత్రతో 2004లో ఎన్నికలలో మళ్లీ ఈ ప్రాంత ప్రజలు కాంగ్రెస్‌కు పట్టంకట్టారు. రాష్ట్ర విభజన తరువాత 2014లో జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని ఆదరించారు. 2019 వచ్చేనాటికి రాయలసీమ జిల్లాలను వైసీపీ తన వైపు ఉంచుకుని కోస్తాజిల్లాల మీద దండయాత్రతో తెలుగుదేశం మొత్తం సీట్లనుకోల్పోవాల్సి వచ్చింది. కోస్తాజిల్లాలో 101అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా ఉత్తరాంధ్రలో35 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 2019లో వైసీపీ 29లో గెలవగా టీడీపీ కేవలం 6స్థానాలు (శ్రీకాకుళం జిల్లాలో 2 , విశాఖపట్నం జిల్లాలో 4) గెలిచింది. దీనితో టీడీపీ కంచుకోట లో వైసీపీ పాగా వేసిందీ. ఎలాగైనా ఉత్తరాంధ్రలో తన పాతవైభావాని తిరిగి పొందాలని టీడీపీ ప్రయత్నం చేస్తోంది. ఉత్తరాంధ్రలో తమకు ఉన్న స్థానాలతోపాటు మిగిలిన స్థానాలు కూడా గెలవాలని వైసీపీ ప్రయత్నాలు చేస్తోంది.

– సనపల నర్సింహులు, సీనియర్ జర్నలిస్ట్

ఉత్తరాంధ్ర నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచిన సీపీఐ, సీపీఎం నాయుకులు.

1. కె గోవిందరావు, అనకాపల్లి నుంచి 4 సార్లు (సీపీఐ)
2. జి దేవుడు చింతపల్లి నుంచి 2 సార్లు (సీపీఐ)
3. మానం ఆంజనేయులు, పెందుర్తి నుంచి ఒక్కసారి (సీపీఐ)
4. ఎం పిచ్చయ్య పాయకరావుపేట నుంచి ఒక్కసారి (సీపీఐ)
5. పి వెంకటరమణ కోండకర్ల నుంచి ఒక్కసారి (సీపీఐ)
6. ఎం వీరభద్రం పరవాడ నుంచి ఒక్కసారి (సీపీఐ)
7. పోతిన సన్యాసి రావు, విశాఖపట్నం 2 నుంచి ఒక్కసారి (సీపీఎం)
8. ఎస్ ఆర్ టీపీ రాజు సాలూరు నుంచి ఒక్కసారి (సీపీఐ)
9. కె లక్ష్మణమూర్తి నాగురు నుంచి ఒక్కసారి (సీపీఎం)

అరకులో త్రిముఖ పోటీ

'ఇండియా' వైపే గిరిజనం మొగ్గు

అరకు పార్లమెంటు ఎన్నిక త్రిముఖ పోటీ నెలకొంది. అడవి బిడ్డల హక్కుల పరిరక్షణ, మన్యంలో మౌలికవసతుల కల్పన, కార్పొరేట్ల పరం కాకుండా అటవీ సంపదకు రక్షణ వంటి అంశాలకు ఎన్నికల వేళ ప్రాధాన్యత ఏర్పడింది. అరకు స్థానం కమ్యూనిస్టులకు కంచుకోట. ఇక్కడ నుంచి ఇండియా కూటమి తరఫున పోటీ చేస్తున్న సీపీఎం అభ్యర్థి అప్పల నర్సాను గెలిపించేందుకు గిరి జనం నడుం బిగించారు. 2008లో నియోజకవర్గాల పునర్విభజన క్రమంలో భద్రాచలం లోక్‌సభ నియోజకవర్గాన్ని రద్దు చేసి, దాని స్థానంలో అరకు లోక్‌సభ నియోజకవర్గాన్ని ఏర్పాటు చేశారు. దీన్ని ఎస్టీలకు రిజర్వ్ చేశారు. ఈ నియోజకవర్గం నాలుగు జిల్లాలు... శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాలలో విస్తరించివుంది. భౌగోళికంగా చాలా పెద్ద నియోజకవర్గం. పాలకొండ నుంచి రంపచోడవరం వరకు ఉంటుంది. ఈ నియోజకవర్గ పరిధిలోని ఏడు శాసనసభ నియోజకవర్గాల్లో ఆరు ఎస్టీలకు, ఒకటి ఎస్సీలకు రిజర్వు స్థానాలు. అరకు (ఎస్టీ)లో 2,45,489 మంది అర్హులైన ఓటర్లు ఉన్నారు. పాడేరు (ఎస్టీ)లో 2,48,387 మంది, పాలకొండ (ఎస్టీ)లో 1,95,020 మంది, రంపచోడవరం (ఎస్టీ)లో 2,77,317 మంది, సాలూరు (ఎస్టీ)లో 2,04,489 మంది, కురుపాం (ఎస్టీ)లో 1,94,114 మంది, పార్వతీపురం (ఎస్సీ)లో 1,89,817 మంది చొప్పున ఓటర్లు ఉన్నారు. సార్వత్రిక ఎన్నికల నాల్గో దశలో భాగంగా ఈనెల 13న అరకు లోక్‌సభ స్థానానికి పోలింగ్ జరగనుంది.

ఎర్రజెండా నీడలో...

అరకు లోక్‌సభ స్థానం పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాలు ఎర్రజెండా నీడలో ఉంటాయి. 1994లో, 2004లో చింతపల్లిలో సీపీఐ తరపున పోటీ చేసిన గొడ్డేటి దేముడు ఎన్నికయ్యారు. కురుపాలో సీపీఎం అభ్యర్థి కోలక లక్ష్మణమూర్తి గెలిచారు. ఒకప్పటి భద్రాచలం పార్లమెంటు స్థానంలో అత్యధిక భాగం ఉన్న ఈ నియోజకవర్గంలో రెండుసార్లు వామపక్షాలు బలపరిచిన సీపీఎం ఎంపీగా మీడియం బాబురావు గెలుపొందారు. పార్వతిపురం, సీతంపేట, పాడేరు, రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో గిరిజన ప్రజల సమస్యలపై అణునిత్యం వామపక్షాలు పోరాటం చేస్తూనే ఉన్నాయి. గిరిజన ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కల్పించాలని, ఏజెన్సీలో మారుమూల గిరిజన గ్రామాలకు రవాణాతో పాటు తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కోసం ఐటీడీఏల వద్ద వామపక్ష ఉద్యమాలతో గిరిజనలు మమేకమయ్యారు. విశాఖ ఏజెన్సీలో బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా, లాటరైట్‌తోపాటు సహజ వనరులను దోచేస్తున్న కార్పొరేట్‌లకు వ్యతిరేకంగా గిరిజనం పెద్ద ఎత్తున పోరాతున్నారు.

13 మంది పోటీ...

అరకు నుంచి లోక్‌సభకు మొత్తం 13 మంది పోటీ చేస్తున్నారు. వీరిలో ఇండియా కూటమి బలపర్చిన సీపీఎం అభ్యర్థి పాచిపెంట అప్పల నర్సా, వైసీపీ అభ్యర్థి గుమ్మ తనుజారాణి, ఎన్డీయే కూటమి బలపర్చిన బీజేపీ అభ్యర్థి కొత్తపల్లి గీత, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి అవశ్యలహరి, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి బి చంటి, భారత్ ఆదివాసి పార్టీ అభ్యర్థి ఎం.రాజా బాబు, ఇండియా ప్రజాబంధు పార్టీ అభ్యర్థి వి.నిరీక్షన్, తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ అభ్యర్థి జల్లి రాంబాబు ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు, పాలక రంజిత్ కుమార్, మండల గిరిధర్ రావు, అతిథి, సమ్మిరెడ్డి బాలకృష్ణ పోటీ చేస్తున్నారు.

గత ఎన్నికల్లో గెలుపోటములు...

నియోజకవర్గాల పునర్విభజన తర్వాత అరకు పార్లమెంట్ నియోజకవర్గంగా ఏర్పడిన క్రమంలో 2009లో తొలిసారి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వైరిచర్ల కిశోర్ చంద్రదేవ్... సీపీఎం అభ్యర్థి మీడియం బాబురావుపై గెలుపొందారు. అరుకు నుంచి తొలి ఎంపీగా నిలిచారు. 2014 రాష్ట్ర విభజన తర్వాత జరిగిన ఎన్నికల్లో సీపీఎం అభ్యర్థి మీడియం బాబురావు, కాంగ్రెస్ అభ్యర్థి వైరి చర్ల కిశోర్ చంద్రదేవ్, టీడీపీ అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి పై వైసీపీ అభ్యర్థి కొత్తపల్లి గీత గెలుపొందారు. 2019లో సీపీఐ మాజీ ఎమ్మెల్యే గొడ్డేటి దేముడు కుమార్తె గొడ్డేటి మాధవి వైసీపీ తరపున పోటీ చేశారు. టీడీపీ అభ్యర్థి కిశోర్ చంద్రదేవ్‌ను ఓడించారు. 2019 ఎన్నికల్లో 10,74,538 ఓట్లు పోలయ్యాయి. ఏజెన్సీలో 74.034 శాతం పోలింగ్ నమోదైంది. తాజా ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరగవచ్చన్న అంచనా ఉంది.

విశాలాంధ్ర బ్యూరో – విశాఖపట్నం

రాజకీయాంశంగా కొల్లేరు

పట్టించుకునే నాథుడే కరువు

రాజకీయ లబ్ధికి నేతల అగచాట్లు

ప్రతిసారి ఎన్నికల్లో కొల్లేరు సమస్య పార్టీలకు రాజకీయాంశంగా మారుతోంది.కొల్లేరు సమస్య పరిష్కరమే తమ ధ్యేయమని ప్రకటనలు చేస్తారు. ఎన్నికల తర్వాత కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నాం.... సమస్య పరిష్కరమవుతుందని నమ్మిస్తారు కానీ ఇప్పటి వరకు జరిగినదేమీలేదు. త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ సమస్యను ఉపయోగించుకొని రాజకీయంగా లబ్ధి పొందాలని నాయకులు భావిస్తున్నారు. నాయకుల మాయ మాటలను గమనించే కొల్లేరు ప్రజలు ఈసారి ఏ పార్టీ కి అండగా ఉంటారో వేచి చూడాలి. 2014 ఎన్నికలప్పుడు భీమవరంలో నిర్వహించిన సభా వేదిక నుంచి నరేంద్ర మోదీ కొల్లేరు ప్రజలకు ఇచ్చిన హామీ అమలునకు చేసినదేమీ లేదు... ఇప్పుడు మళ్లీ అదే ప్రచారంతో కొల్లేరు ప్రజలను తీవ్ర వంచనకు గురి చేస్తున్నారు. కొల్లేరు సరస్సు గురించి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకున్న దాఖలాలు లేవు. కొల్లేరు సమస్య అపరిష్కృతంగానే ఉంది. ఏలూరు, పశ్చిమ ఉమ్మడి గోదావరి జిల్లాలో మొత్తం ఐదు నియోజకవర్గాలను ప్రభావితం చేసే 77,138వేల ఎకరాల్లో కొల్లేరు ప్రాంతం విస్తరించి ఉంది. 120కి పైగా గ్రామాల్లోని ఐదు లక్షల పైబడి జనాభా కొల్లేరుపై ఆధారపడి జీవిస్తోంది. సంప్రదాయ వ్యవసాయం, వేట సాగిస్తూ అక్కడి ప్రజలు జీవనోపాధి పొందేవారు.

2006లో కాంగ్రెస్ ప్రభుత్వమే కొల్లేరు ఆపరేషన్ పేరుతో చెరువుగట్లను ధ్వంసం చెయ్యడంతో ప్రజలకు సాగు,వ్యవసాయం చేసుకునేందుకు భూమి గానీ, ఉపాధిగానీ లేకుండా పోయింది. వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయి 7 వేల ఎకరాలు అదనంగా కొట్టేసిన భూమి,14 వేల ఎకరాలు, జిరాయితీ భూముల్లోని మొత్తం 21 వేల చెరువులను సైతం ధ్వంసం చేసిన అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లిగవ్వ పరిహారం ఇవ్వలేదు. దీన్ని ఆసరాగా తీసుకుని రాజ కీయ నాయకులు రాజకీయ హామీగానే మార్చారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కొల్లేరును 5వ కాంటూరు నుంచి 3 వ కాంటూరుకు కుదించి తమకు న్యాయం చేయాలని కొల్లేరు ప్రజలు అన్ని రాజకీయ పార్టీలకు చెప్పడం మినహా ఆచరణలో మాత్రం అంతంత మాత్రంగానే ఉంది. ప్రతిసారి ఎన్నికల్లో రాజకీయ నాయకులు హామీ ఇవ్వడం మినహా తమ పార్టీ అధికారంలో కొచ్చాక మేము మీ జీవన విధానాన్ని మారుస్తామని చెప్పడం కొల్లేరు ప్రజలను వంచించడం పరిపాటే కానీ తరచూ ఎన్నికల్లో ఈ రకంగా చెప్పడం మినహా ఆచరణలో మాత్రం కనిపించడం లేదని చెప్పవచ్చు. కొల్లేరు అభయారణ్యం 5 నుంచి 3 వ కాంటూరు కు తగ్గిస్తామనీ, కొల్లేరు ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని కేంద్రంలో ప్రభుత్వం మాదే అని కొల్లేటి పెద్దింటి అమ్మవారు మీద ఒట్టేసి చెబుతున్నా అని బీజేపీ అభ్యర్థి డా॥ కామినేని శ్రీనివాస్ ఎన్నికల ప్రచారంలో చెపుతూ ప్రజలను మరోసారి మోసగించేందుకు ప్రయత్నిస్తున్నారు.

నాయకులకు ఎన్నికలలో మాత్రమే కొల్లేరు గుర్తుకు వస్తుందని విమర్శిస్తున్నారు. ఇటీవల కామినేని ప్రత్యక్ష రాజకీయాల్లో లేకపోయినా కేంద్రంలో బీజేపీ అధికారం వున్నప్పటికీ ఆ ఊసే ఎత్తలేదు. 2019 ఎన్నికల్లో వైసీపీ అధినేత వై ఎస్ జగన్‌మోహన్ రెడ్డి కైకలూరు పాదయాత్రలో భాగంగా కొల్లేరుకు పూర్వ వైభవం తీసుకొస్తాం, కొల్లేరు సరస్సును రీసర్వే చేస్తామని, మిగులు భూములు పంపిణీ చేస్తామని, కొల్లేరు లో రెగ్యులేటర్ నిర్మాణం చేస్తానని ప్రకటించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన కొత్తలో అధికారులు కొంత కాలం రీ సర్వే అని హడావుడి చేశారు. ఆ తరువాత దాని ఊసే ఎత్తలేదు. ఎన్నికలు వస్తున్నాయని ప్రభుత్వం కొల్లేరు అభయారణ్యంలో మాత్రం అక్కడక్కడ చేపల చెరువులు తవ్వించింది.

విశాలాంధ్ర – కైకలూరు

మతతత్వ బీజేపీ ఓటమి ఖాయం

రాష్ట్రానికి ప్రథమ శత్రువు మోదీ

బండి వెంకటేశ్వరరావు ప్రచారంలో నారాయణ

విశాలాంధ్ర-ఏలూరు: రానున్న ఎన్నికలలో మతతత్వ బీజేపీ ఓటమి ఖాయమని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు, ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్య విజయాన్ని కాంక్షిస్తూ నారాయణ ఏలూరులో బుధవారం రోడ్‌షో నిర్వహించారు. రోడ్‌షోకు ప్రజల నుండి అపూర్వస్పందన లభించింది. రోడ్డు షో స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయం నుండి పాత బస్టాండ్ వంతెన, వాసవీ సిల్క్స్, బిర్లా భవన్ సెంటర్, మెయిన్ బజార్, బంగారు షాపుల రోడ్డు, కుండీ సెంటర్, పెద్ద పోస్ట్ ఆఫీస్, రామకోటి, వైఎంహెచ్ఏ హాలు రోడ్డు మీదుగా తిరిగి నగర పాలక సంస్థ కార్యాలయం వద్దకు చేరుకుంది. రోడ్‌షోలో వ్యాపారస్తులను, చిరు వ్యాపారులను, ఆటో కార్మికులను, మెయిన్ బజార్‌లోని బంగారు నగల వ్యాపారస్తులను కలిసి ఇండియా కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని నారాయణ అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో జరిగిన సభలకు సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య అధ్యక్షత వహించారు. నారాయణ మాట్లాడుతూ నియంతృత్వ మోదీ ప్రభుత్వం బారి నుంచి రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడాలన్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో బీజేపీ ఓటమి ఖాయంగా కనిపిస్తోందని, అక్కడ 150 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని అన్నారు. ఓటమి భయంతో మోదీ దక్షిణాది రాష్ట్రాల్లో అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. మతతత్వ రాజకీయాలు రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయావకాశాలు తగ్గిపోతున్నందున తాళిబొట్లు చూపిస్తూ హిందువులను రెచ్చగొడుతున్నారని ధ్వజమెత్తారు. నిన్నటి వరకు చెట్టపట్టాలు వేసుకుని తిరిగిన జగన్, మోదీ ఇప్పుడు పరస్పరం నిందారోపణలకు దిగుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్‌ను అత్యంత అవినీతిపరుడైన మోదీ విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ఉక్కు పరిశ్రమ సహా విభజన హామీలు ఇవ్వలేదని, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను జగన్ అమ్మేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ కు రాజధాని లేకుండానే ముఖ్యమంత్రి జగన్ ఐదేళ్లు పాలన చేశారని నిందించారు. ఏపీకి మోదీ ప్రధాన శత్రువు అన్నారు. ఓటు అనే ఆయుధంతో ఎన్డీఏ కూటమిని, వైసీపీని ఓడించాలని పిలుపునిచ్చారు. సీపీఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావుకు కంకి కొడవలి గుర్తుపై, ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్యకు హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ మాట్లాడుతూ రాష్ట్రం, దేశాన్ని కాపాడుకోవడానికి ఇండియా కూటమి అభ్యర్థులకు విజయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. మతోన్మాదులను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. మోడీ మరోసారి గెలిస్తే మనువాద సంస్కృతిని ప్రవేశపెట్టి మతాల మధ్య, కులాల మధ్య చిచ్చు రేపుతారని, దీనిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రాజనాల రామమోహనరావు మాట్లాడుతూ ఇండియా కూటమి అధికారంలోకి వస్తే తొలి సంతకం ప్రత్యేక హోదా పైనేనన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తామని, నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి, మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ప్రచారంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు దేగా ప్రభాకర్, పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, రాష్ట్ర సమితి సభ్యులు నెక్కంటి సుబ్బారావు, కలిశెట్టి వెంకట్రావు, ఏలూరు జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు, ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్, సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్, ఏఐటీయూసీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుంచే వసంతరావు, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడుపు కన్నయ్య, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ యామిని, సీపీఎం పశ్చిమగోదావరి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాం ప్రసాద్, కళింగ లక్ష్మణరావు, సీపీఎం నగర కార్యదర్శి బి.సోమయ్య, జగన్నాథం, జి.కోటేశ్వరరావు, ఎం.ఇస్సాకు, కాంగ్రెస్ పార్టీ నుండి యోహాను రాజు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కోటేశ్వరరావు ప్రచారానికి ముఠా కార్మికుల రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-విజయవాడ: ఇండియా కూటమి బలపర్చిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి జి.కోటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ నియోజకవర్గ ముఠా కార్మికులు లక్ష రూపాయల విరాళాన్ని కమ్యూనిస్టు పార్టీ నేతలకు అందించారు. వన్‌టౌన్ లెనిన్ భవన్‌లో బుధవారం విరాళం మొత్తాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ద్వారా అందజేశారు. ఏఐటీయూసీ విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు, నగర ముఠా కార్మిక సంఘం అధ్యక్షులు వియ్యపు నాగేశ్వరరావు, కార్యదర్శి శ్రీరామచంద్రమూర్తి, కోశాధికారి బైపిల్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

'బండి' ప్రచారం కోసం రూ.లక్ష విరాళం

విశాలాంధ్ర-ఏలూరు: ఇండియా కూటమి బలపర్చిన ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఎన్నికల నిధికి సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా సమితి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ సీపీఐ జిల్లా సమితి రూ.50వేల చొప్పున మొత్తం రూ.లక్ష విరాళాన్ని అందజేశాయి. ఏలూరు స్ఫూర్తి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో సీపీఐ ఏలూరు అసెంబ్లీ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు, సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్యకు సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు,

రాష్ట్రసమితి సభ్యులు నెక్కంటి సుబ్బారావు, కలిశెట్టి వెంకట్రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాం ప్రసాద్, కళింగ లక్ష్మణరావు, జిల్లా సమితి సభ్యులు మండల నాగేశ్వరరావు, ఉల్లింకల జయకృష్ణ, సనపల శ్రీనివాస్, కోన గొల్లయ్య తదితరులు రూ.50వేల విరాళాన్ని అందజేశారు. అలాగే బీఆర్ అంబేద్కర్ కోనసీమ సీపీఐ జిల్లా సమితి...కార్యదర్శి కే సత్తిబాబు, జిల్లా ఇన్‌ఛార్జి దేగా ప్రభాకర్ ద్వారా మన్నవ కృష్ణ చైతన్యకు రూ.50వేల విరాళం అందించింది. ఈ కార్యక్రమంలో ఏలూరు సీపీఐ అభ్యర్థి బండి వెంటేశ్వరరావు, సీపీఐ రాజోలు ఏరియా కార్యదర్శి డి. రాజేంద్రప్రసాద్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సీహెచ్ తాతాజీ, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్.బుజ్జి బాబు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముడిచెర్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

అభివృద్ధే కోటేశ్వరరావు అజెండా

స్థానికుడికే తమ మద్దతన్న ప్రజలు

సీపీఐ శ్రేణుల ప్రదర్శన అదరహో

విశాలాంధ్ర-విజయవాడ: అభివృద్ధే తన అజెండాగా పనిచేసే జి.కోటేశ్వరరావుకు ఓట్లు వేసి గెలిపించాలని సీపీఐ నేతలు పిలుపునిచ్చారు. ఇండియా కూటమి బలపరిచిన విజయవాడ పశ్చిమ అసెంబ్లీ సీపీఐ అభ్యర్థి కోటేశ్వరరావుకు మద్దతుగా బుధవారం సీపీఐ శ్రేణులు భారీ ప్రదర్శన అదరహో అనిపించింది. భవానీపురం స్వాతి థియేటర్ వద్ద ప్రారంభమైన ర్యాలీ శివాలయం సెంటర్, చర్చ్ సెంటర్, ఊర్మిళా నగర్ మీదుగా కబేళా సెంటర్ వరకు సాగింది. అనంతరం జరిగిన సభలో సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ఏ సమస్య వచ్చినా 'నేను ఉన్నాను' అంటూ వెంటనడిచే స్థానికుడైన కోటేశ్వరరావుకు విజయం చేకూర్చాలని కోరారు. బ్యాంకులకు వేలకోట్లు ఎగనామం పెట్టిన వారికి అవకాశం ఇస్తే ప్రజల్ని మరింత దోపిడీ చేస్తారని హెచ్చరించారు. బీజేపీ... సబ్‌కా సాత్, సబ్‌కా వికాసం అంటూనే మణిపూర్‌లో 155 చర్చిలను కూలగొట్టిందన్నారు. వికసిత్ భారత్ అని చెపుతూ మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం సంక్షేమం ముసుగులో అభివృద్ధిని నిర్వీర్యం చేసిందన్నారు. రాజకీయ అవకాశవాది చంద్రబాబు... రాష్ట్ర అభివృద్ధి కోసమే ఎన్డీఏలో చేరానని చెప్పటం బూటకమని ధ్వజమెత్తారు. పారాచూట్‌లో దిగిన వారికి కాకుండా మన మధ్య ఉండే వ్యక్తి ఎవరో ఆలోచన చేసి ఓట్లు వేయాలని ప్రజలకు సూచించారు. ఈ ప్రాంతంలో అండిమాని బ్రహ్మయ్య, పాపారత్నం ఆ తరువాత కోటేశ్వరరావు కార్పొరేటర్లుగా భవానీపురం, విద్యాధరపురం, అమ్మవారి గుడి తదితర ప్రాంతాలను అభివృద్ధి చేశారని వివరించారు.

కోటేశ్వరరావు మాట్లాడుతూ తాను కార్పొరేటర్‌గా ప్రజలకు సేవలు అందించానన్నారు. ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే చట్టసభలో ప్రజాసమస్యలను ప్రస్తావించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. 'కంకి-కొడవలి' గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. విజయవాడ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వల్లూరు భార్గవ్ 'హస్తం' గుర్తుపై ఓట్లు వేయాలని కోరారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సీహెచ్.కోటేశ్వరరావు, రావులపల్లి రవీంద్రనాథ్, పెన్మెత్స దుర్గాభవాని, ఇన్సాఫ్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అప్సర్, సీపీఐ విజయవాడ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు పాల్గొన్నారు.

ఆద్యంతం ఆకట్టుకున్న ఎర్రసైన్యం క్రమశిక్షణ

కోటేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ కమ్యూనిస్టు శ్రేణులు నిర్వహించిన ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది. డీజే సౌండ్లతోను, ఎర్రచీరలు ధరించిన మహిళలు, ఆ వెనుక రెడ్‌షర్ట్ వలంటీర్లు అద్భుత ప్రదర్శనలిచ్చారు.రెండు వరుసల్లో ఎంతో క్రమశిక్షణతో కార్యకర్తలు ముందుకు సాగారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, ఒడిదుడుకులు లేకుండా ఎర్ర గొడుగులు, ఎర్ర టోపీలు, బ్యాడ్జీలు ధరించి కదులుతున్న ఎర్రసైన్యం ప్రవాహాన్ని ప్రజలు ఆసక్తిగా తిలకించారు.

మోదీ రోడ్ షో

పాల్గొన్న చంద్రబాబు, పవన్

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: విజయవాడ నగరంలో ఎన్‌డీఏ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ భారత ప్రధాని మోదీ, టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్ రోడ్ షో నిర్వహించారు. రెండు రోజుల ఎన్నికల ప్రచార నిమిత్తం రాష్ట్రానికి విచ్చేసిన మోదీ బుధవారం రాత్రి 7 గంటల నుంచి గంట పాటు విజయవాడలో రోడ్ షోలో పాల్గొన్నారు. గన్నవరం విమానాశ్రయం నుంచి నేరుగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంకు చేరుకున్న ప్రధాని, అక్కడ నుంచి బెంజిసర్కిల్ వరకు ప్రజలకు అభివాదం చేస్తూ సాగారు. ఓపెన్ టాప్ వాహనంలో ప్రధాని మోదీతో పాటు చంద్రబాబు, పవన్ కల్యాణ్ మాత్రమే ఉన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు పోటీ చేసే అభ్యర్థులెవరికీ ఆ వాహనంలో అవకాశం దక్కలేదు. అలాగే బీజేపీ రాష్ట్ర, జాతీయ నేతలకు కూడా ఆ వాహనంలో చోటు లభించలేదు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ మోదీకి చెరో వైపు నిల్చొని ప్రజలకు అభివాదం చేస్తూ రోడ్ షో నిర్వహించారు. వీరి వాహనానికి ముందు బీజేపీ, రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమికి చెందిన మేనిఫెస్టోల్లోని హామీలకు చెందిన ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి మూడు పార్టీలకు చెందిన శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా విజయవాడ నగరంలోని మూడు నియోజకవర్గాల నుంచి మోటారు సైకిళ్ల ర్యాలీలు చేపట్టారు. విజయవాడ పార్లమెంటు అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని), తూర్పు, సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థులు గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు భారీగా జన సమీకరణ చేశారు. అలాగే విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి కూడా మోదీ రోడ్ షో సందర్భంగా బీజేపీ శ్రేణులను భారీగా తరలించారు. మోదీ రోడ్ షోను పురస్కరించుకుని ఉదయం నుంచే బందరు రోడ్డును పూర్తిగా స్వాధీనం చేసుకున్న పోలీసులు, భారీ బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు. రోడ్డుకు రెండు వైపులా బారికేడ్‌లు నిర్మించి మోదీ వాహనం వారికి కనీసం 50 అడుగుల దూరంలో ఉండేలా ఏర్పాట్లు చేశారు. అమరావతి రైతులు, మహిళలు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

నగరాభివృద్ధి కమ్యూనిస్టులకే సాధ్యం

ధనరాజకీయాలను ఓడించండి

ఎన్నికల ప్రచారంలో హరినాథ్‌రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి: నగరం అభివృద్ధి చెందాలంటే కమ్యూనిస్టులకే సాధ్యమవుతుందని, కంకి కొడవలి గుర్తుకు ఓటేసి ఇండియా కూటమి బలపరిచిన తిరుపతి అసెంబ్లీ సీపీఐ అభ్యర్థి పీ మురళికి విజయం చేకూర్చాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పి.హరినాథ్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శ్రీనివాసం సమీపంలోని ఆంజనేయస్వామి గుడి వీధి నుంచి పెద్దకాపు లే అవుట్, మల్లాయగుంట కట్ట, నవాబు పేట, చిన గంగమ్మ గుడి వీధి, సున్నపు వీధి, బండ్ల వీధి గ్రూప్ థియేటర్ ఏరియా తదితర ప్రాంతాల్లో బుధవారం ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచిపెట్టారు. మురళిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ ధన రాజకీయాలను ఓడించి ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల కోసం నిరంతరం పోరాడే కమ్యూనిస్టు అభ్యర్థి మురళి కంకి కొడవలి గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు తిరుపతిలో మౌలిక వసతుల కోసం సుదీర్ఘకాలం ఎర్రజెండా నాయకత్వాన పోరాటాలు చేసిన ఫలితంగానే నేటి పాలకులు ఉడతా భక్తిగా అభివృద్ధి చేసి గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. ప్రజల పక్షాన పోరాడుతున్న వ్యక్తిని అసెంబ్లీకి పంపించడంతో ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు వీలవుతుందన్నారు. సీపీఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారం సాయంత్రం వరకు కొనసాగింది. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ రామానాయుడు, చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు, తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యుడు చిన్నం పెంచలయ్య కే రాధాకృష్ణ, బీ నదియా, జీ శశి కుమార్, కాంగ్రెస్ నేత మాగంటి గోపాల్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే శివారెడ్డి, ఎస్.డి.రవి, ఎం. రామకృష్ణ, వైఎస్.మణి ,శివ, మహేశ్, చంద్ర మంజుల, నవీన్, సంగీతం గుర్రప్ప, జే నాగరాజు, కాలయ్య, ఓం రాజ్ హరికృష్ణ, వినయ్ పాల్గొన్నారు.

'ఇండియా'తోనే ప్రగతి: ముప్పాళ్ల

విశాలాంధ్ర-పొన్నూరు : ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్ర, దేశ ప్రగతికి తోడ్పడాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సీపీఐ కార్యాలయంలో బుధవారం ఆ పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ల మాట్లాడుతూ, దేశ సహజ వనరులు తన సహచరులకు కట్టబెట్టి విధ్వంసానికి మోదీ అడుగులు వేస్తున్నారని ధ్వజమెత్తారు. రాబోయే రోజుల్లో ప్రజలపై పెనుభారాలు మోపి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. 140 కోట్ల మంది దేశ ప్రజల భవిష్యత్‌తో పాటు రాష్ట్రంలో ఐదు కోట్ల మంది ప్రజల భవిష్యత్ బాగుపడాలంటే ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మోదీ మూడోసారి ప్రధానమంత్రి అయితే, కార్మిక హక్కులు, రైతు హక్కులతోపాటు ముస్లిం మైనారిటీ హక్కులను కాలరాస్తారని పేర్కొన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చి నియంతృత రాజ్యాంగాన్ని అమలుపరిచే దిశగా మోదీ సర్కార్ సిద్ధమైందని ఆరోపించారు. దేశంలో మోదీ సర్కార్‌ను రాష్ట్రంలో జగన్ విధ్వంస ప్రభుత్వాన్ని ఓడించేందుకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి రంగారెడ్డి, బాపట్ల, పొన్నూరు నియోజకవర్గాల కార్యదర్శులు జెల్ది భాగ్యశ్రీ, ఆరేటి రామారావు, గేయ రచయిత దేవరకొండ శ్రీనివాస్, గుంటూరు ఏడుకొండలు, పాతిబండ్ల రాజు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే

'జంగాల' ప్రచారానికి ప్రజామద్దతు

విశాలాంధ్ర-గుంటూరు: గుంటూరు శివారు ప్రగతి నగర్‌లో ఇండియా కూటమి బలపరచిన గుంటూరు పార్లమెంట్ సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేస్తూ ఓట్లు అభ్యర్థించారు. ప్రజల పక్షాన ఉంటూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసేది కమ్యూనిస్టులే అని అన్నారు. కంకి కొడవలి గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇండియా కూటమితోనే ప్రగతి నగర్ అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రచారంలో దూసుకుపోతున్న జంగాలకు అడుగడుగునా ప్రజల నుంచి పెద్దఎత్తున మద్దతు లభించింది. సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, ప్రగతి నగర్ కన్వీనర్ నూతలపాటి వెంకటేశ్వరరావు, సీపీఐ నగర కమిటీ సభ్యులు రావుల అంజిబాబు, చైతన్య, అంకమ్మ, అప్పమ్మ, ఏసు, మురళి, విజయ, శంషాద్, మహబూబ్ పాల్గొన్నారు.

'ఇండియా'ను గెలిపించండి... అభివృద్ధి చేస్తాం

పత్తికొండ అసెంబ్లీ సీపీఐ అభ్యర్థి పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర-పత్తికొండ : ఇండియా కూటమిని గెలిపిస్తే... అభివృద్ధి చేసి చూపిస్తామని ఇండియా కూటమిలోని పత్తికొండ అసెంబ్లీ సీపీఐ అభ్యర్థి పి.రామచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య తెలిపారు. బుధవారం మండలంలోని చిన్నహుల్తి గ్రామంలో ఇంటింటికి తిరిగి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియా కూటమిని గెలిపించినట్లయితే నియోజకవర్గ అభివృద్ధితో పాటు హంద్రీనీవా ద్వారా 106 చెరువులకు నీళ్లు నింపుతామన్నారు. కుడి, ఎడమ కాలువ పనులను పూర్తిచేసి పంట పొలాలకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రామచంద్రయ్యకు కంకి-కొడవలి గుర్తుకు, కర్నూలు పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్‌కు హస్తం గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి శెట్టి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థి 'వసంత' అనుచరుడి ఇంట్లో నోట్ల కట్టలు

రూ.కోటి స్వాధీనం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): రూరల్ మండలం గొల్లపూడిలో నోట్ల కట్టలు దొరికాయి. ఎన్డీయే కూటమి బలపరిచిన మైలవరం టీడీపీ అభ్యర్థి వసంత కృష్ణప్రసాద్ అనుచరుడు అలూరు సురేశ్ ఇంట్లో ఎన్నికల అధికారులు, పోలీసులు బుధవారం రాత్రి సోదాలు చేశారు. పక్కా సమాచారంతో సోదాలు కొనసాగాయి. రూ.కోటి స్వాధీనం చేసుకున్నారు. పెద్దఎత్తున నోట్ల కట్టలు ఉన్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తనిఖీల సమయంలో ఎన్నికల అధికారి, వీడియోగ్రాఫర్ బయటే ఉండటంపై అనుమానాలకు తావిస్తోంది. ఎన్నికల అధికారి సుధా మాట్లాడుతూ పోలీసులు ఇచ్చిన సమాచారంతో సురేశ్ ఇంట్లో సోదాలు చేశామని చెప్పారు. రూ.కోటి నగదు దొరికినట్లు వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని చెప్పారు.

Printed & published by Edupuganti Nageswara Rao on behalf of Visalaandhra Vignana Samithi, Printed at Visalaandhra Press, Chandram Buildings, Machavaram, Vijayawada, Andhra Pradesh. Published at Visalaandhra Vignana Samithi, 33-22-2, Visalaandhra Road, Chuttugunta, Vijayawada - 520004, Andhra Pradesh. EDITOR : R.V. RAMARAO. RNI No. 1138/57, Postal: Regd. No.VJA: VJ/042/2024-26, Phones : Editorial :2430220, Manager : 2431301, Fax No. 0866 2431780, E-Mail : ap.visalaandhra@gmail.com.

Format C-1

(for candidate to publishi in News papers,TV)

This may be published in Newspapers and TV form the day following the last date for withdrawal of candidature and upto two days beforethe date of poll

Declaration about criminal cases

(As the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No.536of2011(PublicInterest Foundation & Ors. Vs.Union of India &Anr.)

Name and address of candidate: **CHINA RAJAPPA NIMMAKAYALA**
Dr.No.2-258/1, Opp: Medicover Hospital, Atchampeta Village, Samalkota Mandal, Kakinada District, Andhra Pradesh- 533 005

Name of political party : **TELUGU DESAM PARTY**
(Independent candidates should write "Independent" here)

Nameof Election : **Legislative Assembly, Andhra Pradesh**

Name of Constituency : **39- PEDDAPURAM ASSEMBLY CONSTITUENCY**

I, **CHINA RAJAPPA NIMMAKAYALA** (name of candidate),
acandi date for the above mention edelection, declare for publicin formation the following details about my criminal antecedents:

a)	FIR No. with name and address of Police Station concerned	FIR No. 41/2023 of Biccavolu PS	FIR No. 161/2022 of Amadalavalasa PS	FIR No. 162/2022 of Amadalavalasa PS
(b)	Case No. with Name of the Court	Crime No. 41/2023 of Anaparthi	Crime No. 161/2022 of AJFCM COURT, Amadalavalasa	Crime No. 161/2022 of AJFCM COURT, Amadalavalasa
(c)	Section(s) of concerned Acts/ Codes involved (give no. of the Section, e.g. Section of IPC, etc.).	U/Sec 143,353 R/W34 IPC	U/Sec 188, 34, 341 IPC	U/Sec 151 CRPC
(d)	Brief description of offence	Unlawful Assembly	Disobedience Criminal Intimidation.	Arrest to prevention of commission of cognizable offence.
(e)	Whether charges have been framed (mention YES or NO)	NO	NO	NO
(f)	If answer against (e) above is YES, then give the date on which charges were framed	Not Applicable	Not Applicable	Not Applicable
(g)	Whether any Appeal/ Application for revision has been filed against the proceedings (Mention YES or NO)	NO	NO	NO
a)	FIR No. with name and address of Police Station concerned	FIR No. 277/2022 of Undi PS	FIR No. 354/2022 of Prakash nagar PS Rajamahendravaram	FIR No. 276/2022 of Undi PS
(b)	Case No. with Name of the Court	Cr.No.277/2022 AJFCM Bhimavaram	Cr.No. 354/2022 AJFCM	Cr.No.276/2022 AJFCM Bhimavaram
(c)	Section(s) of concerned Acts/ Codes involved (giveno. of the Section, e.g. Section . of IPC, etc.).	U/Sec. 188, 341, 143, R/W 149 IPC	U/Sec. 151 Cr.P.C.	U/Sec 188, 341, 353, 332, 143, 144, 147, 148 R/W 149 IPC U/Sec. 32 of Indian Police Act 1861 of Undi Police Station, W.G. Dist.
(d)	Brief description of offence	Disobedience causes obstruction.	Arrest to prevention of commission of cognizable offence.	Disobedience causes obstruction of public servant & etc
(e)	Whether charges have been framed (mention YES or NO)	NO	NO	NO
(f)	If answer against (e) above is YES, then give the date on which charges were framed	Not Applicable	Not Applicable	Not Applicable
(g)	Whether any Appeal/ Application for revision has been filed against the proceedings (Mention YES or NO)	NO	NO	NO
a)	FIR No. with name and address of Police Station concerned	FIR No. 104/2021 of Kotananduru PS	FIR No. 215/2021 of Port PS, Kakinada	FIR No. 46/2020 of Visakha Port PS
(b)	Case No. with Name of the Court	Crime No. 104/2021 of AJFCM, Tuni	Crime No. 215/2021 of 6th AJFCM, Kakinada	Crime No. 46/2020 of 7th Metropolitan Magistrate Court Visakhapatnam
(c)	Section(s) of concerned Acts/ Codes involved (give no. of the Section, e.g. Section . of IPC, etc.).	Cr.No. 104/2021 U/Sec. 188, 269, 270 IPC	Cr.No.215/2021 U/Sec. 447 R/W 34 IPC	Cr.No.46/2020 U/Sec. 151 Cr.P.C.
(d)	Brief description of offence	Disobedience causes obstruction etc.	Criminal Trespass	Arrest to prevention of commission of cognizable offence.
(e)	Whether charges have been framed (mention YES or NO)	NO	NO	NO
(f)	If answer against (e) above is YES, then give the date on which charges were framed	Not Applicable	Not Applicable	Not Applicable
(g)	Whether any Appeal/Application for revision has been filed against the proceedings (Mention YES or NO)	NO	NO	NO
a)	FIR No. with name and address of Police Station concerned	FIR No. 221/2020 of Korukonda PS	FIR No. 230/2020 of Thondangi PS	FIR No. 63/2012 of Gokavaram PS
(b)	Case No. with Name of the Court	Crime No. 221/2020 of 4th AJFCM Rajamahen dravaram	Crime No. 230/2020 of AJFCM, Tuni	Crime No. 63/2012 of 1st AJFCM Rajamahen dravaram
(c)	Section(s) of concerned Acts/ Codes involved (give no. of the Section, e.g. Section. of IPC, etc.).	Cr.No.221/2020 U/Sec. 143, 353, 188, 269, 270 R/W 34 IPC and Sec.2, 3, 4 of ED Act	Cr.No.230/2020 U/Sec. 188, 506, 114, 494 R/W 511 R/W 34 IPC, 3(2) (va) SCST PO Act, 51 (b) Disaster Management Act (DM Act 2005) etc.,	Cr.No.63/2012 U/Sec. 151 Cr.P.C.
(d)	Brief description of offence	Unlawful Assembly outbreak of Covid 19 Epidemic Disease	Disobedience causes obstruction	Arrest to prevention of commission of cognizable offence.
(e)	Whether charges have been framed (mention YES or NO)	NO	NO	NO
(f)	If answer against (e) above is YES, then give the date on which charges were framed	Not Applicable	Not Applicable	Not Applicable
(g)	Whether any Appeal/ Application for revision has been filed against the proceedings (Mention YES or NO)	NO	NO	NO
a)	FIR No. with name and address of Police Station concerned	FIR No. 186/2012 of Sarpavaram PS, Kakinada	FIR No. 47/2011 of Katrenikona PS	FIR No. 98/2011 of Amalapuram Town PS
(b)	Case No. with Name of the Court	Crime No. 186/2012 of 6th AJFCM kakinada	Crime No. 47/2011 JFCM Mummidivaram	Crime No. 98/2011 JFCM Amalapuram
(c)	Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section of IPC, etc.).	U/Sec. 151 Cr.P.C.	U/Sec. 151 Cr.P.C.	U/Sec. 151 Cr.P.C.
(d)	Brief description of offence	Arrest to prevention of commission of cognizable offence	Arrest to prevention of commission of cognizable offence.	Arrest to prevention of commission of cognizable offence.
(e)	Whether charges have been framed (mention YES or NO)	NO	NO	NO
(f)	If answer against (e) above is YES, then give the date on which charges were framed	Not Applicable	Not Applicable	Not Applicable
(g)	Whether any Appeal/ Application for revision has been filed against the proceedings (Mention YES or NO)	NO	NO	NO
a)	FIR No. with name and address of Police Station concerned	FIR No. 22/2010 of Amalapuram PS	FIR No. 34/2007 of D.Hirelal PS. Ananathapuram	Nil
(b)	Case No. with Name of the Court	Crime No. 22/2010 of Principal Junior civil Judge Cum AJFCM Amalapuram	Crime No. 34/2007, AJFCM Rayadurgam	Nil
(c)	Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section of IPC, etc.).	U/Sec. 151 Cr.P.C.	U/Sec. 143, 188, 447, 186, 506 R/W 149 IPC	Nil
(d)	Brief description of offence	Arrest to prevention of commission of cognizable offence.	Unlawful assemble, Disobedience causes obstruction of public servant.	Nil
(e)	Whether charges have been framed (mention YES or NO)	NO	NO	NO
(f)	If answer against (e) above is YES, then give the date on which charges were framed	Not Applicable	Not Applicable	Not Applicable
(g)	Whether any Appeal/ Application for revision has been filed against the proceedings (Mention YES or NO)	NO	NO	NO

(B) Details about cases of convictionforcriminal offences

SL. no.	Name of Court & date (s) of order (s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
	Not Applicable	Not Applicable	Not Applicable
	Not Applicable	Not Applicable	Not Applicable
	Not Applicable	Not Applicable	Not Applicable

* In the case of election to Council of State or Election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency

Peddapuram
Date : 09-05-2024

Sd/- CHINA RAJAPPA NIMMAKAYALA
39-Peddapuram Assembly Constituency, Andhra Pradesh

Format C-1
(for candidate to publish in Newspapers, TV)

Declaration about Criminal Cases:

Name and address of candidate : **DHULIPALLA NARENDRA KUMAR, Door No.4-83, Chintalapudi(V), Ponnur Mandalam, Guntur District, Andhra Pradesh.**

Name of political party: **TELUGU DESAM PARTY**

Name of Election : **AP General Elections 2024**

Name of Constituency: **88-PONNUR Assembly Constituency**

I, **Dhulipalla Narendra Kumar**, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

SL. No.	Name of Court	Case No. and Dated	status of case(s)	Section(s) of Acts concernedand Brief description of offence(s)
1)	V Addl. JCJ Court, Guntur	407/2023 of Arundelpet PS	Sec. 188, 341, 143, 147 r/w 149 IPC	188: Disobedience to order duly promulgated by public servant, 341: wrongful restraint, 143: unlawful assembly, 147: Rioting,
2)	Addl. JCJ Court, Ponnur	224/2023 of Ponnur Town PS	Sec. 143, 146, 147, 188, 341, 427, 452, 353 r/w 149 IPC and Sec. 3 of PDPP Act and Sec. 32 of Police Act.	143: unlawful assembly, 146: Rioting. 147: punishment for Rioting, 188: Disobedience to order duly promulgated by public servant, 341: wrongful restraint, 427:Mischief causing damage, 452: House-trespass after preparation for hurt, assault or wrongful restraint 353: Assault or criminal force to deter public servant from discharge of his duty.
3)	CC No. 507/2023 of Addl. JCJ Court, Ponnur	167/2023 of Ponnur Rural PS	Sec. 143, 341, 188 r/w 149 IPC and 32 PA Act, 1861	143: unlawful assembly, 341: wrongful restraint 188: Disobedience to order duly promulgated by public servant.
4)	Addl. JCJ Court, Ponnur	79/2023 of Ponnur Town PS	Sec. 448, 186 r/w 34 IPC	448: criminal trespass 186: Obstructing public servant in discharge of public functions
5)	VI Addl. JCJ Court, Guntur	6/2023 of Chebrolu PS	151 Cr.P.C.	151 Cr.P.C : Preventive arrest
6)	VI Addl. JCJ Court, Guntur.	341/2022 of PedaKakani PS	Sec. 341, 188, 143 r/w 149 IPC	341: wrongful restraint, 188: Disobedience to order duly promulgated by public servant 143: unlawful assembly
7)	VI Addl. JCJ Court, Guntur	286/2022 of Chebrolu PS	Sec. 143, 147, 148, 427, 324, 384, 506, 109, 307 r/w 149 IPC	143: unlawful assembly, 147: Rioting. 148: Rioting, armed with deadly weapon 427: Mischief causing damage to the amount of fifty rupees. 324: Voluntarily causing hurt by dangerous weapons or means, 384: Extortion. 506: criminal intimidation, 109: Abetment, 307: Attempt to murder
8)	VI Addl. JCJ Court, Guntur	238/2022 of Pedakakani PS	Sec. 143, 341, 352, 353, 504, 506 r/w 149 IPC	143: unlawful assembly,341: Wrongful confinement 352: assault or criminal force otherwise than on grave provocation,353: Assault or criminal force to deter public servant from discharge of his duty 504: Intentional insult with intent to provoke breach of the peace, 506: criminal intimidation.
9)	VI Addl. JCJ Court, Guntur	18/2022 of Chebrolu PS	Sec. 143, 341, 290 IPC	143: unlawful assembly, 341: wrongful restraint 290: public nuisance in cases not otherwise provided for.
10)	Addl. JCJ court, Mangalagiri	924/2021 of Tadepalli PS	Sec. 143, 341, 188, 269, 270 r/w 149 IPC	143: unlawful assembly, 341: Wrongful restraint 188: Disobedience to order duly promulgated by public servant, 269: Negligent act likely to spread infection of disease dangerous to life 270: Malignant act likely to spread infection of disease dangerous to life.
11)	IV Addl. JCJ Court, Guntur.	451/2021 of Kothapet PS	Sec. 143, 341, 353, 188, 269, 283 r/w 149 and 109 IPC	143: unlawful assembly, 341: wrongful restraint 353: Assault or criminal force to deter public servant from discharge of his duty, 188: Disobedience to order duly promulgated by public servant 269:Negligent act likely to spread infection of disease dangerous to life, 283:Danger or obstruction in public way or line of navigation
12)	VI Addl. JCJ Court, Guntur	448/2021 of Old Guntur PS	Sec. 341, 353, 147 r/w 149 IPC, 120(b) IPC	341: wrongful restraint, 353: Assault or criminal force to deter public servant from discharge of his duty, 147: Rioting, 120(b): criminal conspiracy.
13)	IV Addl. Metropolitan Magistrate's Court, Vijayawada	410/2021 of Patamata PS	Sec.188, 267, 269 r/w 34 IPC & Sec. 3 of EDA Act.	188: Disobedience to order duly promulgated by public servant 267: Making or selling false weight or measure 269: Negligent act likely to spread infection of disease dangerous to life.
14)	Addl. JCJ Court, Ponnur.	311/2021 of Ponnur Town PS	Sec. 143, 269, 270, 341 r/w 149 IPC	143: unlawful assembly, 269: Negligent act likely to spread infection of disease dangerous to life 270: Malignant act likely to spread infection of disease dangerous to life., 341:Wrongful restraint.
15)	Addl. JCJ Court, Ponnur	303/2021 of Ponnur Town PS	Sec. 188,269 IPC, Sec.3 of Epidemic Diseases Act 1897 and Sec.51 (b) of Disaster,Management Act, 2005.	188: Disobedience to order duly promulgated by public servant 269: Negligent act likely to spread infection of disease dangerous to life.
16)	V Addl. Metropolitan Session Judge court, Vijayawada.	Crime No. 002/RCO-GNT/ACB/2021 [HO Rc. No. 002/RCO-VGT/2021]	Sec. 13(1) (c) (d) of Prevention of corruption (Amendment) Act, 1988 and Sec. 408, 409, 418, 420, 465, 471, 120-B r/w 34 IPC	13(1) (c) (d) :408: Criminal breach of trust by clerk or servant 409: Criminal breach of trust by public, servant. 418: Cheating with knowledge that wrongful loss may ensue to person whose interest offender is bound to protect, 420: Cheating and dishonestly inducing delivery of property, 465: Forgery, 471: Using as genuine a forged document or electronic record.

(B) Details about cases of Conviction for criminal offences.

SL. No	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
Nil	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

Sd/- DHULIPALLA NARENDRA KUMAR
88-PONNUR Legislative Assembly of Andhra Pradesh State

సాయుధ పోరాట యోధుల స్మారక విగ్రహాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-బషీర్ బాగ్ : తెలంగాణ భూదానయోధులు, సాయుధ పోరాటయోధుల చరిత్రను భావితరాలకు తెలియజేసేందుకు వారి స్మారక, విగ్రహాలను ఏర్పాటు చేయాలని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో రెండు ఎకరాల భూమిని కేటాయించాలని, వారి చరిత్రను పాఠ్యపుస్తకాలలో పొందుపర్చాలని పలువురు వక్తలు అన్నారు. ప్రస్తుతం పాలకులు, రాజకీయ పార్టీలు, నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం తెలంగాణ సాయుధ పోరాటయోధులను వారి చరిత్రను రాజకీయాల కోసం ఉపయోగించుకుంటున్నాయే తప్ప వారికి తగిన గుర్తింపును ఇవ్వడం లేదని వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీ భూదాన్ రామచంద్రారెడ్డి మెమోరియల్ ట్రస్ట్, ఆలిండియా సర్వసేవా సంఘ్ సంయుక్త ఆధ్వర్యంలో 'తెలంగాణ పరోపకారులు, వీరులు, వీరవనితల సంస్మరణ, వారి వారసుల సన్మానసభ బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో జరిగింది. సభకు ఆలిండియా సర్వసేవా సంఘ్ జాతీయ ట్రస్టీ, తెలంగాణ సర్వోదయ మండలి అధ్యక్షులు తోలుపునూరి కృష్ణాగౌడ్ అధ్యక్షత వహించారు. మగ్ధూంమోహియుద్దీన్ కుమారుడు జాఫర్ మోహియుద్దీన్, చాకలి ఐలమ్మ మనుమడు చిట్యాల రామచంద్రం, ఆరుట్ల కమలాదేవి మనుమడు ఆరుట్ల శ్రీకాంత్ రెడ్డి, భీం రెడ్డి నరసింహా రెడ్డి కుమారుడు ప్రభాకర్ రెడ్డి తదితరులను ఆలిండియా సర్వసేవా సంఘ్ జాతీయ అధ్యక్షులు, శ్రీభూదాన్ రామచంద్రా రెడ్డి మెమోరియల్ సంస్థ ట్రస్టీ వెదిరె అరవింద్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సభలో వెదిరె అరవింద్ రెడ్డి ప్రసంగిస్తూ భూదాన్ రామచంద్రా రెడ్డి, రావి నారాయణ రెడ్డి, భీంరెడ్డి నరసింహారెడ్డి, ఆరుట్ల కమలా దేవి, మగ్ధూంమోహియుద్దీన్, చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, సురవరం ప్రతాప్ రెడ్డి తదితర పోరాటయోధుల వారసులతో ఒక ఫోరంను ఏర్పాటు చేసి తెలంగాణ సాయుధ పోరాటయోధుల చరిత్రను భావి తరాలకు అందించేందుకు అవసరమైన చర్యలను రాష్ట్ర ప్రభుత్వానికి సూచిస్తామన్నారు. పోరాటయోధుల చరిత్రను పొందుపరుస్తూ సమగ్ర పుస్తకాన్ని ప్రచురించనున్నట్లు ఆయన వెల్లడించారు. తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జాఫర్ మోహియుద్దీన్ మాట్లాడుతూ మహనీయుల విగ్రహాలను హైదరాబాద్ ఒకే చోట ఏర్పాటు చేయాలన్నారు. చాకలి ఐలమ్మ మనుమడు చిట్యాల రామచంద్రం మాట్లాడుతూ 4400 మంది అమరులైన తెలంగాణ సాయుధ పోరాటాన్ని, దాని నేపథ్యాన్ని భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. ఆరుట్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ఆరుట్ల కమలాదేవి పుట్టిన చంటి బిడ్డను సైతం కుటుంబ సభ్యులకు వదిలిపెట్టారే కానీ పోరాటాన్ని మాత్రం వదిలిపెట్టలేదన్నారు. ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ప్రశ్నించే లక్షణాన్ని ఇచ్చిందే తెలంగాణ సాయుధ పోరాటం, ఉద్యమాలని, ఈ స్ఫూర్తిని నేటితరంలోకి తీసుకుపోవాలన్నారు. ప్రొఫెసర్ గంట జలంధర్ మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల చరిత్రను కనుమరుగు చేసేందుకు కుట్ర జరుగుతున్నదన్నారు. ఆలిండియా సర్వసేవా సంఘ్ కార్యదర్శి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారి మాట్లాడుతూ పేదలకు భూమి దక్కాలనే మహోన్నత లక్ష్యంతో తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నామని, అందులో భాగంగా భూదాన, ప్రభుత్వ భూములలో భూపోరాటం చేస్తున్నామన్నారు. ఆ దిశగా ఇప్పటికే తెలంగాణ పోరాటయోధుల పేరుతో నాలుగు కాలనీలను ఏర్పాటు చేసి వేలాది మంది పేదలకు భూములను పంచామని చెప్పారు. సభలో దత్రపు చందులాల్ పటేల్, అనిగంటి దిలీప్ నేత, తౌలుపునూరి నరేష్, చిట్యాల శ్వేతా తదితరులు పాల్గొన్నారు.

వివిధ వర్గాల మధ్య విద్వేష జ్వాలలు రగిలిస్తున్న బీజేపీ : అజీజ్ పాషా

విశాలాంధ్ర,హైదరాబాద్ : సమాజంలోని మెజార్టీ , మైనారిటీ వర్గాల మధ్య విభేదాలు సృష్టించి బీజేపీ విద్వేష జ్వాలలను రగిలిస్తుందని, ఇది దేశానికి అత్యంత ప్రమాదకరమని సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎంపీ సయ్యిద్ అజీజ్ పాషా ఆందోళన వ్యక్తం చేసారు. హైదరాబాద్, హిమాయత్ నగర్, మఖ్దూమ్ భవన్ మంగళవారం అఖిల భారత తంజీమ్-ఏ-ఇన్సాఫ్ హైదరాబాద్ జిల్లా సర్వసభ్య సమావేశం ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొహమ్మద్ అహ్మద్ ఖాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సయ్యిద్ అజీజ్ పాషా ముఖ్యఅతిథిగా, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి. నరసింహ విశిష్ట అతిథిగా, ఇన్సాఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మునీర్ పటేల్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సయ్యిద్ అజీజ్ పాషా మాట్లాడుతూ దేశంలో ఉన్న అసలు సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకు బీజేపీ విభజన రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. గత 10 ఏళ్లుగా బీజేపీ దేశ ప్రజలకు ఏమి చేసింది, ఏమి చేయబోతుంది అని చెప్పకుండా, కేవలం మైనారిటీలనే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం చేస్తూ మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రయత్నం చేస్తుందని అన్నారు. భారతదేశం అనేది భిన్న విశ్వాసాల ప్రజలు పరస్పర అవగాహనతో కలిసి జీవించే దేశమని ప్రపంచ దేశాలే గుర్తించాయని, అన్ని మతాల పట్ల గౌరవం భారతీయతలో అంతర్భాగమన్న విషయాన్ని ప్రధాని మోదీ గుర్తించలేక పోతున్నారని, ఎన్నికల ప్రచారంలో విద్వేష ప్రసంగాలు చేస్తూ ప్రజల ఐక్యతను దెబ్బతిస్తున్నాడని మండిపడ్డారు. ద్రవ్యోల్బణం గరిష్ట స్థాయికి చేరుకోవడంతోపాటు ఆకలి చావుల్లో భారత్ స్థానం అందరికీ తెలుసున్నాని ఆయన అన్నారు. బీజేపీ మోసాలను, పాపాలను ప్రజలు గమనిస్తున్నారని, ప్రధాని మోదీ దేశాన్ని ఎక్కడికి తీసుకెళ్తున్నారో ప్రజలు చూస్తున్నారని, ఈ లోక్ సభ ఎన్నికల్లో బీజేపీను ఓడించి తరమికొట్టడం ఖాయం అని సయ్యిద్ అజీజ్ పాషా తెలిపారు. ఈ.టి. నరసింహ మాట్లాడుతూ మోదీ నిరంకుశ విధానాల వల్ల దేశ ప్రజలు అన్ని స్థాయిలలో వేధింపులను ఎదుర్కొంటున్నారన్నారు. హైదరాబాద్‌లో ఎన్నికల ప్రచారంలో బీజేపీ, ఎంఐఎం పార్టీలు విషపూరితమైన ప్రసంగాలు చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నారని, శాంతికి భగ్నం కల్పించే బీజేపీ, ఎంఐఎం లకు ఈ లోక్ సభ ఎన్నికల్లో ఓడించి తగిన బుద్ధి చెప్పాలని ఈ.టి. నరసింహ కోరారు.

గడిల పాలన కాదు.. కాంగ్రెస్ పాలన చూడండి

విశాలాంధ్ర,షాద్ నగర్,రూరల్: గతంలో గడిల పాలనను చూశారు.. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలనను చూడండి అని మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి చాల్లా వంశీ చంద్ రెడ్డి అన్నారు. గత పాలనలో స్వేచ్ఛ లేకుండా పోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, జడ్పీటిసి తాండ్ర విశాల హాజరై రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం,కేశంపేట్ మండలం, ఫరూక్ నగర్ మండలం సంగెం, కొండారెడ్డి పల్లె గ్రామంలో లో ఎంపీ అభ్యర్థి చాల్లా వంశీ చంద్ రెడ్డి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ.... ఈ దేశంలో పేదల కోసం ఆలోచించేది ఏకైకంగా కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. పేదల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా నిలబడుతుందని చెప్పారు. ఆరు గ్యారెంటీలలో ప్రజలకు మేలు జరుగుతుంది అని, ఎన్నికల కోడ్ వల్ల కొన్ని సంక్షేమ పథకాలు ఆగిపోయాయని కోడ్ ముగిసిన వెంటనే అర్హులైన ప్రతి లబ్దిదారునికి అన్ని సంక్షేమ పథకాలు అమలు అవుతాయి అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...మాటమీద నిలబడి, ఇచ్చిన మాట కోసం కట్టుబడే మన పాలమూరు బిడ్డ రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 32 వేల ఉద్యోగాలు ఇచ్చారన్నారు.

అన్ని వర్గాలకు సమన్యాయం : ఎమ్మెల్యే వీర్లపల్లి

విశాలాంధ్ర -కొత్తూరు : కాంగ్రెస్ పార్టీ పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం నందిగామ మండలం, మేకగూడ గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ లోని మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని గ్రహించి కారు దిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే శంకర్ కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో మోసపూరితమైన బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుక్య నాయక్, విగ్నేశ్వర్ రెడ్డి, పర్వతాలు ,సత్యనారాయణరెడ్డి, రహీముద్దీన్, మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, హనీఫ్, ఖాదర్, అజీమ్, సలీం, అలీ మియా, జాఫర్ , బురాన్ ,యూసూఫ్, సిద్దిక్, నయూమ్, కమాలత్, దేవేందర్ రెడ్డి, హస్సేన్ , ఖదీర్ , జబ్బార్ , సోను, ఫరీద్, సయీద్, కలీం తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ సభను విజయవంతం చేయండి: దేప

విశాలాంధ్ర, సైదాబాద్: మహేశ్వరం నియోజకవర్గంలో గురువారం జరగబోయే కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ సభను విజయవంతం చేయాలని టిపిసిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీని సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆర్కే పురం డివిజన్ జరిగిన సమావేశంలో భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ ఆయనకు మద్దతుగా సరూర్ నగర్ స్టేడియంలో జరగబోయే సభకు రాహుల్ గాంధీ విచ్చేస్తున్నారని తెలిపారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలంతా పెద్ద ఎత్తున విచ్చేసి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పున్న గణేష్ నేత, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ నేత,బొడ్డుపల్లి మహేందర్, యాదవ రెడ్డి, సురేష్, గోపాల్ రెడ్డి,పగడాల శ్రీశైలం, పురుషోత్తం,సైదులు, కృష్ణ మణికంఠ, శ్రీను, శ్రీకాంత్,జావేద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మురళిగౌడ్ పాదయాత్ర

విశాలాంధ్ర-జూబ్లీహిల్స్ : బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం, శ్రీకృష్ణ నగర్‌లో కంటెస్టెడ్ ఎమ్మెల్యే గుర్రం మురళి గౌడ్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి ప్రచారం చేసి సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేంద్ర అలాగే బిసి నాయకుడు, ప్రజల నాయకుడు అని వారికి అన్ని విధాలాగా గెలిపించి సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ను గెలిపించాలని ప్రజలను కోరారు.

బాధితులను పరామర్శించిన సునీత మహేందర్‌రెడ్డి

విశాలాంధ్ర-కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి రేణుక ఎల్లమ్మ కాలనీ లో మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి నిర్మాణంలో ఉన్న భవనం రిటర్నింగ్ వాల్ అడ్డగోడ కూలి పక్కనే ఉన్న కార్మికులు నివసిస్తున్న రేకుల షెడ్స్ పై పడి 7 మంది మృతి చెందారు. అనంతరం ఈ విషయం తెలుసుకుని మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి కోలన్ హనుమత్ రెడ్డి,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ శోభారాణి , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ,మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి కలిసి సంఘటన స్థలానికి చేరుకొని దిగ్భ్రాంతి, తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా మరణించిన వారి కుటుంబ సభ్యులను, గాయపడిన క్షతగాత్రులను పరామర్శించి ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని,అన్ని విధాలుగా తమ సహాయసహకారాలు అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి,ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, కాంగ్రెస్ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు కడియాల ఇందిరా,సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి,సీనియర్ నాయకులు వెంకటేష్, శ్రీనివాసరావు,యువ నాయకులు కోలన్ బాల్ రెడ్డి,సీనియర్ నాయకులు, యువ నాయకులు,మహిళా నాయకులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచే అష్టలక్ష్మీ దేవాలయ బ్రహ్మోత్సవాలు: చైర్మన్

విశాలాంధ్ర, ఎల్ బినగర్: ఈ నెల 9 నుంచి 15 వరకు ఆర్కే పురం లోని అష్టలక్ష్మీ దేవాలయ 28 వ బ్రహ్మోత్స వాలకు జరుగనున్నాయని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అష్టలక్ష్మీ దేవాలయ చైర్మన్ సోమ సురేష్ అన్నారు. దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 9వ తేది నుండి 15 తేది వరకు బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా, తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగే విధంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంప జగన్, కోశాధికారి అయిత అంజయ్య, ఫౌండర్ చైర్మన్ గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, వైస్ చైర్మన్ నాగమల శ్రవణ్ కుమార్, మాజీ చైర్మన్ మేడం సుధాకర్ గుప్త, బ్రహ్మోత్సవ కన్వీనర్ బొగరపు రవీందర్, కమిటీ సభ్యులు చిలుక ఉపేందర్ రెడ్డి, దాచేపల్లి శ్రీనివాస్,గౌరిశెట్టి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తమ ఓటు హక్కును వినియోగించుకోండి : రాహుల్ రాజ్

విశాలాంధ్ర బ్యూరో - మెదక్: ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు ఓటర్లు అందరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. బుధవారం హవేలీ ఘణాపూర్ తహసిల్దార్ నారాయణ, బిఎల్ఓ స్వాతి, సూపర్వైజర్ సంతోష్ కలెక్టర్ కు ఓటర్ సమాచార స్లిప్ ను అందజేశారు. ఔరంగాబాద్ పోలింగ్ కేంద్రం 211లో తన ఓటు హక్కును వినియోగించుకుంటానని తెలిపారు. కులం, మతం, జాతి, ప్రాంతం వంటి ప్రలోభాలకు గురవ్వకుండా స్వచ్ఛందంగా ప్రతి ఓటరు ఈ నెల 13న పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా ప్రాముఖ్యత కలిగినదన్నారు. అర్హులైన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా ప్రజలు తమ దృష్టికి వచ్చిన ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై ఫిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ తెలిపారు. ఓటర్లను మభ్య పెట్టేందుకు ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం, ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడే వాటిని లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను సి - విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని సూచించారు.

చదువుతో విజ్ఞానం : ప్రభులింగం

విశాలాంధ్ర-వనపర్తి: చదువు ఒక వజ్రాయుధం లాంటిదని, చదువుకుంటే విజ్ఞానంతో పాటు ఉపాధి అవకాశాలు లభిస్తాయని శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. ప్రభు లింగం అన్నారు. వనపర్తి పట్టణంలోని శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాలలో (MPHW-F) ప్రథమ సంవత్సరంలో ఫస్ట్ ర్యాంకు శిరీష 461, సెకండ్ ర్యాంకు 460, ద్వితీయ సంవత్సరంలో ఫస్ట్ ర్యాంకు సానియా 960, సెకండ్ ర్యాంకు సుష్మా 938 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా బుధవారం కళాశాల యాజమాన్య సభ్యులు ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను శాలువా, బొకెలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రభులింగం మాట్లాడుతూ.. విద్యార్థినీ, విద్యార్థులు వృత్తి విద్యను ఎంచుకోవడం వల్ల తొందరగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం సభ్యులు బి.రామ్ రెడ్డి, ఎండి.చాంద్ పాష, సిబ్బంది అబ్దుల్ సాదిక్, శ్రీలక్ష్మి, రేణుక లు పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.

బీజేపీని ఓడించాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర ప్రతినిధి-పెద్దపల్లి,సింగరేణి: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని, ఏఐటీయూసీ బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ క్రిష్ణ ను గెలిపించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ నాయకులు మడ్డి ఎల్లయ్య,కె.స్వామిలు ఆర్జీ వన్ సింగరేణి కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలు ప్రజాస్వామ్యానికి నియంతృత్వానికి, మధ్య జరుగుతున్న ఎన్నికలు అని, ఈ ఎన్నికల్లో బీజేపీని ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడుకోవాలని కోరారు. ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆధ్వర్యంలో గనుల పై ప్రచారం తో పాటు ఈ నెల 9 న సాయంత్రం 5 గంటలకు గోదావరిఖని భాస్కర్ రావు భవన్ నుండి బైక్ ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ర్యాలీ ని జయప్రదం చేయాలని వారు సింగరేణి కార్మికులను, కాంట్రాక్టు కార్మికులను,కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు ఎం.ఎ.గౌస్, సిర్ర మల్లికార్జున్ , వొన్నాల లక్ష్మి నారాయణ, జెరిపోతుల దేవయ్య, బండారి శ్రీనివాస్, ఏ.వి.ఎస్ ప్రకాశ్, జైపాల్ రెడ్డి, వినయ్, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుపై సమీక్ష

విశాలాంధ్ర బ్యూరో నిర్మల్ జిల్లా : బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ధాన్యం కొనుగోళ్లు, సిఎంఆర్ సరఫరా తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరంతరం కొనసాగాలని తెలిపారు. అవసరమైన చోట ధాన్యం మిల్లులకు తరలింపుకు అదనపు లారీలను ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో గన్నీ బ్యాగ్స్ అందుబాటులో ఉంచాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా టార్పాలీన్లు, టెంట్లు, త్రాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ప్యాడీ క్లీనింగ్ యంత్రాల ద్వారా వరి ధాన్యాన్ని శుభ్రపరిచే విధంగా చూడాలని సూచించారు. సిఎంఆర్ సరఫరా వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం మిలర్ల వారిగా లక్ష్యం, సరఫరా, పెండింగ్ పై చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఎస్ వో నందిత, డీఎం సివిల్ సప్లైయిస్ శ్రీకళ, డీసీవో నర్సయ్య, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, మార్కెటింగ్ ఏడీ అశ్వాక్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి : మంత్రి సీతక్క

విశాలాంధ్ర - హైదరాబాద్ : ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని నిర్మల్ జిల్లాలోని నిర్మల్, లోకేశ్వరం మండలాల పరిధిలోని రత్నాపూర్ కాలనీ, అబ్బాపూర్, రచ్చపూర్, వద్యాలతో పాటు పలు గ్రామాల్లో రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం రచ్చాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి, కూలీలతో ముచ్చటించారు. కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ బలహీనవర్గాల గుండె చప్పుడు విన్న నేత రాహుల్ గాంధీ తొలిసారిగా ఆదివాసి అడబిడ్డ అయిన ఆత్రం సుగుణకు కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ ఎంపీ టికెట్ గౌరవించిందన్నారు. భారత దేశం అత్యంత ప్రమాదకరమైన పరిస్థితిని ఎదుర్కొంటుంది. అంబేద్కర్? రచించిన రాజ్యాంగాన్ని రూపుమాపి, కుల వ్యవస్థను, మనుధర్మ శాస్త్రాన్ని, వర్ణ వ్యవస్థను తీసుకువచ్చి మధ్యయుగం నాటి అణిచివేత, అంటరానితనం తిరిగి తీసుకురాబోతున్న బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. అందరి హక్కులను కాపాడేది భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావాలని కోరారు. నరేంద్ర మోదీ కార్పొరేట్ కంపెనీల నాయకుడని మంత్రి సీతక్క విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని అభివృద్ధి గురించి అడిగితే, అయోధ్యను చూపిస్తున్నారని మండిపడ్డారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పూర్తి స్థాయి అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాకోవాలని కోరారు. ఇచ్చిన హామీలు సకాలంలో అమలు చేస్తుందని తెలిపారు. గత పదేళ్లలో కేసీఆర్, పెద్ద పెద్ద బంగ్లాలు, ఫాహౌజ్ లు కట్టుకున్నారే తప్ప.. రాష్ట్రంలో పేద ప్రజలకు ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా కట్టివ్వలేదని, నరేంద్ర మోదీ కార్పొరేట్ కంపెనీలకు రుణమాఫీ చేశారు, రైతులకు రుణా మాఫీ చేయడాని మన్సు రాలేదని విమర్శించారు విమర్శించారు. ఆదివాసి, మన ఇంటి ఆడ బిడ్డ ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలి పార్లమెంట్‌కు పంపించాలని కోరారు. వివిధ పార్టీల నుంచి బారీ ఎత్తున కార్యకర్తలు, నాయకులు మంత్రి సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం లోకేశ్వరపురంలో ముఖ్యనేతల సమావేశంలో రాష్ట్ర ఇన్‌చర్జ్ దీపదాస్ మున్సి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డితో మంత్రి సీతక్క హాజరు అయ్యారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ బతుకుల్లో మార్పు రాలేదు : అన్నామలై

విశాలాంధ్ర- శేరిలింగంపల్లి: తెలంగాణలో ప్రభుత్వ మారిన ప్రజల బతుకుల్లో ఎలాంటి మార్పు రాలేదన్నారు భారతీయ జనతా పార్టీ తమిళ నాడు అధ్యక్షులు అన్నామలై. గచ్చిబౌలి సంధ్యా కన్వెన్షన్ సెంటర్లో ఫోరం ఫర్ ఐటీ ఎంప్లాయిస్ (ఫైట్) ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నామలై సాఫ్ట్ వేర్ ఉద్యోగులతో లెట్స్ యునైట్ వికసిత్ భారత్ పేరుతో ముఖాముఖి అయ్యారు. ఈ క్రమంలోనే ఆయన తెలంగాణ ప్రభుత్వం పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఐదు నెలల క్రితం తెలంగాణలో ప్రభుత్వం మారినప్పటికీ ప్రజల జీవన విధానంలో, అవినీతి పాలనలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. అవినీతిలో, ప్రజలను దోచుకోవడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ల మధ్య ఎలాంటి తేడా లేదని అన్నామలై అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ముందు చూపు, దార్శనికతతో మన దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారని ఆయన చెప్పారు. అవినీతికి తావు దేశంలో లేకుండా పాలన అందిస్తున్న ఘనత భారతీయ జనతా పార్టీకి మాత్రమే దక్కిందన్నారు. చేవేళ్ల పార్లమెంట్ ప్రజలు సేవ చేయాలనే తపన ఉన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాలని అన్నామలై కోరారు.

రఘురాంరెడ్డి గెలుపునకు సీపీఐ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో - భద్రాద్రి కొత్తగూడెం : ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుంచి సిపిఐ, అఖిలపక్షాల మద్దతుతో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రామసాయం రఘురాం రెడ్డి గెలుపును కాంక్షిస్తూ కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండలాల పరిధిలో బుధవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ప్రచార కరపత్రాలు, కాంగ్రెస్ హామీల గ్యారంటీ కార్డులు, గుర్తులు పంపిణీ చేస్తూ రఘురాం రెడ్డిని గెలిపించాలని కోరారు. ఏడో రోజు ప్రచార కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ మాట్లాడుతూ మతోన్మాదంతో దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్న బీజేపీ గెలుపును అడ్డుకొని తీరుతామన్నారు. ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డిని గెలిపించే భాద్యతను సిపిఐ మోస్తుందని సాబీర్ స్పష్టం చేశారు. లక్షకు పైగా మెజార్టీని అందిస్తామన్నారు.

సీపీఐ చేరికలు : సాబీర్ పాషా ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కొత్తగూడెం పట్టణం కూలి లైన్ బస్తీకి చెందిన ఆవల శ్రీనివాస యాదవ్, ఐలూరి గోపాల్ రెడ్డి, గంగాహుస్సేన్ బస్తీకి చెందిన చాట్ల సాంబ రెడ్డి బుధవారం సిపిఐలో చేరారు. స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం, శేషగిరిభవన్ నందు సీపీఐ సాబీర్ పాషా వారికీ పార్టీ జెండాను కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన నాయకులు పార్టీ, ప్రజాసంఘాల భాధ్యతలు చేపట్టి విస్తృత సేవలు అందించడం ద్వారా పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, పాలమూరి శ్రీనివాస్, యూసఫ్, గద్దం ప్రభాకర్, పల్నాటి ప్రశాంత్, గౌనె సురేష్, నిమ్మాడ్డ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర, పటాన్ చెరువు : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మెదక్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకి మద్దతుగా 113 డివిజన్ పటాన్ చెరు బండలగూడ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పథకాలను వివరిస్తూ వారి అమూల్యమైన ఓటు చేతి గుర్తుపై వేసి గెలిపించాలని కోరిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్, పటాన్ చెరు అసెంబ్లీ ఎన్నికల కోఆర్డినేటర్ శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ పర్యటన అడ్డుకుంటాం : గొంటి

విశాలాంధ్ర-బషీర్ బాగ్: తెలంగాణలో రేపు ఏర్పాటు చేసిన యాదవ ఆత్మీయ సమ్మేళణానికి ముఖ్య అతిథిగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ హాజరు కావడాన్ని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఈ పర్యటనను అడ్డుకుంటామని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర కో-ర్డినేటర్ గొంటి విక్రమ్ యాదవ్ హెచ్చరించారు. బీజేపీ యాదవులను ఓటు బ్యాంకు రాజకీయంగా వాడుకుంటుందన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత పదేళ్ల బీజేపీ పాలనలో తెలంగాణ రాష్ట్రం నుండి యాదవులకి ఎలాంటి సముచిత స్థానం కల్పించలేదని అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ యాదవుల కంచుకోట అని, గతంలో సికింద్రాబాద్ లోక్ సభ స్థానంలో బండారు దత్తాత్రేయ, అంజన్ కుమార్ యాదవ్ గెలవడం జరిగిందన్నారు. ఈ లోక్ సభ ఎన్నికల్లో యాదవులకు ఒక్క సీటు కూడా కేటాయించలేదన్నారు. యాదవులకి కంచుకోటగా ఉన్న సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానాన్ని ఈ ఎన్నికల్లో కేటాయించక పోవడంతో యాదవులకు అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్రంలో బిజెపి యాదవులకు ఒక్క నామినేట్ పోస్ట్ కూడా కేటాయించలేదని మండి పడ్డారు. యాదవులకు తీవ్ర అన్యాయం చేస్తున్న బిజెపి ఇప్పుడు ఓటు బ్యాంకు రాజకీయం కోసం మధ్యప్రదేశ్ నుంచి విచ్చేసిన మోహన్ యాదవ్ పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ 10 వరకు పొడిగింపు

విశాలాంధ్ర -ములుగు జిల్లా బ్యూరో : పోస్టల్ బ్యాలెట్ వినియోగాన్ని ఈ నెల 10వరకు పొడిగించినట్లు , ములుగు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవనంలో మహబూబాబాద్ పార్లమెంటు, ములుగు అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేందుకు, వీలుగా ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌ను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఏటూరునాగారం ఐటిడిఏపిఓ చిత్రా మిశ్రా, అదనపు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి పి శ్రీజలతో కలిసి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను ఎంతో జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగాన్ని మే 10 వ తేదీ వరకు పొడిగిస్తూ, ఎన్నికల సంఘం బుధవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ రాజ్ ప్రకాష్, కలెక్టరేట్ సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

డీకే అరుణ రోడ్ షో

విశాలాంధ్ర, షాద్ నగర్,రూరల్: పరిపాలన చేతగాక నోటికొచ్చినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని డీకే అరుణ ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి తాను ఈ పాలమూరుకు ఏం చేసావో చెప్పమంటే.. చెప్పకుండా.. నన్ను తిట్టిపోతున్నారని ఒక మహిళను ఎలా గౌరవించలో తెలియని ముఖ్యమంత్రి మనకు ఉండటం సిగ్గుచేటు అన్నారు. డీకే అరుణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో జరిగిన పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో గట్టి కౌంటర్ ఇచ్చారు. బుధవారం షాద్ నగర్ పరిధిలోని పాపిరెడ్డి పల్లి, వేముల నర్వ గ్రామాల్లో బిజెపి అభ్యర్థి డీకే అరుణ రోడ్ షో చేశారు. పాపిరెడ్డి గూడెం, ఇప్పలపల్లి, వేముల నర్వ గ్రామాల్లో అరుణమ్మ ప్రచారం జోరుగా కొనసాగడం విశేషం. ఈ దేశానికి ప్రధాని ఎవరో నిర్ణయించే ఓటు అని అరుణ పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో రేవంత్ కు ఓటమి భయం పట్టుకుందని అరుణమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, రేపల్లి అశోక్ గౌడ్, వెంకటేష్ గుప్తా, నరసింహ గౌడ్, వంశీకృష్ణ, నాయకులు, కార్యకర్తలు,మహిళలు, పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకుంటాం : మంత్రి కోమటిరెడ్డి

విశాలాంధ్ర-నల్లగొండ బ్యూరో : నల్గొండ క్యాంపు కార్యాలయంలో మంత్రి కోమటిరెడ్డి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 14 సీట్లు గెలవబోతున్నాం అని అన్నారు. ఆకాలవర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని పూర్తిస్థాయిలో ఆదుకుంటాం రైతులకు మద్దతు ధర చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేయించాం అని అన్నారు.తడిసిన ధాన్యాన్ని మద్దతు చెల్లించి కొనుగోలు చేసే బాధ్యత మాది అని హామీ ఇచ్చారు. రైతుబంధు విషయంలో గత ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలను చెల్లించాలన్నారు. బీజేపీ, బీఆరెస్ పార్టీలు ఓడిపోతున్నామనే భయంతో రైతు బంధును నిలుపుదల చేయించారని విమర్శించారు.ఆగస్టు 15 లోగా రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్నది కాబట్టి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి పెద్ద మెజారిటీ తీసుకుని వచ్చే విధంగా కృషి చెయ్యాలని సూచించారు. రాబొయ్యే రోజులలో నల్గొండ నియోజకవర్గాన్ని కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేసి చూపిస్తా అని అన్నారు. జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలను కేటాయిస్తామన్నారు. మూసీ ప్రక్షాళన చేస్తాం అని అన్నారు. జిల్లాకు సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయిస్తాం కేసీఆర్ హయాంలో జిల్లా అభివృద్ధి పూర్తిస్థాయిలో కుంటుపడింది అని విమర్శించారు. నామీద ఉన్న కోపంతో జిల్లాపై పూర్తిస్థాయిలో వివక్ష చూపాడు అని అన్నారు.జిల్లా అభివృద్ధి కొరకు కావలసిన నిధులను మంజూరు చెయ్యడానికి సీఎం సిద్ధంగా ఉన్నారు అని తెలిపారు. హైదరాబాద్ తర్వాత అంతే స్థాయిలో నల్గొండను అభివృద్ధి చేయదానికి నేను కంకన బద్ధుడినై ఉంటాను .నల్గొండకు పోవాలి, నల్గొండను ఒకసారి చూడాలనేరీతిలో నల్గొండను అభివృద్ధి చేసి చూపిస్తా అని అన్నారు. దేశంలో పెట్రోల్,డీజిల్ ధరలు పెరగడం తప్ప తగ్గిన దాఖలాలు ఉన్నాయా అని అన్నారు.మోడీ వలన డెవలప్ అయింది అదాని, అంబానీలు మాత్రమే అని అన్నారు. పేద, మధ్య తరగతి వారు మోదీ ప్రభుత్వ నిర్ణయాల వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల్లో లబ్ది పొందేందుకు మతాలను రెచ్చగొడుతున్నారు. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చెయ్యాలని బీజేపీ ప్రయత్నిస్తుంది అని అన్నారు. కేంద్రంలో ఇండియా కూటమి ఖచ్చితంగా ఆధికారంలోకి వస్తుంది దిమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తది తరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన బెంజుమన్

విశాలాంధ్ర, మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూతనపాటి బెంజుమన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు జావీద్ ఖాన్ ఆధ్వర్యంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, నగర అధ్యక్షులు బండారి రవీందర్ సమక్షంలో బుధవారం ఉదయం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన ఆట్లాడుతూ ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందాలంటే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలకు 6 నెలలకే వారేంటి అయిపొయిందని, ప్రజలకు అబద్దపు హామీలు ఇచ్చి ఇప్పుడు హామీలు అమలు చేయకుండా చేతులెత్తశారని ఏద్దేవా చేశారు. మైనార్టీలకు అన్ని రంగాలలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అందాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకే ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొడే పోచయ్య, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, 14వ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ అక్కల శ్రీనివాస్, ఆకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సింక్రోనీ కంట్రీ హెడ్-ఇండియా, ఎస్‌వీపీగా రచన బహదూర్

హైదరాబాద్: సీనియర్ వైస్ ప్రెసిడెంట్, కంట్రీ హెడ్-ఇండియాగా రచనా బహదూర్‌ను నియమించినట్లు సింక్రోనీ వెల్లడించింది. ఫైనాన్షియల్ సర్వీసెస్, బ్యాంకింగ్ పరిశ్రమలో 30 ఏళ్ళకు పైగా స్ఫూర్తిదాయక కెరీర్‌తో, సింక్రోనీలో తన కొత్త భాధ్యతలకు అనుభవాన్ని, నాయకత్వాన్ని రచన తీసుకువచ్చారు. రచన బహదూర్ గోల్డ్‌మన్ సాక్స్, జెపి మోర్గాన్ చేజ్, మోర్గాన్ స్టాన్లీతో సహ ప్రపంచంలోని కొన్ని ప్రముఖ ఆర్థిక సంస్థలలో ముఖ్యమైన పదవులను నిర్వహించారు. ప్రోడక్ట్, రిస్క్ మేనేజ్‌మెంట్, కంట్రోలర్‌షిప్, ఆపరేషన్స్ ఫంక్షన్‌లు అలాగే అనేక భారీ-స్థాయి సాంకేతిక పునరుద్ధరణలకు నాయకత్వం వహించడం వంటి అంశాలపై రచన దృష్టి సారించారు. ఆమె గత 18 సంవత్సరాలుగా యుఎస్, ఆసియా, యూరప్‌లోని విభిన్న ప్రాంతాలలో వివిధ సీనియర్ గ్లోబల్ లీడర్‌షిప్ స్థానాలను నిర్వహించారు. సింక్రోనీలో చేరడానికి ముందు, ఆమె గోల్డ్‌మన్ సాచ్స్‌లో మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు, అక్కడ ఆమె భారతదేశ వ్యాప్త కార్యకలాపాలకు సహ-నాయకత్వం వహించటం తో పాటుగా ఇండియా అసెట్ అండ్ వెల్త్ మేనేజ్‌మెంట్ విభాగానికి నాయకత్వం వహించారు.

చర్మ ఆరోగ్యానికి ఈ పదార్థాలు అవసరం

హైదరాబాద్: మండే వేసవి తరచుగా చర్మ సౌందర్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఎండలో తిరగడం వల్ల చర్మ నల్లబడదం, కమిలిపోవడం లాంటివి జరుగుతుంది. అందువల్ల చర్మ సౌందర్యాన్ని పెంపొందించుకునేందుకు కొన్ని ఆహార పదార్థాలను ఈ వేసవిలో మన ఆహారంలో భాగంగా మార్చుకోవాలి. ఎంతో అనుభవం ఉన్న చర్మ నిపుణురాలు స్కిన్ ఎక్స్ పర్ట్ మరియు కాస్మటాలజిస్ట్ డాక్టర్ గీతిక మిట్టల్ కొన్ని సలహాలు ఇస్తున్నారు. ప్రతీరోజూ గుప్పెడు బాదం పప్పులు - బాదం అనేది పోషకాలు అధికంగా ఉండే గింజ. ఇందులో మెగ్నీషియం, ప్రొటీన్, రిబోఫ్లావిన్, జింక్ మొదలైన 15 పోషకాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్ ఈ (ఆల్ఫా-టోకోఫెరోల్) ఉంటాయి. అన్నింటికి మించి ఇది వృద్ధాప్య ఛాయలన తగ్గిస్తుందని నిరూపితం కూడా అయ్యింది. బాదం పప్పులు చర్మ ఆరోగ్యానికి అద్భుతంగా మేలు చేస్తాయి. మొలకెత్తిన విత్తనాలు - మొలకెత్తిన విత్తనాలు అద్భుతమైన ఆహారం. అన్నింటికి మించి ఇదొక అద్భుతమైన స్నాక్ ఐటెమ్. వీటిని మీ సాయంత్రం అల్పాహారంగా లేదా ఆఫీసు విరామ సమయంలో తినొచ్చు. ఇందులో విటమిన్లు మరియు మినరల్స్ తో పాటు ఫైటోన్యూట్రియెంట్లు పుష్కలంగా ఉంటాయి. విటమిన్-సి ఎక్కువగా లభించే పండ్లు - నారింజ, బత్తాయి, ద్రాక్ష, స్ట్రాబెర్రీ వంటి పండ్లను ఈ వేసవిలో విరివిగా తీసుకోవాలి. ఇష్టమైన పండ్లతో కలిపి ఇవి కూడా ఒక ఫ్రూట్ బౌల్ లా మార్చుకుని తినవచ్చు. వీటిని మరింత ఆసక్తికరంగా చేయడానికి, మీరు బాదం వంటి గార్నిష్‌లను జోడించవచ్చు.

హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గోలో ప్రత్యేకమైన ఓపీడీ సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం

న్యూఢిల్లీ: భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ రంగ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్, హైదరాబాద్‌లో ఆప్టిమా వెల్‌బీయింగ్‌ను ప్రారంభించింది. ఈ ప్రత్యేకమైన ఔట్ పేషెంట్ డిపార్ట్‌మెంట్ (ఓపీడీ) సబ్‌స్క్రిప్షన్ ప్లాన్, ప్రారంభంలో ముంబయిలో ప్రారంభించగా, హైదరాబాద్‌తో పాటు ఢిల్లీ, గురుగ్రామ్, ఘజియాబాద్, బెంగళూరు, పుణె, జైపూర్‌లకు విస్తరించారు. ఆప్టిమా వెల్‌బీయింగ్ అనేది కంపెనీ ఫ్లాగ్‌షిప్ ప్రొడక్ట్ ఆప్టిమా సెక్యూర్ హెల్త్ ఇన్సూరెన్స్ ప్లాన్‌కి యాడ్-ఆన్ ఇన్సూరెన్స్ పరిష్కరణ కాగా, ఇది దేశంలోనే అత్యధిక రేటింగ్ పొందిన ఆరోగ్య నగదు పరిహారాన్ని అందించే బీమా ఉత్పత్తులలో ఒకటి. భారతదేశంలో, వైద్యఖర్చులు మొత్తం ఆరోగ్య వ్యయంలో 45% కన్నా ఎక్కువగా ఉంటాయి. హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో ఆప్టిమా వెల్‌బీయింగ్‌లో, వినియోగదారులు నగదు రహిత సదుపాయాన్ని, అపరిమిత టెలి, వ్యక్తిగత కన్సల్టేషన్లు, డయాగ్నోస్టిక్స్ మరియు మందులపై 50% వరకు తగ్గింపుతో పాటు ఇంటివద్ద స్యాంపిల్ కలెక్షన్ సేవలను ఉచితంగా పొందవచ్చునని హెచ్‌డీఎఫ్‌సీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ డైరెక్టర్, చీఫ్ బిజినెస్ ఆఫీసర్ పార్థనిల్ ఘోష్ చెప్పారు.

సర్వేశ్వర్ ఫుడ్స్ ఉచిత సర్టిఫైడ్ సోనా మసూరి వరి విత్తనాల పంపిణీ

విశాలాంధ్ర- హైదరాబాద్ : సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ జమ్మూ అండ్ కాశ్మీర్ యూనియన్ టెరిటరీలోని రైతులకు అధిక సోనా మసూరి వరి విత్తనాలను ఉచితంగా పంపిణీ చేయడం ద్వారా వారికి మద్దతునిచ్చే లక్ష్యంతో ఒక మార్గదర్శక కార్యక్రమాన్ని ప్రకటించిందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎగుమతి ఆధారిత వరి రకాల విత్తనాలను అందించడం ద్వారా రైతాంగానికి సాధికారత కల్పించడం సర్వేశ్వర్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం కింద సర్వేశ్వర్ కొనుగోలు సులభతర కేంద్రంలో సోనా మసూరి వరి ధృవీకృత విత్తనాన్ని ఉచితంగా పంపిణీ చేస్తారన్నారు. జమ్మూ అండ్ కాశ్మీర్‌లో రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను దృష్టిలో ఉంచుకుని, సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ చైర్మన్ రోహిత్ గుప్తా, కారుణ్య చొరవను ప్రకటించారన్నారు. వ్యవసాయ నిపుణుల బృందం ఆధ్వర్యంలో సర్వేశ్వర్ ఆధ్వర్యంలో ఉచితంగా వరి విత్తనాలు పంపిణీ చేసేందుకు తీర్మానం చేశారన్నారు. సోనా మసూరి రైస్, దాని పెరుగుతున్న జనాదరణ కారణంగా, అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా తన స్థానాన్ని పొందుతోంది, ఎక్కువగా భారతీయ ప్రవాసులు ఉన్న దేశాలకు ఎగుమతి చేయబడుతుందనీ వివరించారు.

ప్రముఖ యూనివర్సిటిలో ప్రవేశాలు

విశాలాంధ్ర - హైదరాబాద్ : థాపర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ - టెక్నాలజీ (డీమ్డ్ యూనివర్సిటీ) వారు 2024 విద్యా సంవత్సరానికి BE/ BTech కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. 2024 జెఈఈ మెయిన్ ఆల్ ఇండియా ర్యాంక్ మరియు గ్రేడ్ 12వ PCM మెరిట్ ఆధారంగా అడ్మిషన్లు జరుగుతాయన్నారు. 10వ తరగతి తర్వాత మూడేళ్ల వ్యవధి కలిగిన డిప్లమా లేదా 12వ తరగతి తర్వాత రెండేళ్ల డిప్లమా కోర్సులు కనీసం 60 శాతం (షె.కు/షె.తె లకు 55%) లేటరల్ ప్రవేశాలు పొందవచ్చన్నారు. వివిధ బ్రాంచీలలో 3,000 పైబడిన సీట్లను థాపర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యా సంస్థ అందిస్తుందన్నారు. ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశాలు సందర్భంగా థాపర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్ డాక్టర్ పద్మకుమార్ నాయర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్, టెక్నాలజీ అంశాలలో కాలానుగుణంగా వస్తున్నమార్పులు మరియు వాటి వలన సంభవించు ప్రాముఖ్యతల గురించి వివరించారు. విద్య ద్వారా పరివర్తన పొందటం, మేధస్సును పెంచుకోవటం , తద్వారా జీవిత గమనం పట్ల అవగాహన పొందటకు విద్యార్థులకు ప్రేరణ కలిగించాలన్నారు. సంస్థలో ప్రవేశాలకు సరియైన అవగాహన కల్పించుటకు తల్లిదండ్రులు విద్యార్థులకు అవసరమైన సమాచారం - వివరణలు అందించుటకు సమాచార కేంద్రాన్ని థాపర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఏర్పాటు చేశామన్నారు. మరిన్ని వివరాలకు వెబ్ సైట్ https://www.thapar.edu సందర్శించాలన్నారు.

Format C-1
(for candidate to publish in Newspapers, TV)

Declaration about Criminal Cases:

Name and address of candidate : **PULLARAO PRATHIPATI**, S/o. SUBBA RAO, Door No.4-286, 2nd LINE, PANDARIPURAM, CHILAKALURIPET - 522616,PALNADU DISTRICT.

Name of political party : **TELUGU DESAM PARTY**

Name of Election : **MEMBER OF LEGISLATIVE ASSEMBLY OF ANDHRA PRADESH STATE**

Name of Constituency : **96-CHILAKALURIPET**

I **PULLARAO PRATHIPATI** (name of candidate), a candidate for the Above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

SL. No	Name of Court	Case No. and Dated	status of case(s)	Section(s) of Acts concernedand brief description of offence(s)
1)	Addl. Junior. Civil Judge Chilak-aluripet	FIR No: 238/2023 of Chilakaluripet Town Police Station, Chilakaluripet -522616.	Crime Stage	u/s.341, 353, 120-B, 144, 148 r/w.149 of IPC u/s.129 and 149 of Cr.P.C. Punishment for wrongful restraint, Assault or criminal force to deter public servant from discharge of his duty, Punishunent of criminal conspiracy, Joining unlawful assembly armed with deadly weapon, Rioting, armed with deadly weapon, Every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.
2)	Addl. Junior. Civil Judge Chilak-aluripet	FIR No: 240/2023 of Chilakaluripet Town Police Station, Chilakaluripet -522616.	Crime Stage	u/s.435, 353, 120-B r/w.149 of IPC Mischief by fire or explosive substance with intent to cause damage to amount of one hundred or (in case of agricultural produce) ten rupees, Assault or criminal force to deter public servant from discharge of his duty, Punishment of criminal conspiracy and Every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.
3)	Addl. Junior. Civil Judge Chilak-aluripet	FIR No: 125/2023 of Edlapadu Police Station, Edlapadu	Crime Stage	u/s.353, 341, 147, 143, 120-B r/w.149 of IPC Assault or criminal force to deter public servant from discharge of his duty, Punishment for wrongful restraint, Punishment for rioting, Punishment for either unlawful assembly or member of unlawful assembly, Punishment of criminal conspiracy and Every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.
4)	Addl. Junior. Civil Judge Manga-lagiri	FIR No: 93/2023 of Amaravathi Police Station, Amaravathi, Guntur Dist.	Crime Stage	u/s.143, 341, 290 r/w.149 of IPC Punishment for either unlawful assembly or member of unlawful assembly, Punishment for wrongful restraint, Punishment for public nuisance in cases not otherwise provided for and Every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.
5)	II Addl. Dist. & Session s Court, Banga-luru	FIR No: 197/2023 of Attibele Police Station, Attibele.	Crime Stage	u/s.3(2) (v-a), 3(1) (r) (s) of SC and ST Act. u/s.506, 504, 143, 149, 323, 114 of I.P.C. Commits any offence specified in the schedule, against a person or property, knowing that such person is a member of a scheduled caste or a scheduled tribe or such property belongs to such member, shall be punishable with such punishment as specified under the Indian Penal Code for such offences and shall also be liable to fine, Intentionally insults or intimidates with intent to humiliate a member of a Scheduled Caste or a Scheduled Tribe in any place within public view, abuses any member of a Scheduled caste or a scheduled Tribe by caste name in any place within public view, Punishment for criminal intimidation, Intentional insult with intent to provoke breach of the peace, Punishment for either unlawful assembly or member of unlawful assembly, Every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object, Punishment for voluntarily causing hurt and Abettor present when offence is committed
6)	II Addl. Junior Civil Judge, Bhima-varam	FIR No: 277/2022 of Undi Police Station, Undi Village & Md, Godavari Dt.	Crime Stage	u/s.188, 341, 143 r/w.149 of IPC Disobedience to order duly promulgated by public servant, Punishment for wrongful restraint, Punish -ment for either unlawful assembly or member of unlawful assembly and Every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object.
7)	II Addl. Junior Civil Judge, Bhima-varam	FIR No: 276/2022 of Undi Police Station, Undi Village & Md, Godavari Dt.	Crime Stage	u/s.188, 341, 353, 332, 143, 144, 147, 148 r/w.149 of IPC 32 PA-1861Disobedience to order duly promulgated by public servant, Punishment for wrongful restraint, Assault or criminal force to deter public servant from discharge of his duty, Voluntarily causing hurt to deter public servant from his duty, Punishment for either unlawful assembly or member of unlawful assembly, Joining unlawful assembly armed with deadly weapon Punishment for rioting, Rioting, armed with deadly weapon, Every member of unlawful assembly guilty of offence committed in prosecution of common object andPenality for disobeying orders issued under last three sections, etc.
8)	II Addl. Junior Civil Judge, Chilaka-luripet	FIR No: 136/2022 of Chilakaluripet Town Police Station, Chilakaluripet -522616.	Crime Stage	u/s.353, 509, 506, 323 r/w.34 of IPC 3(1)(r), 3(1)(s), 3(2) (va) SC ST POA Act Assault or criminal force to deter public servant from discharge of his duty, Word, gesture or act intended to insult the modesty of a woman, Punishment for criminal intimidation, Punishment for voluntarily causing hurt, acts done by several persons in furtherance of common intention and Intentionally insults or intimidates with intent to humiliate a member of a Scheduled Caste or a Scheduled Tribe in any place within public view and abuses any member of a Scheduled caste or a scheduled Tribe by caste name in any place within public view and commits any offence specified in the schedule, against a person or property, knowing that such person is a member of a scheduled caste or a scheduled tribe or such property belongs to such member, shall be punishable with such punishment as specified under the Indian Penal Code for such offences and shall also be liable to fine.
9)	Prl. Judicail First Class Magistr-ate, Medak.	FIR No: 167/2022 of Monohara-bad Police St. Manoharabad Vil & Md, Medak Dt. Telangana State.	Crime Stage	u/s.471, 420, 506 r/w.34 I.P.C. Whoever fraudulently or dishonestly uses as genuine any which he knows or has reason to believe to be a forged, Cheating and dishonestly inducing delivery of property and Punishment for criminal intimidation.
10)	Addl. Junior Civil Judge, Gurazal	FIR No: 261/2022 of Dachepalli Police Station, Palnadu Dt.	Crime Stage	u/s.151 of CR P C Arrest to prevent the commission of cognizable offences
11)	Addl. Junior Civil Judge, Guntur.	FIR No: 448/2021 of Old Guntur Police Station, Old Guntur.	Crime Stage	u/s.341, 353, 147, 120-B r/w.149 of IPC Punishment for wrongful restraint, Assault or criminal force to deter public servant from discharge of his duty, Punishment for rioting, conspiracy and criminal Every member of unlawful assembly guilty of offence committed prosecution of common object.
12)	Addl. Jr.Civil Judge, Chilaka-lurpet	FIR No: 45/2020 of Chilakalurpet town police station, chila-kalurpet.C.C. No. 44/2024, Dt.30-1-2024	Summons Stage	u/s.341, 188 r/w.34 of IPC Punishment for wrongful restraint, Disobedience to order duly promulgated by public servant and acts don by several persons in furtherance of common intention.
13)	CID Court, Guntur.	FIR No: 12/2019 of A.P CID Police Station, Amaravathi.	Crime Stage	u/s.420, 506 r/w.120-B, & u/s.3(1)(g) & (p) of SC and ST (POA) Amendment Act 2015 Cheating and dishonestly inducing delivery of property, Punishment for criminal intimidation, Punishment of criminal conspiracy, Wrongfully dispossesses of a Schedule Caste or a Schedule Tribe and Institutes, malicious or vexatious suit criminal or other legal proceedings against a member of a Schedule Caste or a Scheduled Tribe.

(B) Details about cases of Conviction for criminal offences.

SL. No	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
	Not Applicable	Not Applicable	Not Applicable

Sd/- PULLARAO PRATHIPATI
96-CHILAKALURIPET Legislative Assembly of Andhra Pradesh State

10వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం : శశాంక

విశాలాంధ్ర, హైదరాబాద్ : ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ల (వీ.ఎఫ్.సి) ద్వారా పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకు నేందుకు వీలుగా ఎన్నికల సంఘం ఈ నెల 10 వరకు గడువును పొడిగించిందని చేవెళ్ళ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. వాస్తవానికి బుధవారం (ఈ నెల 8) నాటితో గడువు ముగియగా, ఈ.సీ మరో రెండు రోజుల పాటు గడువు పొడిగించిందన్నారు. ఎన్నికల విధులలో పాల్గొంటున్న సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. చేవెళ్ళ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని మహేశ్వరం, రాజేందర్ నగర్, చేవెళ్ళ శేరిలింగంపల్లి, పరిగి, వికారాబాద్, తాండూర్ సహాయ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఈ నెల 7న (మంగళవారం సాయంత్రం) వరకు 16,088 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. చేవెళ్ళ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో 1115 మంది 85 సంవత్సరాలకు పైబడిన సీనియర్ సిటిజన్లు, దివ్యంగులు ఓట్ ఫ్రమ్ హెూమ్ లో భాగంగా ఇంటి నుండే ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా దరఖాస్తులు చేసుకుని అర్హులుగా నిర్ధారించబడగా, ప్రత్యేక ఓటింగ్ బృందాలు వారి ఇళ్లకు వెళ్లి గోప్యతను పాటిస్తూ 994 మంది ఓటర్ల నుండి ఓటును సేకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

విభజన రాజకీయాలు చేస్తున్న బీజేపీని ఓడించండి

విశాలాంధ్ర - హైదరాబాద్ : విద్వేష, విభజన రాజకీయాలు చేస్తున్న బీజేపీను ప్రజలంతా ఓడించాలని రిటైర్డ్ కలెక్టర్ ఆకునూరి మురళి ప్రజలకు పిలుపునిచ్చారు.

బీజేపీనీ ఓడించాలని కోరుతూ జాగో తెలంగాణ, తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక నిర్వహిస్తున్న ఓటర్ల చైతన్య యాత్ర బుధవారం గజ్వేల్ చేరుకుంది.ఈ సందర్భంగా గజ్వేల్ ఇందిరా పార్క్ చౌరస్తాలో ప్రచారం నిర్వహించారు. మోది ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని దేశ యువతను తీవ్రంగా మోసం చేసిందన్నారు.

మరో వైపు రెండు శాతం పేదలున్న ఆధిపత్య కులాలకు పదిశాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఇచ్చి యాభై శాతం పేదలున్న బీసీలకు రిజర్వేషన్లను ఇరవై ఏడు శాతానికి పరిమితం చేసిందని మండిపడ్డారు.

Format C-1
(For information to publish in Newspapers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No.536 of 2011 (Public Interest & Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : AMARTHALURI VENKATESWARA RAO s/o Kotaiah R/o Door No.26-3-674, 18th Line, Yathiraja Nagar, GUNTUR WEST, (A.P.)

Name of Political Party : Marxist Communist Party of India (United) MCPI (U)

Name of Election : General Elections - 2024

Name of Constituency : 13 – GUNTUR PARLIAMENTARY CONSTITUENCY

I, Amarthaluri Venkateswara Rao (Name of Candidate) a candidate for the above mentioned Election, declare for public information the following details about my criminal antecedents.

S.No.	Name of the Court	Case No. & dated	Staus of Case(s)	Section(s) Acts concerned and brief description of offences
1.	Special Mobile 1st Class Judicial Magistrate, Guntur	CC No. 5442/2023 Nagarampalem Police Station Dt. 09.06.2023	For the 1st Exam-ination	U/s.498A, 323, 506 IPC occurred on 09.06.2023 at 5th Lane, Kannavari Thota, Guntur. Same reported on 10.06.2023 between Amarthaluri Geethika vs. A.V.R. The defacto complaint gave false allegations against me that I beat her with hands and legs and said that harassed her in this case.
2.	Special Mobile 1st Class Judicial Magistrate, Guntur	CC No. 5440/2023 Nagarampalem Police Station Dt. 19.05.2023	For the 1st Examination	U/s.498A, 506 IPC occurred on 19.05.2003 at 2nd Line, Sivaram Nagar, Chuttu gunta, Guntur town same repo-rted on 19.05.2023 at 15.00 hrs. between Nerusu Geethika Vs. A.V.R. The defacto complaint gave false allegations against me that I harassed her mentally and physically and she stated that I cheated her.
3.	Special Mobile 1st Class Judicial Magistrate, Guntur	Cr.No. 118/2023 Nagarampalem Police Station Dt. 24.03.2022	Under Investigation	U/s.498A, 354B, 323 IPC occurred on 24.03.2022 near Syam Hotel, same reported to Nagarampalem PS, Guntur between Santosh Kumari Vs. AVR, Defacto complaint gave report that beat her with legs and hands
4.	Special Mobile 1st Class Judicial Magistrate, Guntur	Cr. No. 175/2023 DISHA PS Guntur Dt. 07.07.2023	Under Investigation	U/s.354, 354A, 506, 509 r/w 34 IPC occurred on 07.07.2023 at A.C. Law College, Guntur. The defacto complaint stated that A2, in this case came along with A1, A3. A3 wo/ A1 came and opened the Principal Chamber doors. A1 suspended by Principal of the College.
All the above cases were imposed punishment within the period of 7 years				

Details about cases of conviction for criminal offences

S.No.	Name of Court and date(s) of order(s)	Description of offence(s) and punishment imposed	Maximumpunishment imposed
1	Not applicable	Not applicable	Not applicable
2.	Not applicable	Not applicable	Not applicable
3.	Not applicable	Not applicable	Not applicable
4.	Not applicable	Not applicable	Not applicable

Sd/- AMARHTALURI VENKATESWARA RAO
13 – GUNTUR PARLIAMENTARY CONSTITUENCY

విధులు సమర్థవంతంగా నిర్వహించండి

విశాలాంధ్ర, హైదరాబాద్ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలలో పని చేసే సంబంధిత డీఆర్సీ బృందాలు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బుధవారం జూబ్లీహిల్స్‌లోని కొమరం భీమ్ ఆదివాసి భవన్‌లో డీఆర్సీ బృందాల అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణలో భాగంగా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలు, పరిశీలించాల్సిన విషయాలపై క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు లోబడి నిర్వర్తించాల్సిన విధులు, భాధ్యతలను డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లలో చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్ మాట్లాడుతూ... గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని డిఆర్సి కేంద్రాలలో ఎలాంటి సమస్యలు లేకుండా డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సాఫీగా జరిగేలా చూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ టీం అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ఆయా అధికారులు ఇచ్చిన సూచనలు విధిగా పాటించాలని స్పష్టం చేశారు. ఈవీఎంలు, పోల్ మెటీరియల్ ను డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి బస్సులోకి, అదేవిధంగా పోలింగ్ పూర్తయిన పిమ్మట వచ్చిన బస్సు నుండి రిసెప్షన్ కేంద్రం లోకి తీసుకురావడానికి అవసరమైనంత మంది కూలీలను ఏర్పాటు చేయాలని ఏఆర్ఓలకు సూచించారు. రిసెప్షన్ కౌంటర్ ఇన్చార్జి మెటీరియల్, డాక్యుమెంట్స్ కు సంబంధించిన అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో సెక్టర్ వారీగా ఈవీఎం, పోల్ మెటీరియల్ పంపిణీ చేయాలని, రిసెప్షన్ సెంటర్లలో కౌంటర్ వారీగా పి యస్ వారీగా తీసుకోవాలని తెలిపారు. డీఆర్సి సెంటర్ లో కనీస మౌలిక వసతులు అన్ని ఉండేలా చూడాలని, చల్లటి తాగునీరు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈవీఎం, స్ట్రాంగ్ రూమ్, తదితర ప్రతి ముఖ్యమైన అంశానికి సంబంధించి పొలిటికల్ పార్టీల సమక్షంలో వీడియోగ్రఫీ చేయాలని సూచించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల లో చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సంబంధిత అధికారుల విధులు, బాధ్యతలు గురించి వివరించారు. పోలింగ్ బృందాలకు అన్ని వసతులు ఏర్పాటు చేయాలని, పోలింగ్ సిబ్బందికి భోజనం సరఫరా చేయడానికి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలని, సెగ్మెంట్ వారీగా ఆయా ఏఆర్ఓలు ఫుడ్ యాక్షన్ ప్లాన్ చేసుకోవాలని సూచించారు. ముందస్తు అన్ని విధాలా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు.

ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, సిఈఓ మధుకర్ నాయక్, జిల్లా ఎన్నికల శిక్షణ తరగతుల నోడల్ అధికారి, అడిషనల్ కమిషనర్ (యుబిడి) సునంద, జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే, హైదరాబాద్ డిఆర్ఓ వెంకటాచారి పాల్గొన్నారు. శిక్షణ తరగతుల్లో ఏ.ఆర్.ఓ లు, సెక్టార్ అధికారులు, ఇంజనీర్లు, ఏ.ఎల్.ఎం.టిలు పాల్గొన్నారు.

ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రచారం

విశాలాంధ్ర-పటాన్ చెరువు : మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్‌లో చేపట్టిన ప్రచారానికి జన నీరాజనం పలికారు. రాయపోలు నుంచి దౌల్తాబాద్ కు చేరుకున్న ఎంపీ అభ్యర్థి నీలం మధుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ప్రచారం రోడ్ షో కార్యక్రమానికి మహిళలు భారీగా తరలివచ్చారు. దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో దౌల్తాబాద్ లో ర్యాలీ, రోడ్ షో నిర్వహించారు. ప్రచార రథంలో ఎంపీ అభ్యర్థి నీలం మధు అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు పదాల రాములు, స్థానిక ఎంపీటీసీ ఆది వేను,మద్దుల సోమేశ్వర్ రెడ్డి,గాల్ రెడ్డి,మామిడి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.